శ్రీ

ఆంధ్ర రఘువంశము.

ఆదిపూడి సోమనాథరాయ

ప్రణీతము

పద్యకావ్యము

సంపూర్ణ సంస్కృత రఘువంశసమేతము

మొదటికూర్పు.

[illegible] రాయ ఆంధ్ర [illegible]

[illegible]

కాకినాడ: [illegible]

స్కేప్ అండ్ కంపెనియందు

ముద్రితము.

౧౯౧౩

పీఠిక

నిర్గతాసు న వా కస్య కాళిదాసస్య సూక్తిషు
ప్రీతిర్మధురసార్ద్రాసు మంజరీష్వివ జాయతే। † (బాణకవి.)

మహోన్నతదశ ననుభవించిన ప్రతిదేశమునకును లలామభూతుండైన యొక కవి యుండును. ఇతరకవులను గుఱించి దేశస్థు లెట్టియభిప్రాయభేదములు కలవారైనను ఆ కవిశేఖరుని యెడ మాత్ర మనన్యసామాన్యగౌరవము కలవారలై యుందురు. ఆకవిపుంగవుని దివ్యవాణియే యాదేశమందలి వాఙ్మయవృక్షమునకు నాలవాలంబు. జనుల యున్నతభావాభివృద్ధికి నదియే ముఖ్యాధారంబు. ఇంతయేల? ఆ దేశమందలి జనుల నిత్యకృత్యము లందును ఆకవిసార్వభౌముని ప్రతిభయే ప్రతిబింబితంబగుచుండును. గ్రీసుదేశపు హోమరు, ఇటలీవాఁడగు డ్యాంటి, ఇంగ్లీషువారి షేక్సుపియరు, మన కాళిదాసుఁడు మొదలగు మహనీయు లాయాదేశపుఁ గవిపుంగవులకుఁ గులగురువులై యున్నారు. హోమరు కవినిగూర్చి గ్రీకువా రపరిమితభక్తిప్రీతులై ఏడు పట్టణములవారు 'అతఁడు మాపట్టణముననే పుట్టె' నని హోరాహోరిగ వాదాడుచుండిరి. డ్యాంటే కవినిగుఱించి యిటాలియనులకు నభిమానము మెండు. షేక్సుపియరు విషయమై యింగ్లీషువారికిఁ గలభక్తి 'హిందూదేశమునైన వదులుకొందుముగాని షేక్సుపియరును వదల' మని యొకానొక పండితుఁడు చెప్పినమాటవలననే స్పష్టమగుచున్నది! మన దేశమగు భరతఖండంబునందంతటను వేలకొలఁది సంవత్సరములనుండియుఁ 'గవి కులగురుం' డనియుఁ, 'గవితాదేవికి విలాసం' బనియు * నసమానయశంబువడసినవాఁడు కాళిదాసుఁడు. ఈతఁడీఖండంబునఁ గాక ఖండాంతరంబులయందును రసికులచేఁ గవిశ్రేష్ఠుండని పొగడ్తగన్నవాఁడు ‡ కావున హిందూదేశముయొక్క జాతీయకవి కాళిదాసుఁడనియే చెప్పవలసియున్నది.

ఇట్లు కవిసార్వభౌముఁడైన కాళిదాసునికీర్తిదుందుభి యీదేశమునందు వేలకొలఁది సంవత్సరములనుండియు నెడతెగక మ్రోగుచున్నను మనవారికిఁగల చరిత్రవిషయకమైన యౌదాసీన్యమువలన, మనకు నీకవిశ్రేష్ఠుని గుఱించి యేమియుఁ దెలియదు. అతఁ

† తేనెతో మాగి యార్ద్రితఁజెందినమంజరిఁ జూచిన నెట్టియానందము కలుగునో, కాళిదాసుని చక్కని కవిత్వము వినిన నట్టియానంద మేరికిఁగలుగకుండును?

* 'కవి కులగురుః కాళిదాసోవిలాసః' అను జయదేవునివాక్యము సుప్రసిద్ధమే.

‡ శాకుంతలనాటకముఁజూచి యానందముఁ బట్టలేక జర్మన్యాపండితుండగు గటీ నృత్యముచేసెనన్న జనవార్త యింగ్లీషుభాషాజ్ఞానము గలవారందఱు నెఱింగినదియే.

ఏజాతివాఁడు? ఎచ్చటివాఁడు? ఏకాలపువాఁడు? అతని తలిదండ్రులెవ్వరు? అను ప్రశ్నములకు నిశ్చయాత్మకంబులయిన ప్రత్యుత్తరంబు లిచ్చుటకు నేమియు సాధనములు లేవు. పౌరస్త్యపాశ్చాత్యపండితులుకొంద ఱిందునుగుఱించి యిదమిత్థమని తేల్చుటకు వాఙ్మయంబునంతయుఁ బెక్కుతెఱంగులఁ బరిశోధించి చూచిరి. కాని యేదియు నిశ్చయముగఁ జెప్పఁజాలరైరి. కాళిదాసుఁడు సారస్వతుఁడని యొక్కఁడును, ఆంధ్రుఁడని మఱియొక్కఁడును; కాశ్మీరజుఁడని యొక్కఁడును, ఉజ్జయినీ నివాసుఁడని మఱియొక్కఁడును; విక్రమార్కుని కాలమువాఁడని యొక్కఁడును, భోజరాజ సమకాలికుఁడని మఱియొక్కఁడును, చెప్పఁగఁ బండితులు పలుపోకలఁ బోవుచున్నారు!

వేర్వేఱు వాదములన్నియుఁ జూడ శాకుంతల రఘువంశాది కావ్యకర్తయగు కాళిదాసుఁడు గౌడబ్రాహ్మణుఁడనియు, ఉజ్జయినీ నివాసుఁడనియు, ఆఱవ శతాబ్దమునందుండినవాఁడనియుఁ బెక్కుపండితుల యభిప్రాయమైయున్నట్లు కానవచ్చుచున్నది.

కాళిదాసునిచే రచింపఁబడిన కావ్యములు నాలుగు: రఘువంశము, కుమారసంభవము, మేఘసందేశము, ఋతుసంహారము; నాటకములు మూఁడు: శాకుంతలము, విక్రమోర్వశీయము, మాళవికాగ్నిమిత్రము. ఇవన్నియు గుమ్మడికాయయంతేసి ముత్యములే. కాని యిందును భేదముచేయవలయునన్న కావ్యములలో రఘువంశమును, నాటకములలో శాకుంతలమును ననుపమేయకావ్యసృష్టియని చెప్పవలసియున్నది.

ప్రస్తుతవిషయము రఘువంశము, దాని యాంధ్రీకరణము. ఇది గీర్వాణప్రౌఢప్రబంధములకు శిరోభూషణము. 'తేనెసోఁక నోరు తియ్యనయగురీతి' సాధారణవ్యుత్పత్తిజ్ఞానముగలవారికిని జక్కఁగనర్థమిచ్చు ద్రాక్షాపాకంబునకు సొగసైన తార్కాణంబు. ఇందు సూర్యవంశపు రాజపుంగవులవంశము పందొమ్మిది సర్గములలో వర్ణింపఁబడియున్నది. మొదటి పదునేనుసర్గములలో దిలీపుఁడు, రఘువు, అజుఁడు, దశరథుఁడు, రాముఁడు, కుశుఁడు, అతిథి యను రాజులవర్ణనంబును, పదునెనిమిదవసర్గమునందు నతిథివంశజులవర్ణనంబును, పందొమ్మిదవసర్గమునందుఁ జివరవాఁడైన యగ్నివర్ణుని శృంగారచేష్టావర్ణనంబును గలవు.

ఈమహాకావ్యమును ఇదివఱకుఁ దెనుఁగుచేసిన పూర్వకవి అప్పకూరి కిచ్చయ్య. కాని యాతని భాషాంతరమునకును, శ్రీ సోమనాథరావుగారి యాంధ్రీకరణమునకును భేదముకలదు. కిచ్చయ మూలమును శబ్దశః తెనిఁగింపలేదు. మూలమునందలి భావమును మనస్సునందిడుకొని దానిని దన యిష్టము వచ్చినశబ్దముల వర్ణించెను. శ్రీయుత సోమనాథరావుగారు, మూలమందలి శబ్దముతోడను, అర్థముతోడను భాషాంతరము తులఁదూఁగినట్లుండవలయు నన్నయుద్దేశముతోఁ దెలిఁగించియున్నారు. అందుచే మూలమునందు లేని పదముగాని, భావముగాని వీరిభాషాంతరమునందు నుండదు. ఇట్లు భాషాంతరముచేయుం

లఁగో ఈయుభయకవులును వేఱుత్రోవలఁబోయిరి. సంస్కృతగ్రంథములను తెలిఁగించిన నన్నయ తిక్కనాది పూర్వకవులంగఱును కిచ్చయ మార్గమునె యవలంబించియున్నారు. అనఁగా వారు మూలమునందలి కథను మాత్రము గైకొని స్వతంత్రకావ్యములను రచించిరి. వారియుద్దేశము స్వతంత్రకావ్యములను వ్రాయుట. ఇప్పుడు సోమనాథరావుగారు త్రొక్కినది నూతనమార్గము. ఇట్లు చేయుట ప్రతిపదార్థము చెప్పుటయే. గద్యమునందుఁ బ్రతిపదార్థము చెప్పుట సులభము గాని భావయుక్తమైన యర్థమునవ్వనట్లు పద్యమునందుఁ జెప్పుట మిక్కిలి కష్టసాధ్యము. శ్రీ సోమనాథరావుగారు మూలమునందలి యొక్కొకపద్యములోని యర్థము తెలుఁగున నొక్కొకపద్యమునందు వర్ణించిరి. కిచ్చయ కవిత్వమునకును సోమనాథరావుగారి కవిత్వమునకును గలభేదము తెల్పుటకై యీక్రింది యుదాహరణముల నిచ్చుచున్నాఁడను:—

మూలము. సర్గ. ౧. శ్లో. ౩.

మందః కవియశః ప్రార్థీ గమిష్యామ్యుపహాస్యతాం
ప్రాంశులభ్యే ఫలే లోభా దుద్బాహురివ వామనః॥

కిచ్చయ్య

ఉ॥ ఉన్నతమర్త్యలభ్యపద ♦ మొందెదనన్ స్మృతి నూర్ధ్వబాహుఁడై
యున్న సగర్వఖర్వమను ♦ జోత్తముకైవడి మందబుద్ధినై
కొన్నరుండు సాధుకవి ♦ కుంజరకీర్తి గ్రహింప నెంచినన్
సన్నుతి చేయఁబోవుదురొ ♦ సత్కవులైన సమస్త[illegible]జనుల్॥

సోమనాథరావుగారు

మందుఁడను నేను గవియశ ♦ మందఁ గోరి । పరమపరిహాసమున కిలఁ ♦ బాత్రుఁడగుదుఁ
బొడుగువానికి నందఁగఁ ♦ బోలు ఫలముఁ । బడయఁ గేలెత్తు నప్పొట్టి ♦ వాని కరణి॥

మూలము. సర్గ. ౬. శ్లో. ౨౮.

అనేన పర్యాసయతాశ్రుబిందూన్ । ముక్తాఫలస్థూలతమాన్ స్తనేషు
ప్రత్యర్పితాః శత్రువిలాసినీనాం । ఉన్ముచ్య సూత్రేణ వినైవ హారాః॥

కిచ్చయ్య

చ॥ పొలఁతిరో! విన్ము ముత్తియపుఁ ♦ బూసలఁ బోలెడు బాష్పవారిబిం
దులఁ బరిపంథి ధాత్రిపవ ♦ ధూస్తనపాళిని బ్రస్తరించు నీ
కవితమహారాజుఁడైన మహీ ♦ కాంతుని చేత సమర్పితంబులై
యలరె గృహీతసూత్రకము ♦ లై తనుమౌక్తికతారహారముల్ ॥

[IV]

సోమనాథరావుగారు

అశ్రుబిందులు ముత్తెమ్ము లంతఁ జేసి। వైరికాంతలచనులపైఁ బ్రస్తరించి
యితఁడు మున్గొన్నసరులకుఁ బ్రతిగనిచ్చె। దారములులేనిదండల తీరుగొలిపె॥

మహానదీప్రవాహం బెచ్చటఁజూచినను కనులకు మనోహరంబుగఁ గానఁబడునట్లు ఈకావ్యమందలి ప్రతిసర్గమును, ప్రతిశ్లోకమును కవియొక్క యపూర్వప్రతిభను వెల్లడి చేయుచుఁ, జదువరులచిత్తవృత్తిని ఆకర్షించుకొనును. కావున నీకావ్యమునం దీభాగము బాగున్నది. ఈభాగము బాగులేదు, అని చెప్పుట యసాధ్యము. అయినను ౨ వ సర్గములోని సింహదిలీపుల సంవాదము. ౩ వ సర్గములోని ఇంద్రరఘువుల సంవాదము. ౬ వ సర్గములోని ఇందుమతీస్వయంవరము. ౭ వ సర్గములోని యుద్ధవర్ణనము. ౮ వ సర్గములోని అజునిశోకము. ౯ వ సర్గములోని వసంతఋతువర్ణనము. ౧౩ వ సర్గములోని పుష్పకారూఢుఁడైన రామునిచేఁజేయఁబడిన భూస్థలాదివర్ణనము. ౧౬ వ సర్గములోని స్త్రీరూపధారిణియైన అయోధ్యాపురికిని కుశునకును జరగిన సంవాదము. చివరసర్గమునందలి శృంగారవర్ణనము. అనునవి ఈకావ్యమను రత్నరాశిలోని కించిత్ స్థూలరత్నములు. ఈకథాభాగముల నెన్నిసారులు చదివినను తనివితీరదనియే నాయభిప్రాయము. కావున రఘువంశమును ఆంధ్రీకరించినకవి యీఘట్టముల నెట్లు తెనిఁగించెనో చూచినఁజాలును ఈవర్ణనములు రసవంతములుగనున్న కావ్యమంతయు రసవంతముగ నున్నదనియే యర్థము.

పైనిర్ణింపఁబడిన ప్రకరణములన్నియు శ్రీసోమనాథరావుగారి రఘువంశమునందు రసవంతములుగ వర్ణింపఁబడుటయె గాక జనసామాన్యమునకుఁగూడ సహజముగ నర్థమగునట్లు సులభశైలిని వ్రాయఁబడినవి.

ఇట్లు శ్రీయుతసోమనాథరావుగారు ఈమహాకవియొక్క మహాకావ్యమందలి యర్థమంతయు గీర్వాణభాష నెఱుఁగనివారుకూడ సులభముగఁ దెలిసికొనునట్లు తెనిఁగించి యాంధ్రలోకముయొక్క కృతజ్ఞతకుఁ బాత్రులైరని చూచుటకు వారిమిత్రుఁడనగు నేనెంతయు సంతసించుచున్నాఁడను.

కె. వి. లక్ష్మణరావు.

ఉపోద్ఘాతము.

మత్పుత్రికారత్నంబగు శ్రీమతి మండువ శకుంతలాదేవి ౧౮౯౬ వ సం॥రము మే ౭ వ తేదీకి సరియగు దుర్ముఖినామసంవత్సర వైశాఖ బహుళ ౧౧ శుక్రవారమున నుదయించెను. అంత విద్యావంతురాలు కాకపోయినను సుగుణసంపదలో మాత్ర మేస్త్రీరత్నమునకును దీసిపోక కనికరము, అడఁకువ, యోర్పు, పరిశుద్ధమైన ఋజువర్తన, దైవభక్తి మొదలగు సుగుణములచే నొప్పారుచుండెను. ఈ సుగుణసౌందర్యరాశిని ౧౬ వ యేఁట అనఁగా ౧౯౧౧ వ సం॥రం జూన్ ౧౧ వ తేదీకి సరియయిన విరోధికృన్నామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధపూర్ణిమా భానువాసరమున హైదరాబాదు ప్రాకారములోని మన్మిత్రులగు మ॥ శ్రీ దిట్టకవి లక్ష్మీనారాయణరావు పంతులుగారి తోఁటలోఁ జిత్రకళావిశారదులగు మ॥ శ్రీ మండువ వేంకటరావు పంతులుగారికిచ్చి మత్పోషకులగు పిఠాపురముగ ముగాలభూపతుల సహాయంబున యథావిధిగ వివాహంబు జరగింపఁ గలిగితిని. బంధువులయొక్కయుఁ గొందఱు మిత్రులయొక్కయు నాదరణకు దూరముగావలసివచ్చినను సరకు గొనక కేవలము సుగుణసంపదనే వరియించి బీదరాలైన నాకుమార్తెను వివాహముచేసికొన్నందులకై మ॥ శ్రీ వేంకటరావు పంతులుగారికి నేనెంతయుఁ గృతజ్ఞుఁడను.

వివాహానంతరము కొన్నిమాసములకు శకుంతలాదేవి జబ్బుపడినందున భార్యాభర్తలిరువురును పిఠాపురమునకు వచ్చి దసరా దీపావళులు దీరిన తరువాత వేంకటరావుగారు బొంబాయికి వెళ్లి ౮౦ రూపాయల వేతనముమీఁద నొక ఫొటోగ్రాఫిక్ కంపెనీలోఁ గుదురుకొని శకుంతలమ్మను బంపుమని వ్రాసిరి. ౧౯౧౭ వ సం॥ర ఫిబ్రవరి ౯ వ తేదీని స్వయముగా నేనే మాయమ్మాయిని దీసికొనివెళ్లి ౧౧ వ తేదీని బొంబాయిలో నామె భర్తగారి స్వాధీనముచేసి వచ్చితిని. అదే మార్చి ౧౦ వ తేది సాయంకాలము గదిలోఁ గూర్చుండి శ్రీమద్భాగవతములోని ప్రహ్లాదచరిత్రను జదువుచుండఁగాఁ బైని వెలుఁగుచున్న దీపముయొక్క గాజుచిప్ప పగిలి యొకముక్క శకుంతలమ్మపైఁ బడెను. భయపడి తటాలున నెగురఁగా దీపము తలకుఁదగిలి యొడలిమీఁద నూనెతోఁ గూడఁ బడి చీరయుం తెయు నొక్కసారిగ నంటుకొని భగ్గున మండఁజొచ్చెను. ఇంతలో వెలుపలనున్న భర్త గారు వచ్చి చేయిమాతులఁ గాల్చుకొని యెన్నియో విధముల నార్పఁ బ్రయత్నించినను గార్యములేకపోయెను. శకుంతల తత్సమయమున భర్తనుగూర్చి మీరు చేతులను గాల్చుకొనకుఁడని యెన్నియో విధముల వేఁడికొనెనఁట. ఇంతలో నిరుగుపొరుగులవారు వచ్చి కాలియున్న శకుంతల దేహముపై నీరుదెచ్చి పైచిరి. దానితో శరీరమంతయు నిముసములో నుబ్బిపోయెను. తత్క్షణమే సమీపమునందున్న తేజపాల్ వైద్యశాలకుఁ గొంపోవఁ

బడెను. పోవునపుడు పరమేశ్వరునిగూర్చి ‘ పరమాత్మా ! నాకెవ్వరును లేరు. నీవె తల్లివి. నీవె తండ్రివి ’ అని బిగ్గఱగా విలపించెనఁట.

ఇట్లు నాప్రియపుత్రిక బొంబాయి వైద్యశాలలో ౧౯౧౨ వ సం॥ మార్చి ౧౧ వ తేదీకి సరియగు విరోధికృన్నామసంవత్సర ఫాల్గుణ బహుళ అష్టమీ సోమవారము రాత్రి ౯ గంటలకుఁ బరమేశ్వరుని పాదారవిందములఁ జేరికొనియెను. నేనును నాధర్మపత్నియు నపారమైన దుఃఖసాగరములో మునిఁగిపోయితిమి.

నన్నోదార్చుటకై యొకనాఁడు వసిష్ఠులవంటి బ్ర॥ శ్రీ పురాణపండ మల్లయ్యశాస్త్రిగారు నాయింటికి విజయముచేసి పైనుండి పుష్పహారముపడి మృతినొందిన రఘువంశములోని యిందుమతీదేవియొక్క చరిత్రను దెలిపి నన్నూరడించిరి. అప్పుడే నాచేతనైనట్లు రఘువంశమును దెనిఁగించి మాయమ్మాయికి నంకితమొనర్పవలెననెడికోరిక నాకు జనియించెను. ఏప్రల్ ౧౦ వ తేదీనాఁడు ప్రారంభించి మధ్య నెన్నియంతరాయములు తటస్థించినను బరమేశ్వరుని సంపూర్ణానుగ్రహముచే అక్టోబరు 26 వ తేదీనాటికి ముగింపఁగలిగితిని. నాకుఁ గలిగిన కొన్నిసందేహములనుగూడ బ్ర॥ శ్రీ మల్లయ్యశాస్త్రిగారే నివారించుచు వచ్చిరి. బ్ర॥ శ్రీ పేరి వేరయ్యశాస్త్రిగారు మిక్కిలి యోపికతో ౧౦ సర్గలను బరిశీలించిరి. బ్ర॥ శ్రీ శృంగారకవి సర్వారాయఁడుగారు దీనిని అవ్యాజవాత్సల్యముతో నామూలాగ్రముగఁ బరికించి యచ్చుతప్పులనుగూడ దిద్ది నాకు మహోపకారమొనర్చిరి. నాశ్రేయస్సునే యెప్పుడునుగోరు మన్మిత్రులగు మ॥ శ్రీ కే. వి. లక్ష్మణరావు పంతులు ఎం. ఏ. గారు ఎన్నియో గొప్పకార్యములుండిననుగూడఁ దీరికచేసికొని దీనికిఁ బీఠికను వ్రాసిరి. శోకసమయమున నన్నెందఱో మిత్రులు పరామర్శించిరి. ఎందఱో స్నేహితులు నేను ‘ దేహి ’ యని చేయిచాపఁగానే ధనమునొసంగి యీపుస్తకము వెలువడునట్లు చేసిరి. స్కేప్ అండ్ కంపెనీవారు తమచేతనైనంత చవుకగను చక్కఁగను శీఘ్రముగను దీని నచ్చొత్తించిరి. వీరి కందఱికిని నాకృతజ్ఞతాపూర్వక వందనముల హృదయపూర్వకముగా సమర్పించుచున్నాఁడను. మా శకుంతలమ్మను ఈపుస్తకరూపముగాఁ జిరకాలము జీవింపఁజేయుటకుఁ బరమకరుణాళువగు పరమేశ్వరునిం బ్రార్థించుచు నింతటితో విరమించుచున్నాఁడను.

పిఠాపురము,
౨౦ మార్చి ౧౯౧౩

ఇట్లు విన్నవించు
సజ్జనసేవకుఁడు,
ఆదిపూడి సోమనాథరావు.



అంకితము.

గీ. శ్రీకరుని దుఃఖహరుని లో ♦ కైకగురునిఁ
గవివరమనోంబుజాతభా ♦ స్కరునిఁ గొలిచి
కాళిదాసుని రఘువంశ ♦ కావ్యమునకుఁ
దెనుఁగుఁగావించి నానేర్చు ♦ తీరునందు. ౧

గీ. ఇందుమతివలె మరణము ♦ నందినట్టి
విమలగుణమణిఖని యయి ♦ వెలిఁగినట్టి
సుతశకుంతలకిడితి నం ♦ కితముగాఁగ
దనరుగాకిది యాచంద్ర ♦ తారకముగ. ౨

శ్రీ

రఘువంశమ్

ప్రథమః సర్గః.

---:o:---

వాగర్థావివసంపృక్తౌ । వాగర్థప్రతిపత్తయే
జగతః పితరౌవందే । పార్వతీ పరమేశ్వరౌ॥ ౧

క్వసూర్యప్రభవోవంశః । క్వచాల్ప విషయామతిః
తితీర్షుర్దుస్తరంమోహాత్ । ఉడుపేనాస్మిసాగరం॥ ౨

మందఃకవియశఃప్రార్థీ । గమిష్యామ్యుపహాస్యతాం
ప్రాంశులభ్యేఫలేలోభాత్ । ఉద్బాహురివవామనః॥ ౩

అథవాకృతవాగ్ద్వారే । వంశేస్మిన్పూర్వసూరిభిః
మణౌవజ్రసముత్కీర్ణే । సూత్రస్యేవాస్తిమేగతిః॥ ౪

సోహమాజన్మశుద్ధానాం । ఆఫలోదయకర్మణాం
ఆసముద్రక్షితీశానాం । ఆనాకరథవర్త్మనాం॥ ౫

యథావిధిహుతాగ్నీనాం । యథాకామార్చితార్థినాం
యథాపరాధదండానాం । యథాకాలప్రబోధినాం॥ ౬

త్యాగాయసంభృతార్థానాం । సత్యాయమితభాషిణాం
యశసేవిజిగీషూణాం । ప్రజాయైగృహమేధినాం॥ ౭

శైశవేభ్యస్త విద్యానాం । యౌవనే విషయైషిణాం
వార్ధకేమునివృత్తీనాం । యోగేనాం తేతనుత్యజాం॥ ౮

రఘూణామన్వయంవక్ష్యే । తనువాగ్విభవోపిసన్
తద్గుణైః కర్ణమాగత్య । చాపలాయప్రచోదితః॥ ౯

శ్రీ

రఘువంశము.

ప్రథమాశ్వాసము.

—:o:—

గీతములు.

వాక్కు నర్థంబు గలసిన ♦ పగిదిఁ గలసి । యఖిలజగములతల్లిదండ్రు ♦ లయినయట్టి
పార్వతీపరమేశుల ♦ భక్తిఁ గొలుతు । నమలవాగర్థ విజ్ఞాన ♦ మమరుకొఱకు. ౧

అల్పమౌ నాదుమతి యేడ ♦ యతులమైన । సూర్యవంశ చరిత్రంపు ♦ సుద్ది యేడ
తెలివితక్కువచేఁ జిన్న ♦ తెప్పనెక్కి । దాఁటఁగోరితి నౌర దు♦స్తరపుజలధి॥ ౨

మందుఁడను నేను గవియశ ♦ మందఁగోరి । పరమపరిహాసమున కిలఁ ♦ బాత్రుఁడగుదుఁ
బొడుగువానికి నందఁగఁ ♦ బోలుఫలము । బడయఁ గేలెత్తు నప్పొట్టి ♦ హానికరణి॥ ౩

కాని యీవంశమునఁ బూర్వ♦కవివిచిత్ర ♦ వాగ్విచిత్రమైన ద్వారంబు ♦ వఱలుఁగాదె
వజ్రకృతరత్నరంధ్రంబుఁ ♦ బట్టిపోవు । దారమునుబోలెఁ బోయెద ♦ దానిఁబట్టి॥ ౪

జన్మమాదిగ శుద్ధులై ♦ చనుచునుండ్రు । ఫలములగుదాఁకఁ గార్యముల్ ♦ సలుపుచుండ్రు.
జలధిపఱకున్న ధరనేలి ♦ చెలఁగుచుండ్రు । నాకపర్యంతరథమార్గ ♦ మమరియుండ్రు॥

విధివిహితమైనయట్టి స♦న్విధిని వేల్చి । తగిన కామితములనర్థి♦తతులఁ దనిపి
తప్పులకునెల్ల సరియైన ♦ దండమొసఁగి । సమయవిస్ఫూర్తి సతతంబు ♦ సంచరింత్రు॥

కడుధనమ్ము గడింత్రు త్యా♦గమ్ముకొఱకు । సతిమితమ్ము వచింత్రు స♦త్యమ్ముకొఱకు
గెల్వఁగోరుచునుందురు ♦ కీర్తికొఱకుఁ । గాంతురు గృహస్థధర్మమ్ము ♦ సంతుకొఱకు॥ ౫

అఖిలవిద్యలు బాల్యాన ♦ నభ్యసించి । యౌవనంబున విషయసౌ♦ఖ్యములఁ గాంచి
ముదిమిగదిసిన మునివృత్తిఁ ♦ బొదలుచుండి । యంతమున యోగులగుచు దే♦హమ్ము త్యజింత్రు॥

ఇట్టి రఘువంశవీరుల ♦ యిద్ధచరిత । నుడివెదను వాక్చమత్కృతి ♦ న్యూనమైనఁ
గర్ణములఁజేరి తద్గుణ ♦ గణము నాకు । గొప్పచాపల్యమును బురి♦కొల్పఁగాన॥ ౬

ప్రథమః సర్గః

తంసంతః శ్రోతుమర్హంతి । సదసద్వ్యక్తిహేతవః
హేమ్నః సంలక్ష్యతేహ్యగ్నౌ । విశుద్ధిః శ్యామికాపివా॥

వైవస్వతో మనుర్నామ । మాననీయోమనీషిణాం
ఆసీన్మహీక్షితామాద్యః । ప్రణవశ్ఛందసామివ॥

తదన్వయే శుద్ధిమతి । ప్రసూతే శుద్ధిమత్తరః
దిలీపఇతిరాజేందు । రిందుః క్షీరనిధావివ॥

వ్యూఢోరస్కోవృషస్కంధః । సాలప్రాంశుర్మహాభుజః
ఆత్మకర్మక్షమందేహం । క్షాత్రోధర్మ ఇవాశ్రితః॥

సర్వాతిరిక్తసారేణ । సర్వతేజోభిభావినా
స్థితః సర్వోన్నతేనోర్వీం । క్రాన్త్వామేరురివాత్మనా॥

ఆకార సదృశప్రజ్ఞః । ప్రజ్ఞయాసదృశాగమః
ఆగమైః సదృశారంభ । ఆరంభ సదృశోదయః॥

భీమకాంతైర్నృపగుణైః । స్సబభూవోపజీవినాం
అధృష్యశ్చాభిగమ్యశ్చ । యాదోరత్నైరివార్ణవః

రేఖామాత్రమపిక్షుణ్ణా । దామనోర్వర్త్మనః పరం
న్వ్యతీయుః ప్రజాస్తస్య । నియంతుర్నేమి వృత్తయః॥

ప్రజానామేవ భూత్యర్థం । సతాభ్యోబలిమగ్రహీత్
సహస్రగుణముత్స్రష్టు । మాదత్తే హిరసంరవిః॥

సేనాపరిచ్ఛదస్తస్య । ద్వయమేవార్థసాధనం
శాస్త్రేష్వకుంఠితాబుద్ధి । ర్మౌర్వీధనుషిచాతతా॥

తస్యసంవృతమంత్రస్య । గూఢాకారేంగితస్యచ
ఫలానుమేయాః ప్రారంభాః । సంస్కారాః ప్రాక్తనాఇవ॥

జుగోపాత్మానమత్రస్తో । భేజేధర్మమనాతురః
అగృధ్నురాదదేసోర్థ । మసక్తః సుఖమన్వభూత్॥

జ్ఞానేమౌనం క్షమాశక్తౌ । త్యాగేశ్లాఘావిపర్యయః
గుణాగుణానుబంధిత్వా । త్తస్యసప్రసవాఇవ॥

వైఁడినిర్మలమో కాదో ♦ వహ్నియందె । యరయఁదగి యుండునట్టులే ♦ యార్యులెన్నఁ
దప్పులొప్పుల నరయఁగాఁ ♦ దగినవారు । గాన వారలె పరికింతు రొ ♦ గాకదీని॥ ౧౦

వేదములకెట్టు లోంకార ♦ మాదియగునొ । యట్టె ధరణీశులకునెల్ల ♦ నాదియగుచుఁ
దనరె వైవస్వతుండను ♦ మనువుపుట్టి । బుధజనావళికెల్లను ♦ బూజ్యుఁడగుచు॥ ౧౧

అతనిపరిశుద్ధవంశాన ♦ నవతరించెఁ । బరమపావనుఁడగు దిలీ ♦ ప ప్రభుండు
రాజచంద్రుండు చంద్రుండు ♦ తేజమొప్ప । క్షీరవార్ధిఁబుట్టిన ♦ చెన్నుదోఁప॥ ౧౨

ఆవృషస్కంధు నురమెన్న ♦ నతివిశాల । ముమ్మహాభుజుదీర్ఘ దే ♦ హమ్ముచూడ
సాలవృక్షాభ మాతఁడో ♦ స్వక్రియార్హ । తనువుఁదాలిచిపొల్చు క్షా ♦ త్రమ్ముదలంప॥ ౧౩

సర్వమునుమించి శక్తి తే ♦ జములచేత । విక్రమంబున నుర్వర ♦ నాక్రమించి
మించెనానృపు దేహంబు ♦ మేరువట్టు । లుర్వి సర్వోన్నతంబయి ♦ యొప్పమంది॥ ౧౪

అతని మూర్తికిఁదగియుండు ♦ నతనిప్రజ్ఞ । యతని ప్రజ్ఞకుఁదగియుండు ♦ నతనివిద్య
యతని విద్యకుఁదగియుండు ♦ నతనిపనులు । అతనిపనులకు ఫలములు ♦ నట్లెయుండు॥ ౧౫

గమ్యుఁడు నగమ్యుఁడైయొప్పె ♦ సౌమ్యభీమ । రాజగుణముల నాశ్రిత ♦ రాజి కతఁడు
రత్నములఁ గ్రూరజలచర ♦ వ్రాతములను । రాజిలుచునుండు నామహా ♦ ర్ణవముకరణి॥ ౧౬

మనువునుండియు నలిగిన ♦ మార్గమందు । నొక్కగీఁతయు దాఁట కా ♦ యుర్విపాలు
ప్రజలు నడచుచునుందురు ♦ రథనియంత । నేర్పుమీఱఁగ నడపిన ♦ నేమిగతిని॥ ౧౭

ప్రజలయభివృద్ధియే దృష్టి ♦ పథమునందు । నునిచి యారాజు పన్నులఁ ♦ గొనుచునుండు
వేయి మడుఁగుల నియ్యఁగా ♦ వేఁడివెలుఁగు । కోరియేకాదె రసమును ♦ గొనుచునుండు॥

అతని పరికరమెన్నఁగా ♦ నతని బలమె । యర్థసాధకములు రెండె ♦ యతని కవని
శాస్త్రములఁజొచ్చి చెదరని ♦ సారబుద్ధి । యతులమైవింట నొప్పెడు ♦ నల్లెత్రాడు॥

గుప్తమైన విచారమ్ము ♦ గూఢమైన । హావభావము గల యట్టి ♦ యానృపాలు
కార్యజాతమ్ము పూర్వ సం ♦ స్కారమట్లు । ఫలముచేతనె యూహింప ♦ వలసియుండు॥

భయములేకయె తన్నుఁ గా ♦ పాడికొనియె । నాతురములేకయే ధర్మ ♦ మాచరించె
నాసలేకయె గ్రహియించె ♦ నర్థములను । సక్తిలేకయె భోగించె ♦ సౌఖ్యములను॥ ౨౧

జ్ఞానమం దొప్పెమౌనంబు ♦ శక్తియందు । క్షమయుఁ ద్యాగంబునందు శ్లా ♦ ఘావిరక్తి
యాతనిలోఁ జలనిట్లు గు ♦ ణాళి గలసి । తనరుచుండెను మిగుల సో ♦ దరులపగిది॥ ౨౨

అనాకృష్టస్య విషయై । ర్విద్యానాం పారదృశ్వనః
తస్య ధర్మరతేరాసీ । ద్వృద్ధత్వం జరసా వినా॥ ౨౩

ప్రజానాం వినయాధానా । ద్రక్షణాద్భరణాదపి
సపితా పితరస్తాసాం । కేవలం జన్మహేతవః॥ ౨౪

స్థిత్యై దండయతో దండ్యా । న్పరిణేతుః ప్రసూతయే
అప్యర్థకామౌ తస్యాస్తాం । ధర్మ ఏవ మనీషిణః॥ ౨౫

దుదోహ గాం స యజ్ఞాయ । సస్యాయ మఘవా దివం
సంపద్వినిమయేనోభౌ । దధతుర్భువనద్వయం॥ ౨౬

న కిలానుయయుస్తస్య । రాజానో రక్షితుర్యశః
వ్యావృత్తా యత్పరస్వేభ్యః । శ్రుతౌ తస్కరతా స్థితా॥ ౨౭

ద్వేష్యోఽపి సమ్మతః శిష్ట । స్తస్యార్తస్య యథౌషధం
త్యాజ్యో దుష్టః ప్రియోఽప్యాసీ । దంగుళీవోరగక్షతా॥ ౨౮

తం వేధా విదధే నూనం । మహాభూతసమాధినా
తథా హి సర్వే తస్యాస । న్పరార్థైకఫలా గుణాః॥ ౨౯

స వేలావప్రవలయాం । పరిఖీకృతసాగరాం
అనన్యశాసనాముర్వీం । శశాసైకపురీమివ॥ ౩౦

తస్య దాక్షిణ్యరూఢేన । నామ్నా మగధవంశజా
పత్నీ సుదక్షిణేత్యాసీ । దధ్వరస్యేవ దక్షిణా॥ ౩౧

కళత్రవంతమాత్మాన । మవరోధే మహత్యపి
తయా మేనే మనస్విన్యా । లక్ష్మ్యా చ వసుధాధిపః॥ ౩౨

తస్యామాత్మానురూపాయా । మాత్మజన్మసముత్సుకః
విలంబితఫలైః కాలం । స నినాయ మనోరథైః॥ ౩౩

సంతానార్థాయ విధయే । స్వభుజాదవతారితా
తేన ధూర్జగతో గుర్వీ । సచివేషు నిచిక్షిపే॥ ౩౪

అథాభ్యర్చ్య విధాతారం । ప్రయతౌ పుత్రకామ్యయా
తౌ దంపతీ వశిష్ఠస్య । గురోర్జగ్మతురాశ్రమం॥ ౩౫

ఇంద్రియమ్ముల నానృపుఁ ♦ డీడ్వఁబడక । యతుల విద్యావిశారదుఁ ♦ డగుచుఁ వెలిఁగి
ధర్మరతుఁడౌట నతని సృ♦ద్ధత్వమొండె । జరనుగల్గదు వికృతి లే♦శమ్ము లేక॥ ౨౩

జనులరక్షించి పోషించి ♦ సంస్కరించి । యెంతయునుదయా సాగరా ♦ కాంతుఁడేలి
వాస్తవంబగు తండ్రిగాఁ ♦ బరిణమింప । జన్మమునకునుమాత్రమే ♦ జనకులైరి॥ ౨౪

అమలశీలుఁడు విద్వాంసుఁ ♦ డవ్విభుండు । స్థితికి శిష్టార్హులౌవారి ♦ శిక్షసేయ
బిడ్డలను గాంచఁగాఁగోరి ♦ పెండ్లియాడ । నర్థకామమ్ములతని ధ♦ర్మార్థమ్ముఁజేసె॥ ౨౫

అవనిపతియజ్ఞమునకయి ♦ యవనిఁ బిదికె । దేవపతి సస్యములకయి ♦ దివిని బిదికె
నిరువురిట్టులు తమతమ ♦ సిరులమార్చి । పోషణమొనర్చుచుండిరి భువిని ♦ దివిని. ౨౬

ప్రజలరక్షించునా నేని ♦ భవ్యయశుఁడు । జరధరాధవు లనుకరిం♦పంగఁగలరె
పరధనమునుండి విడివడి ♦ సరగవచ్చి । తస్కరత్వంబుకీర్తిలోనె ♦ తగులువడియె॥ ౨౭

ఆర్తునకు నౌషధంబట్టు ♦ లతనికెప్పుడు । శత్రువైనను శిష్టుండు ♦ సమ్మతుండు
పాముకఱచిన వ్రేలట్లు♦ పరమమిత్రుఁ । డైనఁద్యాజ్యుండుదుష్టుఁడౌ ♦ మానవుండు॥ ౨౮

ఆమహాభూతములదేన ♦ నావిధాత । చేసెనో దానిచేతనే ♦ చేసెనతనిఁ
గాకయుండిన నాపరా♦ర్థైకఫలమె । యతని సర్వగుణమ్ముల ♦ నట్టులున్నె॥ ౨౯

ప్రబలమావార్థి పరిఖయై ♦ పరిధవిల్ల । వేలచుట్టును బరిఘయై ♦ వేడ్కనింప
నన్యశాసనమింతయు ♦ నందనట్టి । ధరణి నేలెను దానొక్క ♦ పురముఁబోలె॥ 30

శుద్ధదాక్షిణ్య సుగుణ ప్ర♦సిద్ధురాలు । మగధవంశానఁ బుట్టిన ♦ మాన్యురాలు
యజ్ఞదక్షిణకరణి వి♦ఖ్యాతురాలు । పరసుదక్షిణ యాతని♦పత్నియయ్యె॥ 3౧

అంతిపురమున నెందఱో ♦ యతివలున్న । నామనస్విని తనపత్ని ♦ యగుటవలనఁ
గోరి సామ్రాజ్యలక్ష్మిఁ గై♦కొనుటవలనఁ । దన్ను సుకళత్రవంతుఁగఁ ♦దలఁచెనతఁడు॥ 3౨

ఆమెలోఁ దన్నుఁబోలిన ♦ యాత్మజన్ముఁ । బడయఁగాఁగోరి వాంఛిత ♦ ఫలముగనక
దీర్ఘమౌ కాలమునుబుచ్చె ♦ దేవియిపుడో । యపుడో గర్భిణియగునను♦నాసతోడ॥ 33

సంతతికినైన విధులను ♦ సలుపు కొఱకుఁ । దన భుజమ్ములనుండిన ♦ ధరణిభార
మెల్లమెల్లన డించియు ♦ నృపవరుండు । చక్కఁగానుంచె సాగసి♦సచివులందు॥ 3౪

ఆపవిత్రులు దంపతు ♦ లంతభక్తి । బ్రహ్మనర్చించి ప్రత్త్రునిఁ ♦ బడయఁగాంచి
గురుఁడగువసిష్ఠుఁజూచెడు ♦ కోర్కిమీఱ । నతని యాశ్రమమునుగూర్చి ♦ యరిగిరపుడు॥

స్నిగ్ధగంభీరనిర్ఘోష । మేకంస్యందనమాస్థితౌ
ప్రావృషేణ్యంపయోవాహం । విద్యుదైరావతావివ॥ ౩౬

మాభూదాశ్రమపీడేతి । పరిమేయపురస్సరౌ
అనుభావవిశేషాత్తు । సేనాపరివృతావివ॥ ౩౭

సేవ్యమానౌసుఖస్పర్శైః । సాలనిర్యాసగంధిభిః
పుష్పరేణూత్కిరైర్వాతై । రాధూతవనరాజిభిః॥ ౩౮

మనోభిరామాః శృణ్వంతౌ । రథనేమిస్వనోన్ముఖైః
షడ్జసంవాదినీఃకేకా । ద్విధాభిన్నాః శిఖండిభిః॥ ౩౯

పరస్పరాక్షిసాదృశ్య । మదూరోజ్ఝితవర్త్మసు
మృగద్వంద్వేషుపశ్యంతౌ । స్యందనాబద్ధదృష్టిషు॥ ౪౦

శ్రేణీబంధాద్వితన్వద్భి । రస్తంభాంతోరణస్రజం
సారసైఃకలనిర్హ్రాదైః । క్వచిదున్నమితాననౌ॥ ౪౧

పవనస్యానుకూలత్వాత్ । ప్రార్థనాసిద్ధిశంసినః
రజోభిస్తురగోత్కీర్ణై । రస్పృష్టాలకవేష్టనౌ॥ ౪౨

సరసీష్వరవిందానాం । వీచివిక్షోభశీతలం
ఆమోదముపజిఘ్రంతౌ । స్వనిఃశ్వాసానుకారిణం॥ ౪౩

గ్రామేష్వాత్మవిసృష్టేషు । యూపచిహ్నేషుయజ్వనాం
అమోఘాః ప్రతిగృహ్ణంతా । వర్ఘ్యానుపదమాశిషః॥ ౪౪

హైయంగవీనమాదాయ । ఘోషవృద్ధానుపస్థితాన్॥
నామధేయానిపృచ్ఛంతౌ । వన్యానాం మార్గశాఖినాం॥ ౪౫

కాప్యభిఖ్యాతయోరాసీ । ద్వ్రజతోః శుద్ధవేషయోః
హిమనిర్ముక్తయోర్యోగే । చిత్రాచంద్రమసోరివ॥ ౪౬

తత్తద్భూమిపతిఃపత్న్యై । దర్శయన్ప్రియదర్శనః
అపిలంఘితమధ్వానం । బుబుధేనబుధోపమః॥ ౪౭

సదుష్ప్రాపయశాఃప్రాప । దాశ్రమంశ్రాంతవాహనః
సాయంసంయమినస్తస్య । మహర్షేర్మహిషీసఖః॥ ౪౮

మధురగంభీరనినదస♦మ్మానితంబు । స్యందనంబెక్కి వారున్న ♦ యపుడుచూడ
వర్ష మేఘముమీఁదను ♦ వఱలుచుండు । విద్యుదైరావతమ్ముల ♦ విధముదోఁచె॥ ౩౬

పీడ యాశ్రమములకిడఁ ♦ గూడదనుచు । నుచితపరివారమే వెంట ♦ నునిచికొనిన
వారి మహనీయతరనుప్ర♦భావగరిమ । నెంతయోసేన యున్నటు ♦ లింపునింపె॥ ౩౭

సాలవృక్షాళిలోపలి ♦ సౌరభమును । దాల్చివనరాజి నిటునటు ♦ వాల్చివాల్చి
పుష్పాడినిగూడి చల్లఁగాఁ♦బొదలి మెదలు । మందమారుతమున సేవ్య ♦ మానులైరి॥ ౩౮

నేమిశబ్దోన్ముఖంబులై ♦ నెమ్మలంత । స్వాంతముప్పొంగు షడ్జను ♦ స్వరముచేత
రెండువిధములఁ గూయఁగా ♦ నిండువేడ్క । వినిరివారలు వీనుల ♦ విందుగాఁగ॥ ౩౯

దృష్టిసారించి సారించి ♦ తేటివంకఁ । గొంతదూరమ్మునందుండి ♦ వింతవింత
చూచు మృగమిథునమ్ముల ♦ చూడ్కులందు । నంచితాన్యోన్యదృష్టి సా♦మ్యంబుఁగనిరి॥

స్తంభములులేని తోరణ ♦ సృజమువోలెఁ । జాలుగాఁదీఱి మధుర ని♦స్వనముఁ జేసి
పొదలు సారసపక్షుల ♦ పోల్కివారు । మోము లఱమెత్తిచూచి సం♦భ్రమముఁగనిరి॥

కోర్కిసిద్ధించుననియెడు ♦ గురుతుగాఁగఁ । బవనుఁడనుకూలముగ వీచి ♦ పరఁగుకతన
నశ్వరింఖాసముద్భూత ♦ మైనరజము । ముంగురుల వేష్టనమ్మును ♦ ముట్టదయ్యె॥ ౪౨

అలలచేఁ గల్గుశైత్యమ్ము ♦ నలవరించి । హారియాతమనిశ్వాస ♦ మనుకరించు
సరసిలోపలి యరవింద ♦ సౌరభమును । నాసికానందముగఁ గ్రోలి ♦ రాసతీఱు॥ ౪౩

అమలమా యూపచిహ్నాళి ♦ నలరుచుండి । మున్నుఁ దమచేతనీఁబడి ♦ చెన్నువీఱు
గ్రామముల యాజికులువచ్చి ♦ ప్రేమనిచ్చు । నర్ఘ్యములతోడి దీవెన ♦ లందికొనిరి॥

అపుడుకాచిన కమ్మని ♦ యావునెయ్యి । గోపవృద్ధులు గొనిరాఁగఁ ♦ గూర్మిమెఱపి
మార్గమునవున్న తరుల నా♦మముల నెల్ల । నడిగి తెలియుచు నరిగె నా ♦ యవనివిభుఁడు॥ ౪౫

శిశిరమునుదాఁటి చంద్రుండు ♦ చిత్తతోడ । వెలుఁగుఠీవిని వెలిఁగిరి ♦ విమలధౌత
వస్త్రములఁదాల్చి వా రని♦ర్వాచ్యమైన ♦ దివ్యసౌందర్య విభవసం♦దీప్తులగుచు॥ ౪౬

ధరణిపతియగు నాప్రియ♦దర్శనుండు । బుధసముఁడు ధర్మపత్నికిఁ ♦ బుణ్యవతికి
నదియునిదియునుజూపుచు ♦ నరుగుకతన । నెంతమార్గముగడచెనో ♦ యెఱుఁగఁడయ్యె॥

సంజయొడమెడుసరికి దు♦ష్ప్రాపయశుఁడు । పట్టమహిషీసఖుండగు ♦ ప్రభువరుండు
సంయమీ బుషీంద్రునాశ్రమ♦స్థలముసేరె । హయములెంతయుఁబరుగిడి ♦ యలసియుండ॥

వనాంతరాదుపావృత్తైః । సమిత్కుశఫలాహరైః
పూర్యమాణమదృశ్యాగ్ని । ప్రత్యుద్యాతైస్తపస్విభిః॥ ౪౯

ఆకీర్ణమృషిపత్నీనా । ముటజద్వారరోధిభిః
అపత్యైరివనీవార । భాగధేయోచితైర్మృగైః॥ ౫౦

సేకాంతేమునికన్యాభి । స్తత్క్షణోజ్ఝితవృక్షకం
విశ్వాసాయవిహంగానా । మాలవాలాంబుపాయినాం॥ ౫౧

ఆతపాత్యయసంక్షిప్త । నీవారాసునిషాదిభిః
మృగైర్వర్తితరోమంథ । ముటజాంగణభూమిషు॥ ౫౨

అభ్యుత్థితాగ్నిపిశునై । రతిథీనాశ్రమోన్ముఖాన్
పునానంపవనోద్ధూతై । ర్ధూమైరాహుతిగంధిభిః॥ ౫౩

అథయంతారమాదిశ్య । ధుర్యాన్విశ్రమయేతిసః
తామవారోహయత్పత్నీం । రథాదవతతారచ॥ ౫౪

తస్మైసభ్యాఃసభార్యాయ । గోప్త్రేగుప్తతమేంద్రియాః
అర్హణామర్హతేచక్రు । ర్మునయోనయచక్షుషే॥ ౫౫

విధేఃసాయంతనస్యాంతే । సదదర్శతపోనిధిం
అన్వాసితమరుంధత్యా । స్వాహయేవహవిర్భుజం॥ ౫౬

తయోర్జగృహతుఃపాదౌ । రాజారాజ్ఞీచమాగధీ
తౌగురుర్గురుపత్నీచ । ప్రీత్యాప్రతిననందతుః॥ ౫౭

తమాతిథ్యక్రియాశాంత । రథక్షోభపరిశ్రమం
పప్రచ్ఛకుశలంరాజ్యే । రాజ్యాశ్రమమునింమునిః॥ ౫౮

అథాథర్వనిధేస్తస్య । విజితారిపురఃపురః
అర్థ్యామర్థపతిర్వాచ । మాదదేవదతాంవరః॥ ౫౯

ఉపపన్నంననుశివం । సప్తస్వంగేషుయస్యమే
దైవీనాంమానుషీణాంచ । ప్రతిహర్తాత్వమాపదాం॥ ౬౦

తవమంత్రకృతోమంత్రై । ర్దూరాత్సంశమితారిభిః
ప్రత్యాదిశ్యంతఇవమే । దృష్టలక్ష్యభిదఃశరాః॥ ౬౧

అంతఁ బకిసరవనముల ♦ యందునుండి । ఫలసమిత్కుశలను దాల్చి ♦ ప్రాణాలంగుఁ
దాపసులువచ్చి నిండిరి ♦ తద్వనమునఁ । బొదలితమ్ము నపృశ్యాగ్ని ♦ గొమదురుకొనఁగ॥
ద్వారమునకడ్డముగనిల్చి ♦ తమకుఁ గాగఁ । బెట్టునివ్వరిధాన్యంబుఁ ♦ బ్రీతిఁదినుచు
మిగులమచ్చికఁ జెలఁగిన ♦ మృగచయంబు । మునిసతులబిడ్డలట్టివి ♦ మూఁగియుండె॥ ౫౦

తరులకు జలంబువోసిన ♦ తత్క్షణంబ । తలఁగుచుండిరి మునికన్య ♦ లెలమితోడఁ
బాదులను నీరములుద్రాగు ♦ పక్షులకును । బూర్ణవిశ్వాస మెసలోనఁ ♦ బుట్టుకొఱకు॥

ఆరఁబోసిన నివ్వరి ♦ నాతపాంత । మందునొకమూల పర్ణశా ♦ లాంగణమునఁ
గుప్పవోసిన నటవచ్చి గుంపుగూడి । నెమరువేసెను మృగములు ♦ నెమ్మి మీఱ॥ ౫౨

ప్రజ్వలితమైనవహ్నిని ♦ బ్రకటపఱచి । యాహుతి సుగంధయుక్తమై ♦ యనిలధూత
మైనధూమమ్ముచేత నా ♦ యతిథివరులు । పూతులై పొల్చిరాశ్రమో ♦ న్ముఖులు సుఖులు॥

అంత సారథిఁ జూచి య ♦ య్యశ్వములకుఁ । దగినవిశ్రాంతి యీఁ జెప్పి ♦ తానురథము
డిగ్గి మెల్లఁగఁ దనపత్ని ♦ డించుకొనియె । నాదిలీపనృపాలుఁ డా ♦ శ్లాఘ్యకరుఁడు॥ ౫౪

అర్హుఁడు సభార్యుఁడును మఱి ♦ న్యాయ దక్షుఁ । డైన యాగమకుని సభ్యు ♦ లైనమునులు
మించి యింద్రియచయము ని ♦ ర్జించినట్టి । వారు పూజించి రభిలాష ♦ ణాదరములను॥ ౫౫

స్వాహతోఁ గూడియొప్పెడు ♦ వహ్నివోలె । నయ్యరుంధతి తోఁ గొల్చు ♦ నావసిష్ఠు
మునితపోనిధిఁ గాంచిరి ♦ యుచితవినుల । నాచరించినవిూఁద సం ♦ ధ్యాంతమందు॥ ౫౬

మగధవంశజయగు పట్ట ♦ మహిషితోడ । వారిపాదాబ్జములనంటె ♦ నసమతేజుఁ
డంతగురుఁడును గురుపత్ని ♦ యమితదయను । వారిదీవించి చేసిరి ♦ గౌరవమును॥ ౫౭

రథగమనవేగకల్పిత ♦ శ్రమము నెల్ల । నతిథిసత్కారములఁ బాసి ♦ యలరుచుండు
రాజ్యమను నాశ్రమము నేలు ♦ రాజఋషిని । ఋషియడిగె రాజ్యకుశలాది ♦ విషయములను॥

అంత నరిపురములనోర్చి ♦ యశముగన్న । ధనపతి దిలీపనృపతి యా ♦ థర్వనిధిని
నవ్వసిష్ఠునిగూర్చి స ♦ మంచితార్థ । భరిత గంభీరవాక్కులఁ ♦ బలికెనిట్లు॥ ౫౯

నాకుఁగల్గెడు దైవమా ♦ నవములైన । యాపదల హరియింపంగ ♦ నథ్వలగుచు
మీర్గలుండఁగ మానీంద్ర ♦ మేలెకాక । యన్యమెటుకల్గు నాదు స ♦ ప్తాంగములందు. ౬౦

దూరమందుండి వైరులఁ ♦ దున్ముచునట్టి । తావకసుమంత్ర గచితమం ♦ త్రములచేత
దృష్టిపథలక్ష్యములనె ఛే ♦ దించునట్టి । మామకశరాళియున్నది ♦ మఱచినట్లు॥ ౬౧

హవిరావర్జితం హోత । స్త్వయా విధివదగ్నిషు
వృష్టిర్భవతి సస్యానా । మవగ్రహవిశోషిణాం॥ ౬౨

పురుషాయుషజీవిన్యో । నిరాతంకా నిరీతయః
యన్మదీయాః ప్రజాస్తస్య । హేతుస్త్వద్బ్రహ్మవర్చసం॥ ౬౩

త్వయైవం చింత్యమానస్య । గురుణా బ్రహ్మయోనినా
సానుబంధాః కథం న స్యుః । సంపదో మే నిరాపదః॥ ౬౪

కింతు వధ్వాం తవైతస్యా । మదృష్టసదృశప్రజం
న మామవతి సద్వీపా । రత్నసూరపి మేదినీ॥ ౬౫

నూనం మత్తః పరం వంశ్యాః । పిండవిచ్ఛేదదర్శినః
న ప్రకామభుజః శ్రాద్ధే । స్వధాసంగ్రహతత్పరాః॥ ౬౬

మత్పరం దుర్లభం మత్వా । నూనమావర్జితం మయా
పయః పూర్వైః స్వనిఃశ్వాసైః । కవోష్ణముపభుజ్యతే॥ ౬౭

సోఽహమిజ్యావిశుద్ధాత్మా । ప్రజాలోపనిమీలితః
ప్రకాశశ్చాప్రకాశశ్చ । లోకాలోక ఇవాచలః॥ ౬౮

లోకాంతరసుఖం పుణ్యం । తపోదానసముద్భవం
సంతతిః శుద్ధవంశ్యా హి । పరత్రేహ చ శర్మణే॥ ౬౯

తయా హీనం విధాతర్మాం । కథం పశ్యన్న దూయసే
సిక్తం స్వయమివ స్నేహా । ద్వంధ్యమాశ్రమవృక్షకం॥ ౭౦

అసహ్యపీడం భగవ । న్నృణమంత్యమవేహి మే
అరుంతుదమివాలాన । మనిర్వాణస్య దంతినః॥ ౭౧

తస్మాన్ముచ్యే యథా తాత । సంవిధాతుం తథార్హసి
ఇక్ష్వాకూణాం దురాపేఽర్థే । త్వదధీనా హి సిద్ధయః॥ ౭౨

ఇతి విజ్ఞాపితో రాజ్ఞా । ధ్యానస్తిమితలోచనః
క్షణమాత్రమృషిస్తస్థౌ । సుప్తమీన ఇవ హ్రదః॥ ౭౩

సోఽపశ్యత్ప్రణిధానేన । సంతతేః స్తంభకారణం
భావితాత్మా భువో భర్తు । రథైనం ప్రత్యబోధయత్॥ ౭౪

విధివిహితమైనవిధమున ♦ వీతిహోత్రు । నందునీవిడునట్టి హ♦వ్యమ్ము వోయి
యయ్యగ్రహశుష్కస ♦ స్యములఁ బోచు । వర్షముగ మాఱివచ్చు బ్ర♦హ్మర్షి వర్య॥ ౧౨

ఈతిబాధలు లేక ని♦ర్భీతులగుచుఁ । బూర్ణమైనట్టి యాయువుఁ ♦ బొందినాదు
ప్రజలు వర్ధిల్లుటెల్ల నీ ♦ ప్రబలమైన । బ్రహ్మవర్చసమునఁగాదె ♦ భవ్యమూర్తి॥ ౧౩

గురువులును బ్రహ్మపుత్త్రులై ♦ పరఁగుమీరు । నాకు మేలొడఁగూర్ప న♦న్నారుగాన
నాపదకునన్నుఁ జేరఁగా ♦ నలవియగునె । సంపదనిరంతరాయమై ♦ సాగకున్నె॥ ౧౪

కాని సంతానరత్నంబు ♦ గాంచకుండు । నట్టి మాకోడలినిగాంచు ♦ నట్టినాకు
ద్వీపములతోడిమణులీను ♦ పృథ్వియిడదు । హర్షమింతయు వినుము మ♦హర్షితిలక॥ ౧౫

నాదుపిమ్మటఁ బిండ వి♦చ్ఛేదమగుటఁ । గాంచిముందుగ స్వధ సంగ్ర♦హించుతమిని
దినరుగాఁబోలు పితరులు ♦ తృప్తిగాను । శ్రాద్ధములయందునిప్పుడు ♦ సిద్ధసత్య॥ ౧౬

నాయనంతర మిలలభ్య♦మౌ యటంచు । వేఁడియూర్పులఁ బితరులు ♦ వెచ్చఁజేసి
నేనొసంగెడు తర్పణ♦నీరములను । ద్రాగుచుండుదురని తోఁచుఁ ♦ దాపసేంద్ర॥ ౧౭

యజ్ఞములఁజేసినే విశు♦ద్ధాత్ముఁడయ్యు । సంతులేనికొఱంతఁ దే♦జమ్ము మాసి
చీఁకటియు వెల్తురునుగూడఁ ♦ జెందియున్న । చక్రవాళంబుఁ బోలితి ♦ సంయమీంద్ర॥ ౧౮

దానతపములనుద్భవ ♦ మైనయట్టి । వరసుకృతమిచ్చు సౌఖ్యంబు ♦ పరమునందు
ధన్యసద్వంశజన్యసం♦తాన మెన్నఁ । బరమసౌఖ్యంబులిడు నిహ♦పరములందు॥ ౧౯

స్వయముగానీరువోసి యా♦శ్రమమునందుఁ । బ్రేమతోఁ బెంపవంధ్యపుం ♦ వృక్షమునకు
వగచువిధమున నాత్మసం♦భవవిహీనుఁ । డైననాకేలవగవవు ♦ హావిధాత॥ ౨౦

అంతిమంబునమ్మదీర్పని ♦ యట్టిచింత । నోర్వఁగాఁజాలకున్నాఁడ ♦ నోమహాత్మ
జలకమొదవక గొలుసుచేఁ ♦ గలుఁగుమర్మ । భేదముగు బాధకోర్వని ♦ ద్విపమువోలె॥ ౨౧

తండ్రి ! నాచింతదీర్పఁగాఁ ♦ దగుదువీవె । యెందునిక్ష్వాకుకులులకు ♦ నందరాని
యర్థములయందుఁ దచ్ఛిద్ధి ♦ యార్యవినుత । నీయధీనంబెయగునుగా ♦ నిర్మలాత్మ॥ ౨౨

పృథ్వీపతి యివ్విధంబున ♦ విన్నవింప । మౌనిచంద్రుఁడు నేత్రప♦ద్మములు మోడ్చి
క్షణముధ్యానస్థితుండయి ♦ కదలకుండె । మత్స్యములునిద్రవోయిన ♦ మడుఁగుమాడ్కి॥ ౨౩

అట్లుప్రణిధానమునఁజూచి ♦ యమ్మహర్షి । సంతతిస్తంభకారణ ♦ మంతఁ దలిసి
భవ్యమహిమ విభూతిసం♦భరితుఁడతఁడు । భూపతికి నివ్విధంబున ♦ బోధపఱిచె॥ ౨౪

ప్రథమః సర్గః

పురా శక్రముపస్థాయ । తవోర్వీం ప్రతి యాస్యతః
ఆసీత్కల్పతరుచ్ఛాయా । మాశ్రితా సురభిః పథి॥

ధర్మలోపభయాద్రాజ్ఞీ । మృతుస్నాతామిమాం స్మరన్
ప్రదక్షిణక్రియార్హాయాం । తస్యాం త్వం సాధు నాచరః॥

అవజానాసి మాం యస్మా । దతస్తే న భవిష్యతి
మత్ప్రసూతిమనారాధ్య । ప్రజేతి త్వాం శశాప సా॥

స శాపో న త్వయా రాజన్ । న చ సారథినా శ్రుతః
నదత్యాకాశగంగాయాః । స్రోతస్యుద్దామదిగ్గజే॥

ఈప్సితం తదవజ్ఞానా । ద్విద్ధి సార్గలమాత్మనః
ప్రతిబధ్నాతి హి శ్రేయః । పూజ్యపూజావ్యతిక్రమః॥

హవిషే దీర్ఘసత్రస్య । సా చేదానీం ప్రచేతసః
భుజంగపిహితద్వారం । పాతాళమధితిష్ఠతి॥

సుతాం తదీయాం సురభేః । కృత్వా ప్రతినిధిం శుచిః
ఆరాధయ సపత్నీకః । ప్రీతా కామదుఘా హి సా॥

ఇతి వాదిన ఏవాస్య । హోతురాహుతిసాధనం
అనింద్యా నందినీ నామ । ధేనురావవృతే వనాత్॥

[illegible]యమాభుగ్నం । పల్లవస్నిగ్ధపాటలా
బిభ్రతీ శ్వేతరోమాంకం । సంధ్యేవ శశినం నవం॥

భువం కోష్ణేన కుండోధ్నీ । మేధ్యేనావభృథాదపి
ప్రస్రవేణాభివర్షంతీ । వత్సాలోకప్రవర్తినా॥

రజఃకణైః ఖురోద్ధూతైః । స్పృశద్భిర్గాత్రమంతికాత్
[illegible]జాం శుద్ధి । మాదధానా మహీక్షితః॥

తాం పుణ్య[illegible]స్తపోనిధిః
యాజ్యమాశంసితావంధ్య । ప్రార్థనం పునరబ్రవీత్॥

అదూరవర్తినీం సిద్ధిం । రాజన్విగణయాత్మనః
ఉపస్థితేయం కల్యాణీ । నామ్ని కీర్తిత ఏవ యత్॥

మున్నొకప్పుడు నీవు ప్ర♦మోదమతిని । సురపతినిగొల్చియుర్వికి ♦ మరలుతఱిని।
గల్పకమునీడదారిలోఁ ♦ గామధేను । వెంతయును శాంతితోడ వి♦శ్రాంతినుండె॥ ౨౫

నీబుతుస్నాతయౌరాణి ♦ నీవుదలఁచి । ధర్మలోపభయంబునఁ ♦ దరలిపచ్చు।
నప్పుడు ప్రదక్షిణక్రియ ♦ కర్హమైన । యాసురభిలెక్కగొనవైతి ♦ వవనిపాల॥ ౨౬

నన్ను నవమానమొనరించి♦నావు గాన । నోరి ! నాబిడ్డనర్చింప ♦ కుండనీకు।
సంతుగల్గనుపోయంచు ♦ శాపమిచ్చెఁ । గోపభరమున నగ్గోవు ♦ భూపతిలక॥ ౨౭

తనప్రవాహములోన ను♦ద్దామగరిమ । దిగ్గజంబులు క్రీడింప ♦ దివిజగంగ।
మోఁగియుచుండెనుగాన నా ♦ మోఁగితలోన । నీకు సారథి కడి చెవి♦ శోకదయ్యె॥ ౨౮

ఆయవజ్ఞయె నీవాంఛి ♦ తార్థములకు । నడ్డమయ్యెను దెలియుమె ♦ యార్యవర్య।
పూజ్యపూజావ్యతిక్రమం♦బులుసలంపఁ । బ్రబలప్రతిబంధకములు శు♦భములకును॥ ౨౯

ప్రీతిఁబాతాళమందుఁ బ్ర♦చేతసుండు । దీర్ఘసత్రముసల్పుచు ♦ దివ్యసురభి।
పాపికిఁగొంపోయెనదియిప్పు♦డ చటనుండు । భుజగములు ద్వారముల్నయా ♦ శిపాపలుచుండు॥

దానిబిడ్డను బ్రతినిధి♦గాను జేసి । బద్ధకముమాని త్రికరణ ♦ శుద్ధితోడఁ
బూజసల్పుము పత్నితో ♦ భూమిపాల । మెచ్చెనే న్గామితమ్ముల ♦ నిచ్చునదియు॥ ౩౦

ఇట్లుపలుకుచునుండ మ♦నీంద్రమౌళి । యడవియందుండి యేతెంచె ♦ సతిపవిత్ర
యాగనియాహుతిసాధన ♦ మైనయట్టి । నందినీధేను వంద యా♦నందమొంద॥ ౩౧

తొంగలిగురుచాయ నునుమేను ♦ కొమరుమిగుల । నుదుటనలవంకరగనుండి♦పొదలుచుండు
క్షేత్రరోమాంక మెంతయుఁ ♦ జెన్నుమీఱ। రంజిలెను నూత్నశశితోడి ♦ సంజవోలె॥ ౩౨

అంతగుండంత పొదుగుతో ♦ నలరుధేను। వవభృథ జలమ్ములనుమించి ♦ యమలమగుచుఁ
గ్షీరపుంజా వినయంతనె ♦ చేఁపిపాలు । వెచ్చనౌక్షీరధారలఁ ♦ బృథివిఁదడిపె॥ ౩౩

గొరిసెలను బుట్టుదుమ్ముతోఁ ♦ దటిసినృపతి । నంగమును దాఁకి సకలశ♦ర్మాభిషేక
ములజనించెడు శుద్ధిని ♦ గలుగఁజేసె । నప్పసిష్ఠునిపూజార్హ ♦ మైనగోవు॥ ౩౪

కొంచువారికిఁబుణ్యమ్ము ♦ నించునట్టి । ధేనువున్నుజూచి శకునజ్ఞు♦ఁడైనమౌని
యత్ర్యపాసిద్ధిపార్థనల్ ♦ రిత్తవోని । యాజ్యునకు రాజునకు మతి ♦ యనియెనిట్లు॥ ౩౫

దివ్యమంగళమూర్తి యీ ♦ ధేనుపటకుఁ । దడవినంతనె యరుదెంచెఁ ♦ దపన్నతేజ
వినుము [illegible] సాంఛితము నెఱ♦వేఱఁగలదు । [illegible]

ప్రథమః సర్గః

వన్యవృత్తి రిమాంశశ్వ । దాత్మానుగమనేనగాం
విద్యామభ్యసనేనేవ । ప్రసాదయితుమర్హసి॥

ప్రస్థితాయాంప్రతిష్ఠేథాః । స్థితాయాంస్థితిమాచరేః
నిషణ్ణాయాం నిషీదాస్యాం । పీతాంభసిపిబేరపః॥

వధూర్భక్తిమతీచైనా । మర్చితామాతపోవనాత్
ప్రయతాప్రాతరన్వేతు । సాయంప్రత్యుద్వ్రజేదపి॥

ఇత్యాప్రసాదాదస్యాస్త్వం । పరిచర్యాపరోభవ
అవిఘ్నమస్తుతేస్థేయాః । పితేవధురిపుత్రిణాం॥

తథేతిప్రతిజగ్రాహ । ప్రీతిమాన్సపరిగ్రహః
ఆదేశందేశకాలజ్ఞః । శిష్యశ్శాసితురానతః॥

అథప్రదోషేదోషజ్ఞః । సంవేశాయవిశాంపతిం
సూనుఃసూనృతవాక్స్రష్టు । ర్విససర్జోర్జితశ్రియం॥

సత్యామపితపఃసిద్ధౌ । నియమాపేక్షయామునిః
కల్పవిత్కల్పయామాస । వన్యామేవాస్యసంవిధాం॥

నిర్దిష్టాంకులపతినాసపర్ణశాలా । మధ్యాస్యప్రయతపరిగ్రహద్వితీయః
తచ్ఛిష్యాధ్యయననివేదితావసానాం । సంవిష్టఃకుశశయనేనిశాంనినాయ॥

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవిశ్రీకాళిదాసకృతౌ వసిష్ఠాశ్రమాభిగమనోనామ ప్రథమస్సర్గః॥

కందమూలఫలాల నీ ◆ కడుపునించి । యనుదినముదీని విడువక ◆ యనుసరించి
కడఁగియభ్యాసమున విద్యఁ ◆ గాంచునట్లు। గనుముదీనియనుగ్రహం ◆ బనఘ నీవు॥ ౮౮

వెడలినప్పుడుదీనితో ◆ వెడలవలయు । నిలిచినప్పుడుదీనితో ◆ నిలువవలయుఁ
గూరుచుండిననీవును ◆ గూరుచుండి । త్రాగజలమును నీవును ◆ ద్రాగవలయు॥ ౮౯

భక్తి నీదేవి దీని ప్ర◆భాతవేళఁ । బూజసేసితపోవన ◆ భూమిదాఁటి
నంతకును వెంబడించి సా◆యంతనమున । నెదురుకొని తెచ్చుఁగాక పృ◆థ్వీశచంద్ర॥ ౯౦

ఇప్పగిదినీవు నందిని ◆ మెప్పువడయు । వఱకుఁ బరిచర్యలందుఁ ద◆త్పరుఁడవగుము
జయమగునుగాక నీకు నీ ◆ జనకునట్లు । పుత్రవంతుల కగ్రిన◆ బొల్తుగాక॥ ౯౧

అనిన నాదేశకాలజ్ఞుఁ ◆ డైననృపుఁడు । చిత్తమనిభార్యతోఁగూడ ◆ శిరమువంచి
గురువొసంగిన యాజ్ఞలఁ ◆ గూర్మితోడ । స్వీకరించెను లోకసం ◆ ప్రీతికరుఁడు॥ ౯౨

రాత్రిదరిసిననంత నా◆బ్రహ్మసుతుఁడు । దోషవిదుఁడును మఱిసత్య ◆ భాషణుండు
సెలవొసంగెను నిద్రింప ◆ లలితమతికి । సెన్నరానన్నిసిరులను ◆ గన్నపతికి॥ ౯౩

తాఁదపస్సిద్ధుఁడైయుంట ◆ తథ్యమయ్యె । నవ్వసిష్ఠుఁడు రాజేంద్రు ◆ నంతనుండి
ప్రీతినిగాఁజేయుకోర్కెతో ◆ వన్యమైన । తల్పసామగ్రియొదిగించెఁ ◆ గల్పమెఱిఁగి॥ ౯౪

చంపకము.

కులపతియౌ వసిష్ఠముని ◆ కూర్మినిజూపిన పర్ణశాలలో
పలఁ గుశశయ్యపై నృపుఁడు ◆ పత్నియెతోడుగ రాత్రిఁబుచ్చి తాఁ
దెలిసె నిశాంతమందు ముని◆శ్రీమణిశిష్యులు సేయుచుండు సా
సలలితవేదపాఠములు ◆ శ్రావ్యముగాఁ జెవిసోఁకుచుండుటన్॥ ౯౫

గద్య.

ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబాబుచ్చి
వేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి సోమనాథ
నామధేయప్రణీతంబైన యాంధ్రరఘువంశమ్మునందు వసి
ష్ఠాశ్రమాభిగమనమ్మను ప్రథమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

ద్వితీయఃసర్గః

—:o:—

అథప్రజానామధిపః ప్రభాతే । జాయాప్రతిగ్రాహితగంధమాల్యాం
వనాయపీతప్రతిబద్ధవత్సాం । యశోధనో ధేనుమృషేర్ముమోచ॥

తస్యాఃఖురన్యాసపవిత్రపాంసు । మపాంసులానాంధురికీర్తనీయా
మార్గంమనుష్యేశ్వర ధర్మపత్నీ । శ్రుతేరివార్థం స్మృతిరన్వగచ్ఛత్॥

నివర్త్యరాజాదయితాందయాళు । స్తాంసౌరభేయీంసురభిర్యశోభిః
పయోధరీభూతచతుస్సముద్రాం । జుగోపగోరూపధరామివోర్వీం॥

వ్రతాయ తేనానుచరేణధేనో । ర్న్యషేధిశేషో ప్యనుయాయివర్గః
నచాన్యతస్తస్యశరీరరక్షా । స్వవీర్యగుప్తాహిమనోః ప్రసూతిః॥

ఆస్వాదవద్భిఃకబళైస్తృణానాం । కండూయనైర్దంశనివారణైశ్చ
అవ్యాహతైస్స్వైరగతైస్సతస్యాః । సమ్రాట్ సమారాధనతత్పరో భూత్॥

స్థితఃస్థితామచ్చలితఃప్రయాతాం । నిషేదుషీమాసనబంధధీరః
జలాభిలాషీజలమాదదానాం । ఛాయేవతాంభూపతి రన్వగచ్ఛత్॥

సన్యస్తచిహ్నామపి రాజ్యలక్ష్మీం । తేజోవిశేషానుమితాందధానః
ఆసీదనావిష్కృతదానరాజి । రంతర్మదావస్థ ఇవద్విపేంద్రః॥

లతాప్రతానోద్గ్రథితైస్సకేశై । రధిజ్యధన్వావిచచారదావం
రక్షాపదేశాన్మునిహోమధేనో । ర్వన్యాన్వినేష్యన్నివదుష్టసత్త్వాన్॥

విసృష్టపార్శ్వానుచరస్యతస్య । పార్శ్వద్రుమాః పాశభృతాసమస్య
ఉదీరయామాసు రివోన్మదానా । మాలోకశబ్దంవయసాంవిరావైః

శ్రీ

రఘువంశము.

ద్వితీయాశ్వాసము.

గీతములు.

అంతఁ దనపత్ని గంధమా ♦ ల్యాదికములఁ । బూజసేసినముని ధేను ♦ వును విభుండు
వనమువంకకువదలెఁ బ్ర ♦ భాతవేళఁ । బాలుద్రాగినదూడను ♦ బట్టి కట్టి॥ ౧

శ్రుతిననుసరించు స్మృతివోలె ♦ సురభిపుత్రి । యడుగుఁదమ్ములఁబావన ♦ మైనపథము
సతులలోనగ్రగణ్యయై ♦ చన్నయట్టి । యాయశోధను సుకళత్రి ♦ మనుగమించె॥ ౨

సంద్రములునాలుగును దన ♦ చనులుగాఁగ । నవనిగోరూపముధరించె ♦ ననఁగనొప్పు
నావు రక్షింపవెడలె భా ♦ గ్యనుమరల్చి । పరమకరుణాళువైన యా ♦ భవ్యయశుఁడు॥ ౩

అంత వ్రతమతిగోవుతో ♦ నరుగునృపతి । యనుచరులడించి చనెఁ దపో ♦ వనమునందు
యాత్మతేజంబెప్రాపుగా ♦ నలరుచుండు । మనుకులజుఁ డంగరక్షకై ♦ కొను నెవరుల॥ ౪

మంచిపచ్చికదినిపించి ♦ మించుప్రేమ । వాలుదోమలనీఁగలఁ ♦ దోలిదువ్వి
యిచ్చవచ్చినగతి నేగ ♦ నిచ్చిదాని । సేవఁజేయుచునుండెఁ బృ ♦ థ్వీవరుండు॥ ౫

ఎగనేగును నిల్చిన ♦ నెలమినిల్చుఁ । గూరుచుండినఁగుదివడి ♦ కూరుచుండు
జలములనుఁగ్రోలుచుండఁగా ♦ జలముఁగ్రోలు । ఛాయవలె దానివెంబడి ♦ సంచరించు॥ ౬

దానరేఖలు వెలుపలఁ ♦ దాల్పకుండ । లోనమదమునఁబొదలెడు ♦ నేనుఁగట్లు
చిహ్నవర్జితరాజ్యల ♦ క్ష్మీనిధరించి । మించుతేజాన నృపుఁ డను ♦ మేయుఁడయ్యె॥ ౭

తీఁగెపోఁగులఁ గేశముల్ ♦ తీర్చికట్టి । యెక్కిడినచాపమును ధరి ♦ యించిచేతఁ
దానుదిరిగెను మునిగోవుఁ ♦ గాచుమిషను । గ్రూరమృగములకునుశిక్షఁ ♦ గూర్చసల్లు ౮

అనుచరులవీడి యడవిలో ♦ నరుగునతని । వరుణసదృశునినిరుగడ ♦ వల్లుతరులు
శకునములు లేచిచేసెడు ♦ కలరవముల ♦ జయజయనినాదములుసల్పు ♦ పగిదిఁదోఁచె॥ ౯

మరుత్ప్రయుక్తాశ్చమరుత్సఖాభం । తమర్చ్యమారాదభివర్తమానం
అవాకిరన్బాలలతాః ప్రసూనై । రాచారలాజైరివపౌరకన్యాః॥ ౧౦

ధనుర్భృతోఽప్యస్యదయార్ద్రభావ । మాఖ్యాతమంతఃకరణైర్విశంకైః
విలోకయన్త్యోవపురాపురక్ష్ణాం । ప్రకామవిస్తారఫలం హరిణ్యః॥ ౧౧

సకీచకైర్మారుతపూర్ణరంధ్రైః । కూజద్భిరాపాదితవంశకృత్యం
శుశ్రావకుంజేషుయశఃస్వముచ్చై । రుద్గీయమానంవనదేవతాభిః॥ ౧౨

పృక్తస్తుషారైర్గిరినిర్ఝరాణా । మనోకహాకంపితపుష్పగంధీ
తమాతపక్లాంతమనాతపత్ర । మాచారపూతంపవనః సిషేవే॥ ౧౩

శశామవృష్ట్యాపివినాదవాగ్ని । రాసీద్విశేషాఫలపుష్పవృద్ధిః
ఊనంనసత్త్వేష్వధికోబబాధే । తస్మిన్వనంగోప్తరిగాహమానే॥ ౧౪

సంచారపూతానిదిగంతరాణి । కృత్వాదినాంతేనిలయాయగంతుం
ప్రచక్రమేపల్లవరాగతామ్రా । ప్రభాపతంగస్యమునేశ్చధేనుః॥ ౧౫

తాందేవతాపిత్రతిథిక్రియార్థా । మన్వగ్యయౌమధ్యమలోకపాలః
బభౌచసాతేనసతాంమతేన । శ్రద్ధేవసాక్షాద్విధినోపపన్నా॥ ౧౬

సపల్వలోత్తీర్ణవరాహయూథా । న్యావాసవృక్షోన్ముఖబర్హిణాని
యయౌమృగాధ్యాసితశాద్వలాని । శ్యామాయమానాని వనానిపశ్యన్॥ ౧౭

ఆపీనభారోద్వహనప్రయత్నా । ద్గృష్టిర్గురుత్వాద్వపుషోనరేంద్రః
ఉభావలంచక్రతురంచితాభ్యాం । తపోవనావృత్తి పథంగతాభ్యాం॥ ౧౮

వసిష్ఠధేనోరనుయాయినంత । మావర్తమానం వనితావనాంతాత్
పపౌనిమేషాలసపక్ష్మపంక్తి । రుపోషితాభ్యామివలోచనాభ్యాం॥ ౧౯

పురస్కృతావర్త్మనిపార్థివేన । ప్రత్యుద్గతాపార్థివధర్మపత్న్యా
తదంతరేసావిరరాజధేను । ర్దినక్షపామధ్యగతేవసంధ్యా॥ ౨౦

ప్రదక్షిణీకృత్యపయస్వినీంతాం । సుదక్షిణాసాక్షతపాత్రహస్తా
ప్రణమ్యచానర్చవిశాలమస్యాః । శృంగాంతరంద్వారమివార్థసిద్ధేః॥ ౨౧

వత్సోత్సుకాపిస్తిమితాసపర్యాం । ప్రత్యగ్రహీత్సేతిననందతుస్తౌ
భక్త్యోపపన్నేషుహితద్విధానాం । ప్రసాదచిహ్నానిపురఃఫలాని॥ ౨౨

అగ్నితేజంబుతోఁ బోల్చు ♦ నానృపాలు । కెలనగాలిని జిన్నతీఁ ♦ గెలనువీడి
రాలుపూలెన్న నిజ్జన ♦ పాలుమీఁద । బాలికలుపురిఁజల్లు పే ♦ లాలఁబోలె ॥ ౧౦

చేతధనువున్నఁ గరుణార్ద్ర ♦ చిత్తుఁడంచు । నంతరాత్మ నెఱింగింప ♦ నానృపేంద్రుఁ
జూచె నిశ్శంకతో హరి ♦ ణీచయంబు । వెడఁదకన్నులు సఫలతఁ ♦ బడయునట్లు ॥ ౧౧

వెదురులంగలరంధ్రాళి ♦ వీచుగాలి । వేణుమధురనినాదమై ♦ వేడ్క గొలుప
దానికనువుగ వనదేవ ♦ తాచయంబు । తనయశముఁ గుంజములఁ బాడ ♦ వినెనతండు ॥ ౧౨

అతఁ డాచారపూతుఁడై ♦ యాతపత్ర । మును ధరింపమి నెండ చేఁ ♦ దనువువాడ
గిరిఝరతుషారచయముతోఁ ♦ బరులఁగల్గు । నలరుగంధముతో గాలి ♦ సలిపె సేవ ॥ ౧౩

పాలకుఁడతండు వనములోఁ ♦ గాలుపెట్ట । జల్లులేకయె దావాగ్ని ♦ చల్లనయ్యె
వృక్షములఁ బుష్పఫలములు ♦ వృద్ధినయ్యె । నధికసత్త్వాళిబాధ దీ ♦ నాళికుడిగె ॥ ౧౪

అమలసంచారములను దిఁ ♦ గంతములను । నెంపయొనుసిద్ధిపటిమి ♦ నాంతమందుఁ
బలిరుకెంజాయతోడను ♦ ధనువులలర । నిసుఁడు గోవును మఱ్ఱిరి ♦ యింటిపంక్తి ॥ ౧౫

పిత్రతిథిదేవతార్చన ♦ విధులయందు । నిఖిలగుణుఁ డానందిని ♦ నృపవరేణ్యుఁ
డనుగమింపంగ నతనితో ♦ నలరుగోవు । ధర్మవిధితోడి శ్రద్ధనాఁ ♦ దనరుచుండె ॥ ౧౬

అడుగు నెల్లవు వనవరా ♦ హములదానిఁ । దమతరులఁ జేరఁ జను మయూ ♦ రములదాని
లేళ్ళఁ బచ్చికయొప్పుబ ♦ యళ్ళదాని । శ్యామలవనమ్ముఁ జూచుచుఁ ♦ జనియె రేఁడు ॥ ౧౭

లేఁతప్రాయము నొక్కటే ♦ యీఁతగల్గి । పొదుగుభారము నోర్వక ♦ పొదలునావు
ఎలిసినశరీర మొప్పెడు ♦ పార్థివుండు । మార్గము నలంకరించిరి ♦ మరలి సుగతి ॥ ౧౮

మునివసిష్ఠుని గోవుతో ♦ ననుసరించి । వనమునందుండి మరలిన ♦ భర్త నపుడు
ఱెప్పవేయక పతిభక్తి ♦ నొప్పుమీఱఁ । గాంచెఁ దత్పత్ని కన్నుల ♦ కఱవుదీఱ ॥ ౧౯

వెనుక నారాజశేఖరుఁ ♦ డనుగమింప । రాజ్ఞి ముందు నెదుర్కొని ♦ రాఁగ నడుమఁ
బగటికిని రాత్రికిని మధ్యఁ ♦ బరఁగుచుండు । సంధ్యకైవడిఁ జెలువొందె ♦ సౌరభేయి ॥ ౨౦

గోవుచుట్టు ప్రదక్షిణఁ ♦ గూర్మిఁ దిరిగి । పాణితలమున నక్షత ♦ పాత్రిఁ దాల్చి
యర్థసిద్ధిమహాద్వార ♦ మనఁగనొప్పు । శృంగమధ్యంబుఁ బూజించెఁ ♦ జేరి మ్రొక్కి ॥ ౨౧

వత్సమును జూచుకుతుకమ్ము ♦ ప్రబలమైన । శాంతితోఁ బూజఁ గొనెనని ♦ సంతసిల్లి
రక్తులందు మహాత్ములు ♦ ప్రకటపఱచు । నెమ్మి సూచించు ఫలము స ♦ న్నిహితమంచు ॥ ౨౨

గురోః సదారస్య నిపీడ్య పాదౌ । సమాప్య సాంధ్యం చ విధిం దిలీపః
దోహావసానే పున రేవ దోగ్ధ్రీం । భేజే భుజోచ్ఛిన్న రిపుర్నిషణ్ణాం॥ ౨౩

తామంతికన్యస్త బలిప్రదీపా । మన్వాస్య గోప్తా గృహిణీసహాయః
క్రమేణ సుప్తామను సంవివేశ । సుప్తోత్థితాం ప్రాతరనూదతిష్ఠత్॥ ౨౪

ఇత్థం వ్రతం ధారయతః ప్రజార్థం । సమం మహిష్యా మహనీయకీర్తేః
సప్త వ్యతీయుస్త్రిగుణాని తస్య । దినాని దీనోద్ధరణోచితస్య॥ ౨౫

అన్యేద్యురాత్మానుచరస్య భావం । జిజ్ఞాసమానా మునిహోమధేనుః
గంగాప్రపాతాంతనిరూఢపుష్పం । గౌరీగురోర్గహ్వరమావివేశ॥ ౨౬

సా దుష్ప్రధర్షా మనసాపి హింస్రై । రిత్యద్రిశోభాప్రహితేక్షణేన
అలక్షితాభ్యుత్పతనో నృపేణ । ప్రసహ్య సింహః కిల తాం చకర్ష॥ ౨౭

తదీయమాక్రందితమార్తసాధో । ర్గుహానిబద్ధప్రతిశబ్దదీర్ఘం
రశ్మిష్వివాదాయ నగేంద్రసక్తాం । నివర్తయామాస నృపస్య దృష్టిం॥ ౨౮

స పాటలాయాం గవి తస్థివాంసం । ధనుర్ధరః కేసరిణం దదర్శ
అధిత్యకాయామివ ధాతుమయ్యాం । లోధ్రద్రుమం సానుమతః ప్రఫుల్లం॥ ౨౯

తతో మృగేంద్రస్య మృగేంద్రగామీ । వధాయ వధ్యస్య శరం శరణ్యః
జాతాభిషంగో నృపతిర్నిషంగా । దుద్ధర్తుమైచ్ఛత్ప్రసభోద్ధృతారిః॥ 30

వామేతరస్తస్య కరః ప్రహర్తు । ర్నఖప్రభాభూషితకంకపత్రే
సక్తాంగులిః సాయకపుంఖ ఏవ । చిత్రార్పితారంభ ఇవావతస్థే॥ 3౧

బాహుప్రతిష్టంభవివృద్ధమన్యు । రభ్యర్ణమాగస్కృతమస్పృశద్భిః
రాజా స్వతేజోభిరదహ్యతాంత । ర్భోగీవ మంత్రౌషధిరుద్ధవీర్యః॥ 3౨

తమార్యగృహ్యం నిగృహీతధేను । ర్మనుష్యవాచా మనువంశకేతుం
విస్మాపయ న్విస్మితమాత్మవృత్తౌ । సింహోరుసత్త్వం నిజగాద సింహః॥ 33

అలం మహీపాల తవ శ్రమేణ । ప్రయుక్తమప్యస్త్రమితో వృథా స్యాత్
న పాదపోన్మూలనశక్తి రంహః । శిలోచ్చయే మూర్ఛతి మారుతస్య॥ 3౪

కైలాసగౌరం వృషమారురుక్షోః । పాదార్పణానుగ్రహపూతపృష్ఠం
అవేహి మాం కింకరమష్టమూర్తేః । కుంభోదరం నామ నికుంభతుల్యం॥ 3౫

గురువునకు గురుపత్నికిఁ ♦ గూర్మిమ్రొక్కి । సాంధ్యవిధిఁదీర్చి భుజజిత♦శత్రుఁడంత
క్షీరములనిచ్చి తిన్నగాఁ ♦ గూరుచున్న । ధేనువునుగొల్వవచ్చెఁ బృ♦థ్వీధవుండు॥ ౨౩

దీపమును మేఁతవెట్టి నం♦దినికిముందు । రాణితోఁగూడఁగూర్చుండి ♦ రక్షకుండు
క్రమముగానది నిద్రింపఁ ♦ గనులుమూసి । రేపకడనదిలేచిన ♦ నృపుఁడులేచె॥ ౨౪

ధన్యతరకీర్తిఁదీనసం ♦ త్రాణమూర్తి । పార్థివేంద్రుండు సంతతిఁ ♦ బడయనెంచి
రాణితోనివ్విధంబున ♦ వ్రతమొనర్ప । దినములిరువదియొక్కటి ♦ చనియెనంత॥ ౨౫

మఱుదినమ్మున నృపచంద్రు♦మనము నరయ । కాంక్షఁ జేరెనుగోవు గం♦గాప్రపాత
పరిసరప్రాంతజనితశా♦ద్వలముచేత । సుందరంబగు హిమగిరి ♦ కందరంబు॥ ౨౬

క్రూరమృగతతులీగోవుఁ ♦ జేరఁదలఁచి । బ్రిదుకునేయని శైలప్ర♦భావములను
దృష్టిపఱపిననరపతి ♦ యెఱుఁగకుండ । నొక్కసింహంబు దానిపై ♦ కుఱికిపట్టె॥ ౨౭

గుహలుమార్మ్రోయునట్లుగా ♦ గోవుసేయు । దీర్ఘమాక్రందనధ్వని ♦ దీనబంధుఁ
డైన యాతనిగిరిసక్త ♦ మైనదృష్టి । లాగివైచెను త్రాటిచే ♦ లాగినట్లు॥ ౨౮

ధాతుమయమయియొప్పు నె♦త్తమ్ముమీఁదఁ । బూచి పొలుపొందులొధ్రంపు♦భూజమట్లు
క్రొంజిగురుచాయగల్గిన ♦ గోవుమీఁద । నున్నమృగనాథుఁగనియె నా♦యోధుఁడపుడు॥

సింహగమనుండు నరపాల♦సింహుఁ డార్త । రక్షణచణుండు శౌర్యవి♦చక్షణుండు
పరిభవముడింప వధ్యమౌ ♦ హరినిదున్మింపఁ । దీప్రశరమును బొదినుండి ♦ తీయఁదొడఁగె॥

గోళ్ళుగరులకుఁ గ్రొంజిగిఁ ♦ గొల్పుచుండ । వ్రేళ్ళు శరపుంఖమునఁజిక్కి ♦ వ్రేలకుండఁ
జిత్తరువునందువలె నిల్చెఁ ♦ జిత్రఘణితి । క్షణములోఁగొట్టనున్న ద♦క్షిణకరంబు॥ ౩౧

బద్ధభుజుఁడౌట నారాజు ♦ క్రుద్ధుఁడగుచు । సిద్ధమంత్రౌషధంబుల ♦ రుద్ధవీర్య
మైన యహివలెమండె లో♦లోననప్పు । డట్లుడాసిన యపరా[illegible]♦ నంటఁగామి॥ ౩౨

కేసరిబలుండు మనువంశ♦కేతు విట్టు । లాత్మచరితకు వెఱగంద ♦ నతనిఁజూచి
యావుఁ బట్టినహర్యక్షు ♦ మంతకంటె । నచ్చెరువుగూర్చు మనుజవా♦క్యములననియె॥

చాలుఁ జాలును భూపాల ♦ శ్రమమదేల । బాణమేసిన నదియును ♦ భగ్నమగును
దరులఁ బెకలించునేకాని ♦ గిరులఁగూల్పఁ । జాలునే గాలి యెంతటి ♦ శక్తియున్న॥ ౩౪

వెండిమలవలె వెల్లనౌ ♦ వృషభమెక్కి నపుడు నాపృష్ఠమందు నా ♦ యష్టమూర్తి
పాదములమెట్టి నన్నుఁ బా♦వనముసేయుఁ । గూర్మిఁగుంభోదరుండ ని♦కుంభసఖుఁడ॥

అముంపురః పశ్యసిదేవదారుం । పుత్రీకృతోసౌ వృషభధ్వజేన
యోహేమకుంభస్తననిఃసృతానాం । స్కందస్యమాతుః పయసాంరసజ్ఞః॥ ౩౬

కండూయమానేన కటంకదాచి । ద్వన్యద్విపేనోన్మథితాత్వగస్య
అథైనమద్రేస్తనయాశుశోచ । సేనాన్యమాలీఢమివాసురాస్త్రైః॥ ౩౭

తదాప్రభృత్యేవవనద్విపానాం । త్రాసార్థమస్మిన్నహమద్రికుక్షౌ
వ్యాపారితః శూలభృతావిధాయ । సింహత్వమంకాగతసత్త్వవృత్తి॥ ౩౮

తస్యాలమేషాక్షుధితస్యతృప్త్యై । ప్రదిష్టకాలాపరమేశ్వరేణ
ఉపస్థితాశోణితపారణామే । సురద్విషశ్చాంద్రమసీసుధేవ॥ ౩౯

సత్వంనివర్తస్వ విహాయలజ్జాం । గురోర్భవాన్దర్శితశిష్యభక్తిః
శస్త్రేణరక్ష్యం యదశక్యరక్షం । నతద్యశః శస్త్రభృతాంక్షిణోతి॥ ౪౦

ఇతిప్రగల్భంపురుషాధిరాజో । మృగాధిరాజస్యవచోనిశమ్య
ప్రత్యాహతాస్త్రోగిరిశప్రభావా । దాత్మన్యవజ్ఞాంశిథిలీచకార॥ ౪౧

ప్రత్యబ్రవీచ్చైన మిషుప్రయోగే । తత్పూర్వభంగేవితథప్రయత్నః
జడీకృతస్త్ర్యంబక వీక్షితేన । వజ్రంముముక్షన్నివవజ్రపాణిః॥ ౪౨

సంరుద్ధచేష్టస్యమృగేంద్రకామం । హాస్యంవచస్తద్యదహంవివక్షుః
అంతర్గతంప్రాణభృతాంహివేద । సర్వంభవాన్భావమతోభిధాస్యే॥ ౪౩

మాన్యఃసమేస్థావరజంగమానాం । సర్గస్థితిప్రత్యవహారహేతుః
గురోరపీదంధనమాహితాగ్నే । ర్నశ్యత్పురస్తాదనుపేక్షణీయం॥ ౪౪

సత్వంమదీయేన శరీరవృత్తిం । దేహేననిర్వర్తయితుంప్రసీద
దినావసానోత్సుకబాలవత్సా । విసృజ్యతాంధేనురియంమహర్షేః॥ ౪౫

అథాంధకారంగిరిగహ్వరాణాం । దంష్ట్రామయూఖైః శకలానికుర్వన్
భూయఃసభూతేశ్వరపార్శ్వవర్తీ । కించిద్విహస్యార్థపతింబభాషే॥ ౪౬

ఏకాతపత్రంజగతః ప్రభుత్వం । నవంవయఃకాంతమిదంవపుశ్చ
అల్పస్యహేతోర్బహుహాతుమిచ్ఛన్ । విచారమూఢః ప్రతిభాసిమేత్వం॥ ౪౭

భూతానుకంపాతవచేదియంగౌ । రేకాభవేత్స్వస్తిమతీత్వదంతే
జీవన్పునఃశశ్వదుపప్లవేభ్యః । ప్రజాఃప్రజానాథ పితేవపాసి॥ ౪౮

అదిగో యాదేవదారువు ◆ నావృషాంకుఁ । డాత్మపుత్త్రునిలీలఁ దా ◆ నరయుచుండు
వినుకుమారునితల్లిదౌ ◆ కనకకుంభ । కుచపయోధారరుచిఁ గాంచి ◆ కొమరుమిగులు॥

వనగజంబొండు తీఁటవో◆వఁగను దీనిఁ । జెక్కులను బెట్టిరాయఁగాఁ ◆ జెక్కులెత్తె
ననురశరముల సేనాని ◆ కయిన గాయ । ములకుఁ బొక్కినయట్టులు ◆ పొక్కు గారి॥ ౩౮

అది మొదలు నాకు శూలి సిం◆హత్వమిచ్చి । యంకగతసత్వములఁదిన ◆ నాజ్ఞయొసఁగి
కాననంబునఁ దిరిగెడు ◆ కరులకెల్లఁ । దా్రసమిడనుంచె నీ గుహాం◆తరమునందు॥ ౩౯

ఈశ్వరునిచేత నిర్వాధి ◆ నిష్పడొందవె ! క్షుధితుఁడైనట్టి నాతృప్తి ◆ కొఱకుఁగాను
రక్తమయభోజనం బిది ◆ రాహువునకుఁ । జంద్రసుధవోలె నిది చాలు ◆ సార్వభౌమ॥

వీడిలజ్జను దీనిని ◆ విడిచి నీవు । శిష్యభక్తిని గురుని ద◆ర్శింపఁ బొమ్ము
శస్త్రముల రక్ష్యరక్ష య◆శక్యమేని । కలదె యపకీర్తి శస్త్రధా◆రులకు జగతి॥ ౪౦

ప్రౌఢముగనిట్లు మృగరాజు ◆ పల్కుటయును । రాజు వినఁగానె తనయస్త్ర◆రాజమునకు
భవునిచేఁ గల్గినట్టియా ◆ భంగపాటు । వలనఁ బొడమిన యాచింత ◆ తొలఁగెఁ గొంత॥ ౪౧

వజ్రమును వైవ నుండఁగా ◆ ఫాలనేత్రు । వాడిచూపుల జడుఁడైన ◆ వజ్రివోలె
నెన్నఁడు శరప్రయోగమం◆దింతవుఁడదు । భంగమెఱుఁగని యాఱేఁడు ◆ పలికెనిట్లు॥ ౪౨

కట్టుపడినట్టి నాదువా◆క్యమ్ము నీకు । నో మృగేంద్రమ పరిహాస ◆ యోగ్యమైనఁ
బ్రాణులమనంబులందుండు ◆ భావములను । దెలియువాఁడవుగావునఁ ◆ బలుకువాఁడ॥ ౪౩

జంగమస్థావరమ్ముల ◆ జననభరణ ! నాశకారణునకు వంద◆నంబొనర్తు
నాహితాగ్నియు గురువగు ◆ నతనిధనము । నాశమగుటోర్వ నీలీల ◆ నాదుప్రోలు॥ ౪౪

ఆఁకలినిదీర్చుకొనుము నా◆యంగమునను । సంజఁదల్లిని జూచెడు ◆ సంభ్రమమున
నుండు దూడకు సంతోష ◆ మొదవునట్లు । విడువుము ఋషీంద్రు ధేనువు◆వేఁడికొనెద॥

అనిన గిరిగహ్వరంబుల ◆ యంధకార । మంతయును గోరపన్నుల ◆ కాంతిఁదొలఁగఁ
జిన్నినగవును నవ్వి వీ◆క్షించి నృపునిఁ । బలికెఁ దానిట్టు లీశ్వర ◆ పార్శ్వవర్తి॥ ౪౫

అవనికిని నీప్రభుత్వ మే◆కాతపత్రి । మంగమో కాంతిమంతము ◆ యౌవనంబు
నందుచున్నాఁడ విడిరొల్ల ◆ నల్పమునకు । వీడు నీవెన్న మతిలేని◆వాఁడు ఱేఁడ॥ ౪౬

దయదలఁచితేని నీకు నం◆తఁబుగలిగి । ధేనువొక్కటి సేమంబుఁ ◆ బూనఁగలదు
నీవు గలిగిన నరపాల ◆ నిఖిలజనుల । యాపదలువాపి తండ్రిగా ◆ నరయఁగలవు॥ ౪౭

అథైకధేనోరపరాధచండా । ద్గురోః కృశానుప్రతిమాద్బిభేషి
శక్యోఽస్యమన్యుర్భవతా వినేతుం । గాః కోటిశః స్పర్శయతా ఘటోధ్నీః॥ ౪౯

తద్రక్ష కల్యాణపరంపరాణాం । భోక్తారమూర్జస్వలమాత్మదేహం
మహీతలస్పర్శనమాత్రభిన్న । మృద్ధం హి రాజ్యం పదమైంద్రమాహుః॥ ౫౦

ఏతావదుక్త్వా విరతే మృగేంద్రే । ప్రతిస్వనేనాస్య గుహాగతేన
శిలోచ్చయోఽపి క్షితిపాలముచ్చైః । ప్రీత్యా తమేవార్థమభాషతేవ॥ ౫౧

నిశమ్య దేవానుచరస్య వాచం । మనుష్యదేవః పునరప్యువాచ
ధేన్వా తదధ్యాసితకాతరాక్ష్యా । నిరీక్ష్యమాణః సుతరాం దయాళుః॥ ౫౨

క్షతాత్కిల త్రాయత ఇత్యుదగ్రః । క్షత్రస్య శబ్దో భువనేషు రూఢః
రాజ్యేన కిం తద్విపరీతవృత్తేః । ప్రాణైరుపక్రోశమలీమసైర్వా॥ ౫౩

కథం ను శక్యోఽనునయో మహర్షే । ర్విశ్రాణనాచ్చాన్యపయస్వినీనాం
ఇమామనూనాం సురభేరవేహి । రుద్రౌజసా తు ప్రహృతం త్వయాస్యాం॥ ౫౪

సేయం స్వదేహార్పణనిష్క్రయేణ । న్యాయ్యా మయా మోచయితుం భవత్తః
న పారణా స్యాద్విహతా తవైవం । భవేదలుప్తశ్చ మునేః క్రియార్థః॥ ౫౫

భవానపీదం పరవానవైతి । మహాన్హి యత్నస్తవ దేవదారౌ
స్థాతుం నియోక్తుర్నహి శక్యమగ్రే । వినాశ్య రక్ష్యం స్వయమక్షతేన॥ ౫౬

కిమప్యహింస్యస్తవ చేన్మతోఽహం । యశఃశరీరే భవ మే దయాళుః
ఏకాంతవిధ్వంసిషు మద్విధానాం । పిండేష్వనాస్థా ఖలు భౌతికేషు॥ ౫౭

సంబంధమాభాషణపూర్వమాహు । ర్వృత్తః స నౌ సంగతయోర్వనాంతే
తద్భూతనాథానుగ నార్హసి త్వం । సంబంధినో మే ప్రణయం విహంతుం॥ ౫౮

తథేతి గాముక్తవతే దిలీపః । సద్యః ప్రతిష్టంభవిముక్తబాహుః
స న్యస్తశస్త్రో హరయే స్వదేహ । ముపానయత్పిండమివామిషస్య॥ ౫౯

తస్మిన్క్షణే పాలయితుః ప్రజానా । ముత్పశ్యతః సింహనిపాతముగ్రం
అవాఙ్ముఖస్యోపరి పుష్పవృష్టిః । పపాత విద్యాధరహస్తముక్తా॥ ౬౦

ఉత్తిష్ఠ వత్సేత్యమృతాయమానం । వచో నిశమ్యోత్థితముత్థితః సన్
దదర్శ రాజా జననీమివ స్వాం । గామగ్రతః ప్రస్రవిణీం న సింహం॥ ౬౧

ధేనువొక్కటి; గురువొ కృ♦శానుమూర్తి । దండియపరాధమనినీవు ♦ తలఁకఁబోకు
కోపమునుబాప నీవీటఁ ♦ గోట్లకొలఁది । మొదవులుండవె కుండంత♦పాదుగుగలవి॥ ౪౯

అమల సౌఖ్యపరంపర ♦ లనుభవింప । బలముగలనీదు తనువుఁ గా♦పాడికొనుము
ప్రబలురాజ్యంబు దేవేంద్ర ♦ పదవిగాదె । యొక్క భూస్పర్శమున భేద♦ముండుఁగాని॥ ౫౦

అని మృగేంద్రుఁడు విరమింప ♦ నాసగేంద్రుఁ । డెంతయును దానియర్థమీ ♦ పృథ్వీపతికిఁ
దనగుహలఁగల్గు నా ప్రతి ♦ ధ్వనులచేతఁ । గంఠమెత్తి వచించిన ♦ కరణిఁదోఁచె॥ ౫౧

అంతయును విని యాధరా♦కాంతుఁడంత । ఘోరసింహంబుచేఁబడ్డ ♦ గోవుభీతిఁ
బఱపు దైన్యంపుఁజూపులఁ ♦ గరఁగిపోయి । మానసంబున నిట్టులు ♦ మాఱువలికె॥ ౫౨

నాశమందుండి కాచునఁ ♦ ఖ్యాతమైన । యర్థ మాక్షత్రపథమున ♦ నమరియుండ
దానికి విరోధవృత్తిచే ♦ నైనయట్టి । రాజ్యమేల నికృష్టమా ♦ ప్రాణమేల॥ ౫౩

అన్యగోవుల మానీంద్రు ♦ ననునయింప । శక్యమా! యీపయస్విని ♦ స్వర్గధేను
వసు సురభితోడఁ దులఁదూగు ♦ హరుని మహిమఁ । గొట్టితివిగాని పరులకు ♦ముట్టనగునె॥

కాన నాకాయమనియెడు ♦ క్రయ మొసంగి । దీని నీయుండి కొనుట న్యా♦యానుమతము
దీనిచే నీదుపారణ ♦ హానికాని । మౌనికార్యార్థలోపమ్ము ♦ కాని కాదు॥ ౫౫

భూరియత్నమ్ముచే దేవ ♦ దారువరయు । నీవు పరతంత్రుఁడగుట న♦న్నెఱుఁగఁగలవు
స్వామిముందట నిల్వంగ ♦ శక్తుఁడగునె । రక్ష్యము నశింపఁజూచు ని♦రక్షితుండు॥ ౫౬

నన్ను హింసింపరాదని ♦ యెన్నెదేని । కరుణచూపుము నాయశః ♦ కాయమందు
భౌతికానిత్యపిండ సం♦జాతమందు । వాంఛగల్గునె నాబోటి ♦ వారికెందు॥ ౫౭

ధాత్రి సంభాషణంబున ♦ మైత్రిగల్గు । నంద్రు మనకది గల్గె వ♦నాంతరమున
దివ్యసఖుఁడవు నాకోర్కి ♦ దీర్పకుంట । యర్హమే స్వామి భూతనా♦థానుగామి॥ ౫౮

అనిననౌఁగాకయని సింహ ♦ మావునదలెఁ । దద్దిలీపుని బాహుబం♦ధమ్ము వీడె
నతఁడు శస్త్రంబుపడవైచి ♦ హరికిముందుఁ । బెట్టె దేహమ్ము మాంసంపుఁ♦బిండమట్లు॥ ౫౯

ధరణిఁజూచుచుఁగూర్చుండె ♦ ధారుణీంద్రుఁ । డుగ్రసింహంబు దనమీఁది♦కుఱుకునంచు
నప్పు డవనతముఖుఁడగు ♦ నతనిమీఁదఁ । గురిసె విద్యాధరులచేతి ♦ కుసుమవృష్టి॥ ౬౦

వత్స లెమ్మను నమృతంపు ♦ వచనమొండు । వినఁబడిన లేచి నరపతి ♦ వేడ్కఁజూడఁ
దనయెదుటఁ బాలఁజేపుచు ♦ జననివోలె । ధేనువుండెను సింహం బ♦దృశ్యమయ్యె॥ ౬౧

తంవిస్మితం ధేనురువాచ సాధో । మాయాం మయోద్భావ్య పరీక్షితోఽసి
ఋషిప్రభావాన్మయి నాంతకోఽపి । ప్రభుః ప్రహర్తుం కిముతాన్యహింస్రాః॥ ౬౨

భక్త్యా గురౌ మయ్యనుకంపయా చ । ప్రీతాస్మి తే పుత్ర వరం వృణీష్వ
న కేవలానాం పయసాం ప్రసూతి । మవేహి మాం కామదుఘాం ప్రసన్నాం॥ ౬౩

తతః సమానీయ స మానితార్థీ । హస్తౌ స్వహస్తార్జితవీరశబ్దః
వంశస్య కర్తారమనంతకీర్తిం । సుదక్షిణాయాం తనయం యయాచే॥ ౬౪

సంతానకామాయ తథేతి కామం । రాజ్ఞే ప్రతిశ్రుత్య పయస్వినీ సా
దుగ్ధ్వా పయః పత్రపుటే మదీయం । పుత్రోపభుంక్ష్వేతి తమాదిదేశ॥ ౬౫

వత్సస్య హోమార్థవిధేశ్చ శేషు । మృషేరనుజ్ఞామధిగమ్య మాతః
ఔధస్యమిచ్ఛామి తవోపభోక్తుం । షష్ఠాంశముర్వ్యా ఇవ రక్షితాయాః॥ ౬౬

ఇత్థం క్షితీశేన వసిష్ఠధేను । ర్విజ్ఞాపితా ప్రీతతరా బభూవ
తదన్వితా హైమవతాచ్చ కుక్షేః । ప్రత్యాయయావాశ్రమమశ్రమేణ॥ ౬౭

తస్యాః ప్రసన్నేందుముఖః ప్రసాదం । గురుర్నృపాణాం గురవే నివేద్య
ప్రహర్షచిహ్నానుమితం ప్రియాయై । శశంస వాచా పునరుక్తయేవ॥ ౬౮

స నందినీస్తన్యమనిందితాత్మా । సద్వత్సలో వత్సహుతావశేషం
పపౌ వసిష్ఠేన కృతాభ్యనుజ్ఞః । శుభ్రం యశో మూర్తమివాతితృష్ణః॥ ౬౯

ప్రాతర్యథోక్తవ్రతపారణాంతే । ప్రాస్థానికం స్వస్త్యయనం ప్రయుజ్య
తౌ దంపతీ స్వాం ప్రతి రాజధానీం । ప్రస్థాపయామాస వశీ వసిష్ఠః॥ ౭౦

ప్రదక్షిణీకృత్య హుతం హుతాశ । మనంతరం భర్తురరుంధతీం చ
ధేనుం సవత్సాం చ నృపః ప్రతస్థే । సన్మంగళోదగ్రతరప్రభావః॥ ౭౧

శ్రోత్రాభిరామధ్వనినా రథేన । స ధర్మపత్నీసహితః సహిష్ణుః
యయావనుద్ఘాతసుఖేన మార్గం । స్వేనేవ పూర్ణేన మనోరథేన॥ ౭౨

తమాహితౌత్సుక్యమదర్శనేన । ప్రజాః ప్రజార్థవ్రతకర్శితాంగం
నేత్రైః పపుస్తృప్తిమనాప్నువద్భి । ర్నవోదయం నాథమివౌషధీనాం॥ ౭౩

పురందరశ్రీః పురముత్పతాకం । ప్రవిశ్య పౌరైరభినంద్యమానః
భుజే భుజంగేంద్రసమానసారే । భూయః స భూమేర్ధురమాససంజ॥ ౭౪

అచ్చెరువుగన్న యతనితో ♦ ననియె నావు । పన్నితినిమాయ యోవత్స ♦ నిన్ను నరయ
మునిమహిమ నన్నుయముఁడైనఁ ♦ జెనకలేఁడు । తక్కు క్రూరమృగమ్ములఁ ♦ దడవనేల॥

పరమదయచేత నన్నుస ♦ ద్భక్తిచేత । గురుని మెప్పించితివి పుత్ర ♦ కోరువరము
మెచ్చినను బాలెగాక యే ♦ యిచ్చనైనఁ । దీర్పఁగల వేఁడుమనియె నా ♦ ధేనువంత॥ ౧౩

స్వబలమునఁగన్న వీరశ ♦ బ్దంబువాఁడు । పాలితార్థి మహీపతి ♦ కేలుమోడ్చి
వంశకర్తయౌ సత్కీర్తి ♦ నంతుఁడగుదు । నలరు సుతునానుదక్షిణ ♦ యందుఁగోరె॥ ౧౪

సంతతినిగోరు నారాజ ♦ చంద్రమునకు । నట్లెయగుఁగాక యనిపల్కి ♦ యతనిఁగూర్చి
పత్రపాత్రంబుతోఁ దన ♦ పాలనుపిచి । క్రోలుమని యానతియొసంగె ♦ గోమతల్లి॥ ౧౫

జీవముంగలశస్త్రాళి ♦ చేతఁగలుగు । దశదిశలఁబొల్చుజయునినా ♦ దము[illegible] ౧౩

పగనహీంద్రునితోమాని ♦ పరఁగునట్టి । కులిశఘాతాంకములచేతఁ ♦ జెలఁగునట్టి
వినతుఁడైకేలుమోడ్చి సే ♦ వించునట్టి । గరుడుఁడుండెడుకొల్వులోఁ ♦ గ్రాలువాని॥

సుఖశయనపరిశ్నసలిపెడు ♦ శుద్ధమతుల । భృగువుమొదలైనవారల ♦ విశదవిమల
యోగనిద్రాంతదృక్కుల ♦ నొప్పమీఱఁ । గాంచిధన్యులఁజేయుచు ♦ మించువాని॥

వాఙ్మనంబులకందక ♦ వఱలువానిఁ । బొగడయోగ్యుని భగవంతుఁ ♦ బొగడిరపుడు
సురరిపులమానజీవముల్ ♦ సూరగొనెడు । వల్లభునియంఘ్రులకుఁబ్రీతి ♦ మిల్లిసురలు॥

మొదటవిశ్వముసృజియించి । పిదపదానిఁ । బోషణమొనర్చికడపట ♦ బ్రింగఁజేయు
త్రివిధరూపాత్మకుండైన ♦ దేవనీకు । భక్తిసల్పుచునున్నాము ♦ వందనములు॥ ౧౪

తొలుతదివినుండిజాఱెడు ♦ జలమునందు । నొక్కటేరుచియున్నను ♦ పెక్కులైన
దేశములమాఱునట్టులు ♦ త్రిగుణములను । మారుదువునూప్పలేనట్టి ♦ మహితుఁడీవు॥ ౧౫

*పెక్కులైనయుపాధుల ♦ నొక్కఁడయ్యు । వివిధరూపాలఁగనఁబడి ♦ వెలయుదీవు
స్ఫటికయాయాయిరంగుల ♦ వస్తువులను । బట్టిపలువితములఁగానఁ ♦ బడెడునట్లు॥ ౧౬

కొలఁతకందవులోకముల్ ♦ గొలుతువీవు । కోరికలులేవుతీర్తువు ♦ కోర్కెలెల్ల
నజితుఁడవునీకుజయమగు ♦ నన్నికథల । వ్యక్తకారణుఁడగుచును ♦ వ్యక్తుఁడగుచు॥ ౨౦

ప్రాజ్ఞులాత్మస్థుఁడైన దూ ♦ రస్థుఁడంచు । వాంఛలేశమ్ములేనిత ♦ పస్వియంచు
వగతుఁజిక్కనిపరమకృ ♦ పాళువంచు । నిన్నుజరలేనివృద్ధంచు ♦ సెన్నుచుంద్రు॥ ౨౧

తెలివికందక యన్నియుఁ ♦ దెలియుదీవు । అన్నిటికినీకుఁగారణం ♦ బగుదువీవు
ప్రభురహితుఁడైనయందటి ♦ ప్రభుఁడవీవు । ఒక్కరుఁడవన్నిరూపాల ♦ నొప్పదీవు॥

సప్తసామోపగీతంత్వాం । సప్తార్ణవజలేశయం
సప్తార్చిర్ముఖమాచఖ్యుః । సప్తలోకైకసంశ్రయం॥

చతుర్వర్గఫలంజ్ఞానం । కాలావస్థాచతుర్యుగా
చతుర్వర్ణమయోలోక । స్త్వత్తఃసర్వంచతుర్ముఖాత్॥

అభ్యాసనిగృహీతేన । మనసాహృదయాశ్రయం
జ్యోతిర్మయంవిచిన్వంతి । యోగినస్త్వాంవిముక్తయే॥

అజస్యగృహ్ణతోజన్మ । నిరీహస్యహతద్విషః
స్వపతోజాగరూకస్య । యాథార్థ్యంవేదకస్తవ॥

శబ్దాదీన్విషయాన్భోక్తుం । చరితుందుశ్చరంతపః
పర్యాప్తోసిప్రజాఃపాతు । మౌదాసీన్యేనవర్తితుం॥

బహుధాప్యాగమైర్భిన్నాః । పంథానఃసిద్ధిహేతవః
త్వయ్యేవనిపతంత్యోఘా । జాహ్నవీయాఇవార్ణవే॥

త్వయ్యావేశితచిత్తానాం । త్వత్సమర్పితకర్మణాం
గతిస్త్వంవీతరాగాణా । మభూయఃసన్నివృత్తయే॥

ప్రత్యక్షోప్యపరిచ్ఛేద్యో । మహ్యాదిర్మహిమాతవ
ఆప్తవాగనుమానాభ్యాం । సాధ్యంత్వాంప్రతికాకథా॥

కేవలంస్మరణేనైవ । పునాసిపురుషంయతః
అనేనవృత్తయఃశేషా । నివేదితఫలాస్త్వయి॥

ఉదధేరివరత్నాని । తేజాంసీవవివస్వతః
స్తుతిభ్యోవ్యతిరిచ్యంతే । దూరాణిచరితానితే॥

అనవాప్తమవాప్తవ్యం । నతేకించనవిద్యతే
లోకానుగ్రహఏవైకో । హేతుస్తేజన్మకర్మణోః॥

మహిమానంయదుత్కీర్త్య । తవసంహ్రియతేవచః
శ్రమేణతదశక్త్యావా । నగుణానామియత్తయా॥

ఇతిప్రసాదయామాసు । స్తేసురాస్తమధోక్షజం
భూతార్థవ్యాహృతిఃసాహి । నస్తుతిఃపరమేష్ఠినః॥

సప్తసామంబులుమునిన్నె ♦ సంస్తుతించు । సప్తజలధులునీకగు ♦ శయనతలము
సప్తలోకంబులకునీవు ♦ సంశ్రయంబు । సప్తజిహ్వుఁడునీకునా ♦ స్యమనియందురు॥

నాల్గుపురుషార్థములఫల ♦ జ్ఞానమెల్ల । నాలుగుయుగంబులమరెడు ♦ కాలమెల్ల
నాల్గువర్ణంబులొప్పుజ ♦ నంబులెల్లఁ । గలుగునీనుండియేకద ♦ నలువదేవ॥ ౨౪

సంతతాభ్యాసనిగ్రహ ♦ స్వాంతములను । హృదయపద్మస్థతేజమై ♦ యెసఁగునిన్ను
మోక్షసామ్రాజ్యమునకును ♦ ముఖ్యులైన । యోగులందఱుధ్యానించు ♦ చుందురు దేవ॥

జన్మమెత్తుచునుందువ ♦ జన్ముఁడవయ్యు । రిపులఁదెగటార్చెదవుని ♦ ష్క్రియుఁడవయ్యు
నుండుదువునిద్రజాగరూ ♦ కుండవయ్యు । నీయథాస్థితిఁదెలియంగ ♦ నేర్చునెవఁడు॥

అధిపశబ్దాదివిషయంబు ♦ లనుభవింప । నధికదుశ్చరమౌ తప ♦ మాచరింపఁ
బ్రజలఁబెంపఁ దటస్థభా ♦ వమువహింప । మహిమగలయట్టిసర్వస ♦ మర్థుఁడీవు॥ ౨౭

శాస్త్రములయందుఁబురుషార్థ ♦ సాధకములు । భిన్నభిన్నమ్ములుగనున్న ♦ నన్నికడకు
నైక్యమందునునీలోన ♦ నబ్ధియందు । నఖిలగంగాప్రవాహమ్ము ♦ లౌ తెఱఁగున॥ ౨౮

స్వాంతమును బెట్టినీయందు ♦ సకలమైన । కర్మములునీకునర్పింపఁ ♦ గలిగినట్టి
వీతరాగులయోగుల ♦ విమలమతుల । కామితంబైన ముక్తికి ♦ గతివినీవు॥ ౨౯

భూమిముఖభూతములనీదు ♦ భూరిమహిమ । గోచరంబయ్యు వాచామ ♦ గోచరమగు
నింక నూహాలక్షితుల నూ ♦ హింపఁదగిన । నిన్నుఁదెలియంగనెవ్విధి ♦ నేర్చునెవఁడు॥

స్మరణచేసినమాత్రన ♦ నరునినీవు । పావనునొనర్చుచుందువు ♦ పరమపురుష
యిదియె తెలుపునుగాదె యిం ♦ కెట్టిఫలము । దర్శనాదులఁగలుగునో ♦ ధన్యచరిత॥ 3౧

రత్ననిలయంబునందలి ♦ రత్నరాజి । తరణిలోపలనొప్పెడు ♦ కిరణచయము
గణనకందకదూరమై ♦ క్రాలుకరణి । నీచరిత్రం బవాఙ్మనో ♦ గోచరంబు॥ 3౨

అన్నియుంబొందియుండెడు ♦ నధిపనీకుఁ । బొందఁగాఁగోరునదియున్నె ♦ పూర్ణపురుష
జన్మకర్మమ్ములనునీవు ♦ జగతిఁదాల్చు । టెల్లలోకమ్ములననుగ్ర ♦ హింపఁగాక॥ 33

దేవభవదీయదివ్యప్ర ♦ భావగరిమఁ బొగడివాక్కులుకొఱవడి ♦ పొదలకుంట
బడలికనొ శక్తిలేకయొ ♦ పొడముఁగాని । త్వద్గుణావధిఁగాంచుట ♦ వలనఁగాదు॥ 3౪

అయ్యధోక్షజువిష్ణుని ♦ య్యందమందు । వినుతులఁబ్రసన్నుఁగాఁజేసి ♦ కొనిరిసురలు
కానిపరమేష్ఠికవినుతుల్ ♦ గాకయతని । నైజగుణబోధకముగఁజె ♦ న్నారుచుండె॥

తస్మై కుశలసంప్రశ్న । వ్యంజితప్రీతయే సురాః
భయమప్రలయోద్వేలా । దాచఖ్యుర్నైరృతోదధేః॥ ౩౬

అథ వేలాసమాసన్న । శైలరంధ్రానువాదినా
స్వరేణోవాచ భగవాన్ । పరిభూతార్ణవధ్వనిః॥ ౩౭

పురాణస్య కవేస్తస్య । వర్ణస్థానసమీరితా
బభూవ కృతసంస్కారా । చరితార్థైవ భారతీ॥ ౩౮

బభౌ సదశనజ్యోత్స్నా । సా విభోర్వదనోద్గతా
నిర్యాతశేషా చరణా । ద్గంగేవోర్ధ్వప్రవర్తినీ॥ ౩౯

జానే వో రక్షసాక్రాంతా । వనుభావపరాక్రమౌ
అంగినాం తమసేవోభౌ । గుణౌ ప్రథమమధ్యమౌ॥ ౪౦

విదితం తప్యమానం చ । తేన మే భువనత్రయం
అకామోపనతేనేవ । సాధోర్హృదయమేనసా॥ ౪౧

కార్యేషు చైకకార్యత్వా । దభ్యర్థ్యోఽస్మి న వజ్రిణా
స్వయమేవ హి వాతోఽగ్నేః । సారథ్యం ప్రతిపద్యతే॥ ౪౨

స్వాసిధారాపరిహృతః । కామం చక్రస్య తేన మే
స్థాపితో దశమో మూర్ధా । లభ్యాంశ ఇవ రక్షసా॥ ౪౩

స్రష్టుర్వరాతిసర్గాత్తు । మయా తస్య దురాత్మనః
అత్యారూఢం రిపోః సోఢం । చందనేనేవ భోగినః॥ ౪౪

ధాతారం తపసా ప్రీతం । యయాచే స హి రాక్షసః
దైవాత్సర్గాదవధ్యత్వం । మర్త్యేష్వాస్థాపరాఙ్ముఖః॥ ౪౫

సోఽహం దాశరథిర్భూత్వా । రణభూమేర్బలిక్షమం
కరిష్యామి శరైస్తీక్ష్ణై । స్తచ్ఛిరఃకమలోచ్చయం॥ ౪౬

అచిరాద్యజ్వభిర్భాగం । కల్పితం విధివత్పునః
మాయావిభిరనాలీఢ । మాదాస్యధ్వే నిశాచరైః॥ ౪౭

వైమానికాః పుణ్యకృత । స్త్యజంతు మరుతాం పథి
పుష్పకాలోకసంక్షోభం । మేఘావరణతత్పరాః॥ ౪౮

శలసంప్రశ్న మొనరించి ♦ కూర్మి నెఱిపి । నట్టివానికి హరికి న ♦ య్యమరులపుడు
ప్రలయమొందక రాక్షస ♦ జలధిపొంగి । కలుగఁజేయు విపత్తును ♦ దెలిపిరంత॥ ౩౬
ఒడ్డిదీరాన శైలగు ♦ హాంతరమునఁ । గలుగునట్టి ప్రతిధ్వని ♦ కరణిఁగ్రాలి
జలధిఘోషంబుఁ దెగడును ♦ స్వరముతోడఁ । బలికె భగవంతుఁడతులకృ ♦ పాపయోధి॥
అప్పురాణకవీంద్రుని ♦ యందునుండి । తగిన వర్ణస్థలంబులఁ ♦ దగులుచుండి
విమలసంస్కారమును బొంది ♦ వెలయునట్టి । భారతి కృతార్థురాలైన ♦ పగిదిఁదోఁచె॥
అంఘ్రిఁబ్రవహించి మిగిలిన ♦ యమలగంగ । యూర్ధ్వముఖమునఁ బ్రవహించు ♦ నోజనొప్పె
దంతరుచిచంద్రికలతోడఁ ♦ దనరుచుండు । పూత మైనట్టి విభునివా ♦ క్పూరమిట్లు॥ ౩౯
తనువు దాల్చినవారిలోఁ ♦ దనరు సత్వ । గుణరజోగుణములఁ దివియో ♦ గుణమడంచు
కరణి యమ్మత్ప్రభావవి ♦ క్రమము లెల్ల । నడఁచె రాక్షసుఁడెఱుఁగుదు ♦ సమరులార॥ ౪౦
సాధువుమనంబు తెలియక ♦ సలిపినట్టి । పాతకము చేతఁ దప్తమౌ ♦ పగిది నిపుడు
దనుజుచేమ జ్జగంబులు ♦ తప్తమగుట । తెలిసియున్నది నాకనో ♦ త్రిదశులార॥ ౪౧
ఏకకార్యార్థపరులమై ♦ యొసఁగుచుండ । వజ్రియిక్కార్యముల వేఁడ ♦ వలెనె నన్ను
వహ్నిప్రార్థింపక యె గాలి ♦ స్వయముగాను । బూనదే దానిసారథ్య ♦ మునుదలంప॥ ౪౨
దనుజపతి దనశితఖడ్గ ♦ ధారకిడక । నాదుచక్రంబు చేతను ♦ నలుకఁదగిన
భాగముగ నిల్పియున్నాఁడు ♦ పదిలముగను । దనదుపదియవ శిరమును ♦ దథ్యమరయ॥
బ్రహ్మయొసఁగినయట్టివ ♦ రమ్ము కతన । నద్దురాత్ముని దశకంఠు ♦ నమితవృద్ధి
నింతపఱకును నేసహి ♦ యింపవలసె । నరగ స్పృద్ధిని జందన ♦ మోర్చునట్లు॥ ౪౪
తపమునకుఁ బ్రీతుఁడైనట్టి ♦ ధాతఁగూర్చి । మనుజులను లెక్కసేయని ♦ దనుజవిభుఁడు
దానుమరణంబునురలచే ♦ తను జగానఁ । బడయకుండెడునట్లుగా ♦ వరము వేఁడె॥ ౪౫
దశరథనృపాలతనయుఁడై ♦ ధరణిఁబుట్టి । యుద్ధరంగమునకుఁగడు ♦ యోగ్యమైన
బలిగనర్పింతువాని వౌ ♦ తలలనేను । గమలచయముగ శితశర ♦ కాండములను॥ ౪౬
తడవులేదింక మరలన ♦ ధ్వరములందు । విధివిహితరీతి యాజ్ఞికుల్ ♦ వేల్చునట్టి
యధమ్ములౌ మాయరక్కసు ♦ లంటనట్టి । వరహవిర్భాగముల మీరు ♦ వడయఁగలరు॥ ౪౭
అంబుదముచాటు గాఁగొని ♦ యంబరమున । వెలుపుననిమానముల నెక్కి ♦ తిరుగు మీరు
పుష్పకాలోకసంక్షోభ ♦ మునుదొలంగి । సుకముగానుండుఁ డిఁకనో ♦ సుకృతులార॥

మోక్ష్యధ్వే స్వర్గబందీనాం । వేణీబంధానదూషితాన్
శాపయంత్రితపౌలస్త్య । బలాత్కారకచగ్రహైః॥ ౪౯

రావణావగ్రహక్లాంత । మితివాగమృతేన సః
అభివృష్య మరుత్సస్యం । కృష్ణమేఘస్తిరోదధే॥ ౫౦

పురుహూతప్రభృతయః । సురకార్యోద్యతం సురాః
అంశైరనుయయుర్విష్ణుం । పుష్పైర్వాయుమివ ద్రుమాః॥ ౫౧

అథ తస్య విశాంపత్యు । రంతే కామ్యస్య కర్మణః
పురుషః ప్రబభూవాగ్నే । ర్విస్మయేన సహర్త్విజాం॥ ౫౨

హేమపాత్రగతం దోర్భ్యా । మాదధానః పయశ్చరుం
అనుప్రవేశాదాద్యస్య । పుంసస్తేనాపి దుర్వహం॥ ౫౩

ప్రాజాపత్యోపనీతం త । దన్నం ప్రత్యగ్రహీన్నృపః
వృషేవ పయసాం సార । మావిష్కృతముదన్వతా॥ ౫౪

అనేన కథితా రాజ్ఞో । గుణాస్తస్యాన్యదుర్లభాః
ప్రసూతిం చకమే తస్మిం । స్త్రైలోక్యప్రభవోఽపి యత్॥ ౫౫

స తేజో వైష్ణవం పత్న్యో । ర్విభేజే చరుసంజ్ఞితం
ద్యావాపృథివ్యోః ప్రత్యగ్ర । మహర్పతిరివాతపం॥ ౫౬

అర్చితా తస్య కౌసల్యా । ప్రియా కేకయవంశజా
అతః సంభావితాం తాభ్యాం । సుమిత్రామైచ్ఛదీశ్వరః॥ ౫౭

తే బహుజ్ఞస్య చిత్తజ్ఞే । పత్న్యౌ పత్యుర్మహీక్షితః
చరోరర్ధార్ధభాగాభ్యాం । తామయోజయతాముభే॥ ౫౮

సా హి ప్రణయవత్యాసీత్ । సపత్న్యోరుభయోరపి
భ్రమరీ వారణస్యేవ । మదనిష్యందరేఖయోః॥ ౫౯

తాభిర్గర్భః ప్రజాభూత్యై । దధ్రే దేవాంశసంభవః
సౌరీభిరివ నాడీభి । రమృతాఖ్యాభిరమ్మయః॥ ౬౦

సమమాపన్నసత్త్వాస్తా । రేజురాపాండురత్విషః
అంతర్గతఫలారంభాః । సస్యానామివ సంపదః॥ ౬౧

పరసతీకచములఁబట్టి ♦ బట్టునంచ | శాపమునఁగట్టువడిదశా ♦ స్యమ్ములవాఁడు
మైలపడుపనిదేవబం ♦ దీలజడల | ముడులవదలింపుఁడెంతయు ♦ ముదముతోడ॥ ౪౯

రావణావగ్రహముచేఁ గ ♦ రమ్ముఁవాఁడు | నమరసస్యాళిమీఁద వా ♦ గమృతవృష్టి
నిర్విధంబునఁగురిసియ ♦ కృష్ణమేఘు | మెంతయునువింతదోఁప న ♦ వృశ్యమయ్యె॥ ౫౦

ఉచితసురకార్యమందు ను ♦ ద్యుక్తుఁడైన | విష్ణువును దేవవిభుఁడాది ♦ విబుధులెల్ల
ననుగమించిరితమతమ ♦ యంశములను | విరులతోఁ గాలివెనుజను ♦ తరులపగిది॥ ౫౧

అంతదశరథుకామ్యాధ్వ ♦ రాంతమందు | సకలబుత్విగ్గణంబు వి ♦ స్మయమునొంద
నగ్నిలోనుండివొడమె మ ♦ హాత్ముఁడొకఁడు | పరమదివ్యాంశశోభిత ♦ పురుషవరుఁడు॥

ఆప్రభుండాద్యుఁ డందున ♦ ను ప్రవిష్టుఁ | డగుటఁదనకునుదుర్వహ ♦ మైనయట్టి
స్వర్ణపాత్రంబులోపలి ♦ పాయసంబు | నతఁడు గేలనుదాలిచి ♦ యలరుచుండె॥ ౫౩

అప్ప్రజాపతియొసఁగిన ♦ యన్నమంత | వాసవుఁడువార్ధిలోపలి ♦ వారిసార
మైనయమృతంబుగొన్నట్టి ♦ యందమందు | నన్నృపాలుఁడుగొనెఁగడు ♦ హర్షమునను॥

మూఁడుజగములఁబుట్టించు ♦ వాఁడుగూడఁ | బుత్రుఁడైయాతనికిఁదాను ♦ బుట్టఁగోరెఁ
గాననారాజునుకృతంబు ♦ గలుగఁగలదె | యన్యులకునంచునుడివిరి ♦ యార్యులెల్ల॥

చరువునానొప్పు విష్ణుతే ♦ జంబునతఁడు | భార్యలిరువురకప్పుడు ♦ పంచిపెట్టె
నరుణకిరణుఁడుదాను బా ♦ లాతపంబు | దివిభువులఁబంచిపెట్టెడు ♦ తీరుదోఁప॥ ౫౬

తనకుఁగౌసల్యమాన్యయై ♦ తనరుకతనఁ | గైకయెంతయుఁబ్రియయయు ♦ గ్రాలుకతన
వారిఁగోరెనుమిత్రకు ♦ వారివారి | భాగమిడిగారవింపంగ ♦ భర్తయపుడు॥ ౫౭

అన్నియునెఱింగిచిత్తజ్ఞుఁ ♦ డైనమగని | యిష్టమునుబట్టియబ్భార్య ♦ లిరువురంతఁ
జెలిసగమునేసితమపాలి ♦ చరువునందు | మించుప్రేమనుదాని సు ♦ మిత్రకిడిరి॥ ౫౮

ఆమెయుర్వీరుసవతుల ♦ యందుఁబ్రేమ | సమముగాఁజూపుచుండెఁబ్ర ♦ సన్నమతిని
గరికినిరుప్రక్కఁగటములఁ ♦ గాఱుమదము | సమముగానెంచిప్రేమించు ♦ భ్రమరిమాడ్కి॥

అర్కకిరణమ్ములనునాడు ♦ లమృతమనెడు | సలిలగర్భముధరియించు ♦ సరణివారు
జనులసిరికయిదేవాంశ ♦ జనితమైన | గర్భమునుదాల్చిరెంతయుఁ ♦ గ్రాలిరపుడు॥

ఫలములనుగోనవహించి ♦ ప్రబలుచుండు | సస్యసంపదతోఁబోల్పఁ ♦ జాలిరాణు
లొక్కమాఱుగగర్భమ్ము ♦ లొందిమిగులఁ | దెల్లఁబాఱినతనులతోఁ ♦ దేజరిలిరి॥ ౬౧

గుప్తందదృశురాత్మానం । సర్వాః స్వప్నేషు వామనైః
జలజాసిగదాశార్ఙ్గ । చక్రలాంఛితమూర్తిభిః॥ ౬౨

హేమపక్షప్రభాజాలం । గగనే చ వితన్వతా
ఉహ్యంతే స్మ సుపర్ణేన । వేగాకృష్టపయోముచా॥ ౬౩

బిభ్రత్యా కౌస్తుభన్యాసం । స్తనాంతరవిలంబినం
పర్యుపాస్యంత లక్ష్మ్యా చ । పద్మవ్యజనహస్తయా॥ ౬౪

కృతాభిషేకైర్దివ్యాయాం । త్రిస్రోతసి చ సప్తభిః
బ్రహ్మర్షిభిః పరం బ్రహ్మ । గృణద్భిరుపతస్థిరే॥ ౬౫

తాభ్యస్తథావిధాన్ స్వప్నాన్ । శ్రుత్వా ప్రీతో హి పార్థివః
మేనే పరార్ధ్యమాత్మానం । గురుత్వేన జగద్గురోః॥ ౬౬

విభక్తాత్మా విభుస్తాసా । మేకః కుక్షిష్వనేకధా
ఉవాస ప్రతిమాచంద్రః । ప్రసన్నానామపామివ॥ ౬౭

అథాగ్ర్యమహిషీ రాజ్ఞః । ప్రసూతిసమయే సతీ
పుత్రం తమోపహం లేభే । నక్తం జ్యోతిరివౌషధిః॥ ౬౮

రామ ఇత్యభిరామేణ । వపుషా తస్య చోదితః
నామధేయం గురుశ్చక్రే । జగత్ప్రథమమంగళం॥ ౬౯

రఘువంశప్రదీపేన । తేనాప్రతిమతేజసా
రక్షాగృహగతా దీపాః । ప్రత్యాదిష్టా ఇవాభవన్॥ ౭౦

శయ్యాగతేన రామేణ । మాతా శాతోదరీ బభౌ
సైకతాంభోజబలినా । జాహ్నవీవ శరత్కృశా॥ ౭౧

కైకేయ్యాస్తనయో జజ్ఞే । భరతో నామ శీలవాన్
జనయిత్రీమలంచక్రే । యః ప్రశ్రయ ఇవ శ్రియం॥ ౭౨

సుతౌ లక్ష్మణశత్రుఘ్నౌ । సుమిత్రా సుషువే యమౌ
సమ్యగారాధితా విద్యా । ప్రబోధవినయావివ॥ ౭౩

నిర్దోషమభవత్సర్వ । మావిష్కృతగుణం జగత్
అన్వగాదివ హి స్వర్గో । గాంగతం పురుషోత్తమం॥ ౭౪

శంఖచక్రగదాఖడ్గ ♦ శార్ఙ్గములను । చిహ్నములఁదాల్చి వామనుల్ ♦ చెంతఁజేరి
వదిత్రముగఁదమ్మునెపుడు గా♦పాడునట్లు । స్వప్నమునఁగాంచిరప్పుణ్య♦పతులుసతులు॥
రింగిబంగారుచెక్కుల ♦ నిగ్గునెఱపి । వేగమునకంబుదమ్ములు ♦ వెంటఁబడఁగ
గరుడుఁడెక్కించుకొనితమ్ము ♦ నరిగినట్లు । స్వప్నమునఁగాంచిరప్పుణ్య ♦ పతులుసతులు॥
ప్రభుఁడుదనయొద్దనిడిన కౌ♦స్తుభముతనదు । వక్షమునవ్రేలుచుండఁగాఁ ♦ బద్మమనెడు
పీవనముబట్టిలక్ష్మి సే♦వించినట్లు । స్వప్నమునఁగాంచిరప్పుణ్య ♦ పతులుసతులు॥ ౧౪
అభ్రగంగానదీస్నాన ♦ మాచరించి । వేదపాఠంబుతోవచ్చి ♦ విమలభక్తి
సప్తఋషులనుదమపూజ ♦ సలిపినట్లు । స్వప్నమునఁగాంచిరప్పుణ్య ♦ పతులుసతులు॥
సతులువినిచినవినియట్టి ♦ స్వప్నములకు । ధరణిపాలుఁడుచాలసం ♦ తసముఁబొంది
తామదైత్రలోక్యగురునకుఁ♦దండ్రియగుట । లోఁజెఁగియెంతయు శ్రేష్ఠుఁగా ♦ నెంచెఁదన్ను॥
విమలసలిలంబులోపల ♦ విధునిబింబ । మొక్కటయ్యును బెక్కులై ♦ యుండురీతి
నొక్కఁడయ్యును విభుఁడు దాఁ ♦ బెక్కులైన । భాగములనుండెవారి గ♦ర్భములయందు॥
ప్రసవసమయానదశరథ ♦ ప్రథమమహిషి । శోకమెల్లనుమాపెడు ♦ సుతునిఁబడసెఁ
దమమువాయించుశక్తితోఁ ♦ దనరుచుండు । ప్రభనురాతిరినోషధి ♦ పడయునట్లు॥ ౧౫
పుత్రునిమనోహరంబైన ♦ పోలుపుఁగాంచి । యెంతయుఁబ్రేరితుండయి ♦ సంతసమున
జగములకునాదిమంగళ ♦ శబ్దమైన । రామనామంబునిడెఁదండ్రి ♦ రమ్యగుగను॥ ౧౬
దివ్యరఘువంశమునకుఁ బ్ర ♦ దీపమగుచు । ననుపమంబగుకాంతిచే ♦ నలరునతని
ప్రభనుశయ్యాగృహంబు దీ ♦ పంబులెల్లఁ । దగడఁబడినట్టులుండెను ♦ దీప్తిదఱిగి॥ ౨౦
శిశువురాముఁడుశయ్యపైఁ ♦ జెన్నుమీఱ । సన్నగిలినట్టియుదరంబు ♦ గన్నమాత
యమలసైకతపద్మోప ♦ హారమమరి । సన్నగిలినశరద్గంగ ♦ సరణినొప్పె॥ ౨౧
పుట్టికైకేయికంతఁదాఁ ♦ బుత్రుఁడగుచు । శీలవంతుఁడుభరతాఖ్యఁ ♦ జెలఁగువాఁడు
సిరినివినయంబుగైసేయు ♦ తెఱఁగుదోఁప । లలితగతిఁదల్లిశాతఁ డ ♦ లంకరించె॥ ౨౨
అంతలక్ష్మణశత్రుఘ్ను ♦ లనెడుసుతులఁ । గవలసద్గుణవంతులఁ ♦ గనెసుమిత్ర
చక్కఁగానభ్యసించిన ♦ శాస్త్రమరయ । జ్ఞానవినయంబులనుగాంచు ♦ చందమునను॥
విశ్వవిభుఁడైవెలుంగున ♦ విష్ణువెంట । స్వర్గమేవచ్చినట్టులు ♦ జగతిపొసఁగ
దక్షిలదోషవిముక్తయై ♦ యలరుచుండె । నెల్లసద్గుణములఁగాంచి ♦ యొలమినించె॥ ౨౪

తస్యోదయేచతుర్మూర్తేః । పౌలస్త్యచకితేశ్వరాః
విరజస్కైర్నభస్వద్భి । ర్దిశఉచ్ఛ్వసితాఇవ॥ ౭౫

కృశానురపధూమత్వాత్ । ప్రసన్నత్వాత్ప్రభాకరః
రక్షోవిప్రకృతావాస్తా । మపవిద్ధశుచావివ॥ ౭౬

దశాననకిరీటేభ్య । స్తత్క్షణంరాక్షసశ్రియః
మణివ్యాజేనపర్యస్తాః । పృథివ్యామశ్రుబిందవః॥ ౭౭

పుత్రజన్మప్రవేశ్యానాం । తూర్యాణాంతస్యపుత్రిణః
ఆరంభంప్రథమంచక్రు । ర్దేవదుందుభయోదివి॥ ౭౮

సంతానకమయీవృష్టి । ర్భవనేచాస్యపేతుషీ
సన్మంగళోపచారాణాం । సైవాదిరచనాభవత్॥ ౭౯

కుమారాఃకృతసంస్కారా । స్తేధాత్రీస్తన్యపాయినః
ఆనందేనాగ్రజేనేవ । సమంవవృధిరేపితుః॥ ౮౦

స్వాభావికం వినీతత్వం । తేషాంవినయకర్మణా
ముమూర్ఛసహజంతేజో । హవిషేవహవిర్భుజాం॥ ౮౧

పరస్పరవిరుద్ధాస్తే । తద్రఘోరనఘంకులం
అలముద్ద్యోతయామాసు । ర్దేవారణ్యమివర్తవః॥ ౮౨

సమానేపిహిసౌభ్రాత్రే । యథోభౌరామలక్ష్మణౌ
తథాభరతశత్రుఘ్నౌ । ప్రీత్యాద్వంద్వంబభూవతుః॥ ౮౩

తేషాంద్వయోర్ద్వయోరైక్యం । బిభిదేనకదాచన
యథావాయువిభావస్వో । ర్యథాచంద్రసముద్రయోః॥ ౮౪

తేప్రజానాంప్రజానాథా । స్తేజసాప్రశ్రయేణచ
మనోజహ్రుర్నిదాఘాంతే । శ్యామాభ్రాదివసాఇవ॥ ౮౫

సచతుర్ధాబభౌవ్యస్తః । ప్రసవఃపృథివీపతేః
ధర్మార్థకామమోక్షాణా । మవతారఇవాంగభాక్॥ ౮౬

గుణైరారాధయామాసు । స్తేగురుంగురువత్సలాః
తమేవచతురంతేశం । రత్నైరివమహార్ణవాః॥ ౮౭

పాదలిహరినాల్గుమూర్తుల ♦ నుదయమంద । ధూళిలేకుండవీచెడు ♦ గాలిచూడ
దశవదనభీతపతియుత ♦ దిశలుభయము । మానివిడిచినయూపిరి ♦ మాడ్కిఁదోఁచె॥ ౭౫

వీతిహోత్రుఁడుపొగవీడి ♦ వెలుఁగుచుండఁ । దరణినిర్మలకిరణాళిఁ ♦ దనరుచుండఁ
జెడుగురక్కసుచేబాధ ♦ పడినవారు । లఘుదుఃఖనిముక్తులై ♦ నట్లుతోఁచె॥ ౭౬

అత్తఱిదశాస్యమకుటంబు ♦ నందునుండి । రాలిపడుచుండునట్టి ర ♦ త్నాళియనెడు
వ్యాజమునరాల్చుచుండెఁ గ్ర ♦ వ్యాదలక్ష్మి । నేలపైబొటబొటను గ ♦ న్నీటిబొట్లు॥ ౭౭

పుత్రవంతునిదశరథు ♦ పుత్రజన్మ । సూచకంబుగఁబొల్చుచు ♦ శుభముదెల్పు
తూర్యములకెల్లసురల దుం ♦ దుభులెమొఁడటఁ । దేవులకెంతయునింపుగ ♦ దివినిమ్రోసె॥

మానవేంద్రునిసుందర ♦ మందిరమున । సురతరుసుమాళిజలజలఁ ♦ గురిసెన్నృపుని
తనయజన్మోత్సవంబునఁ ♦ దనరుచుండు । సమశుభకార్యములకుఁదా ♦ నాదియయ్యె॥

జాతకర్మాదులనుబొంది ♦ జనపసుతులు । దాదులిచ్చెడుచనుబాలు ♦ ద్రావుచుండి
వర్ధిలిరియగ్రజన్మని ♦ పగిదినొప్పు । జనకహర్షంపుఁబెంపుతో ♦ సమముగాను॥ ౮౦

వారికెంతయుసహజమై ♦ వఱలునట్టి । వినయమభివృద్ధిచెందెను ♦ విద్యచేత
వహ్నికెంతయుసహజమై ♦ వఱలునట్టి । కాంతిహవ్యమ్ముచేవృద్ధిఁ ♦ గాంచునట్లు॥ ౮౧

పరమమైత్రిమెలంగు న ♦ వ్వారివలన । రాజిలెనఘంబుగాంచని ♦ రఘుకులమ్ము
నాకవాసులదైనట్టి ♦ నందనమ్ము । చెలఁగుఋతువులవలన రం ♦ జిల్లునట్లు॥ ౮౨

ఏకసౌభ్రాత్రమునవార ♦ లెసఁగుచున్నఁ । బ్రీతితోఁగూడిమెలఁగెడు ♦ రీతిఁజూడ
జతగనుండిరి రామల ♦ క్ష్మణులుగలిసి । భరతశత్రుఘ్నులునువారి ♦ వలెఁజరింప॥ ౮౩

అనిలపావకులందుఁ జం ♦ ద్రాబ్ధులందు । నుండుసఖ్యమునకుభేద ♦ మొదవనట్లు
లాజతలయందునుండు న ♦ న్యోన్యతకును । గలుగదువిభేదమెన్నఁడే ♦ కరణినైన॥ ౮౪

వేసవికిఁదుదవల్లగా ♦ వేయునట్టి । మబ్బుగర్జినదినమట్లు ♦ మహితమైన
వినయతేజమ్ములనుబ్రజా ♦ విభులుప్రజల । మనములాకర్షణమొనర్చి ♦ తనరిరపుడు॥ ౮౫

నాల్గుభాగమ్ములుగను జె ♦ న్నారుచుండు । నరవరేంద్రునివిమలసం ♦ తానమెల్ల
సాంగధర్మార్థకామమో ♦ క్షావతార । మనఁగనొప్పారెనెంతయు ♦ నద్భుతముగ॥ ౮౬

నలుదెసలనేలునాథుఁడై ♦ యలరుజనకు । సంద్రములునాల్గునవరత్న ♦ సమితిచేతఁ
బూజసలిపెడురీతి సం ♦ పూర్ణభక్తి । సుగుణములచేతఁబూజించె ♦ సుతచయంబు॥ ౮౭

సురగజఇవదంతైర్భగ్నదైత్యాసిధారై
ర్నయఇవపణబంధవ్యక్తయోగైరుపాయైః
హరిరివయుగదీర్ఘైర్దోర్భిరంశైస్తదీయైః
పతిరవనిపతీనాంతైశ్చకాశేచతుర్భిః॥

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవి శ్రీ కాళిదాసకృతౌ రామావ
తారోనామ దశమస్సర్గః

సీ॥ రాజులనందఱ ♦ రణమునవోడించి । రాజిల్లునశరథ ♦ రాజరాజు
దైత్యులఖడ్గాళి ♦ ధారఁబోనడఁచిన । దంతమ్ములొప్ప చౌ♦దంతిమాడ్కి
ఫలసిద్ధినూహింప ♦ వలయును పాయాల । చేతమించెడు రాజ ♦ నీతిరీతిఁ
బొడవులై కాడిక్కై ♦ వడిఁగ్రాలుబాహువుల్ । గలిగివెల్గెడురమా ♦ కాంతుపగిది॥
భగవదంశమ్ములనుబుట్టి ♦ ప్రబలుచుండు । నిర్మలానందకారులై ♦ నెగడుచుండు
సుగుణవంతులనల్వుర ♦ సుతులఁగూడి । యెంతయును దేజరిల్లె న♦త్యంతమహిమ॥ ౮౮

గద్యం.

ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా బుచ్చి
వేంకయామాత్య తనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి సోమనాథ
నామధేయ ప్రణీతంబయిన యాంధ్రరఘువంశంబునందు రా
మావతారమను దశమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

ఏకాదశః సర్గః

కౌశికేనసకిలక్షితీశ్వరో । రామమధ్వరవిఘాతశాంతయే
కాకపక్షధరమేత్యయాచిత । స్తేజసాంహినవయః సమీక్ష్యతే॥ ౧

కృచ్ఛ్రలబ్ధమపిలబ్ధవర్ణభాక్ । తందిదేశమునయేసలక్ష్మణం
అప్యసుప్రణయినాం రఘోఃకులే । నవ్యహన్యతకదాచిదర్థితా॥ ౨

యావదాదిశతిపార్థివస్తయో । ర్నిర్గమాయపురమార్గసత్క్రియాం
తావదాశువిదధేమరుత్సఖైః । సాసపుష్పజలవర్షిభిర్ఘనైః॥ ౩

తౌనిదేశకరణోద్యతౌపితు । ర్ధన్వినౌచరణయోర్నిపేతతుః
భూపతేరపితయోఃప్రవత్స్యతో । ర్నమ్రయోరుపరిబాష్పబిందవః॥ ౪

తౌపితుర్నయనజేనవారిణా । కించిదుక్షితశిఖండకావుభౌ
ధన్వినౌతమృషిమన్వగచ్ఛతాం । పౌరదృష్టికృతమార్గతోరణౌ॥ ౫

లక్ష్మణానుచరమేవరాఘవం । నేతుమైచ్ఛదృషిరిత్యసౌనృపః
ఆశిషంప్రయుయుజేనవాహినీం । సాహిరక్షణవిధౌతయోఃక్షమా॥ ౬

మాతృవర్గచరణస్పృశౌమునే । స్తౌప్రపద్యపదవీంమహౌజసః
రేజతుర్గతివశాత్ప్రవర్తినౌ । భాస్కరస్యమధుమాధవావివ॥ ౭

వీచిలోలభుజయోస్తయోర్గతం । శైశవాచ్చపలమప్యశోభత
తోయదాగమఇవోద్ధ్యభిద్యయో । ర్నామధేయసదృశంవిచేష్టితం॥ ౮

తౌబలాతిబలయోఃప్రభావతో । విద్యయోఃపథిమునిప్రదిష్టయోః
మమ్లతుర్నమణికుట్టిమోచితౌ । మాతృపార్శ్వపరివర్తినావివ॥ ౯

శ్రీ

ర ఘు వం శ ము.

ఏ కా ద శా శ్వా స ము.

—:0:—

గీతములు.

కౌశికుం డొక్కనాఁడు భూ♦కాంతుఁజేరి । కాకపక్షము దాలిచి ♦ క్రాలురాము
యజ్ఞవిఘ్నంబుఁ బాపఁగా ♦ నంపఁగోరెఁ । బ్రాయ మెంచరుఁగా శౌర్య♦వంతులందు॥

బుధుల సేవించు నారాజ ♦ పుంగవుండు । కష్టమునఁగన్న రాము ల♦క్ష్మణునితోడఁ
బనిచె మునివెంటఁ గోరినఁ ♦ బ్రాణమైన । నియ్యకుందురె రఘువంశ♦నృపతులెపుడు॥

వార లరుగఁగఁ బురరాజ ♦ పథము నెల్ల । నృపుఁడు గైసేయ నానతి ♦ యిడినతోనె
వాయువును మిత్రుఁగాఁగొని ♦ వారిదములు । పుష్పజలవృష్టి విభునాజ్ఞఁ♦ బూర్తిసేసె॥

చాపములఁ దాల్చి పితృనాజ్ఞ ♦ సలుపనున్న । వారువ్రాలిరి యాతని ♦ పాదములను
భూపతియు నట్లు నమ్రులై ♦ మ్రొక్కియున్న । సుతులపై బాష్పబిందుల♦వితతిరాల్చె॥

తండ్రికన్నీటఁ గూకటుల్ ♦ దడిసినట్టి । చాపములఁ దాల్చినట్టియా ♦ జనపసుతులు
పౌరదృక్పాళి పురమార్గ ♦ తోరణాళి । గాఁగ నాఋషి వెంటను ♦ గదలిరపుడు॥ ౫

వెంటఁ గొని చన సౌమిత్రి ♦ వెంటనుండు । రాము నేకోరె ఋషిగాన ♦ రాజమౌళి
యిడెను దీవెన సేనల ♦ నిడక వెంట । నదియె చాలును రక్షింప ♦ నంచునెంచి॥ ౬

మాతల పదాబ్జముల నంటి ♦ మౌనివరుని । చండతేజుని పథమునఁ ♦ జనెడువారు
మించి రవిగతిఁ బట్టి వ ♦ ర్తించుచుండు । దివ్యమధుమాధవములట్లు ♦ తేజరిలిరి॥ ౭

ఊర్మ్యభిద్యావ్యక్తపదముల ♦ నొప్పునట్టి । వర్షకాలపుఁ జేష్టకుఁ ♦ బాటియగుచుఁ
దరఁగలట్టులు చంచల ♦ తరములైన । బాహువుల చాపలం బొప్పె ♦ బాల్యమగుట॥ ౮

బలయు నతిబలయను విద్య ♦ లెలమితోడ । మౌని యొసఁగినఁద్రోవఁద♦న్మంత్రమహిమ
పరమణిస్థలి విహరించు ♦ బాలురయ్యుఁ । బడలకుండిరి తమతల్లి ♦ కడనుబోలె॥ ౯

పూర్వవృత్తకథితైఃపురావిదః । సానుజఃపితృసఖస్యరాఘవః
ఉహ్యమానఇవవాహనోచితః । పాదచారమపినవ్యభావయత్॥ ౧౦

తౌసరాంసిరసవద్భిరమ్బుభిః । కూజితైఃశ్రుతిసుఖైఃపతత్రిణః
వాయవఃసురభిపుష్పరేణుభి । శ్ఛాయయాచజలదాఃసిషేవిరే॥ ౧౧

నాంభసాంకమలశోభినాంతథా । శాఖినాంనచపరిశ్రమచ్ఛిదాం
దర్శనేనలఘునాయథాతయోః । ప్రీతిమాపురుభయోస్తపస్వినః॥ ౧౨

స్థాణుదగ్ధవపుషస్తపోవనం । ప్రాప్యదాశరథిరాత్తకార్ముకః
విగ్రహేణమదనస్యచారుణా । సోభవత్ప్రతినిధిర్నకర్మణా॥ ౧౩

తౌసుకేతుసుతయాఖిలీకృతే । కౌశికాద్విదితశాపయాపథి
నిన్యతుఃస్థలనివేశితాటనీ । లీలయైవధనుషీఅధిజ్యతాం॥ ౧౪

జ్యానినాదమథగృహ్ణతీతయోః । ప్రాదురాసబహుళక్షపాచ్ఛవిః
తాటకాచలకపాలకుండలా । కాలికేవనిబిడాబలాకినీ॥ ౧౫

తీవ్రవేగధుతమార్గవృక్షయా । ప్రేతచీవరవసాస్వనోగ్రయా
అభ్యభావిభరతాగ్రజస్తయా । వాత్యయేవపితృకాననోత్థయా॥ ౧౬

ఉద్యతైకభుజయష్టిమాయతీం । శ్రోణిలంబిపురుషాంత్రమేఖలాం
తాంవిలోక్యవనితావధేఘృణాం । పత్త్రిణాసహముమోచరాఘవః॥ ౧౭

యచ్చకారవివరంశిలాఘనే । తాటకోరసిసరామసాయకః
అప్రవిష్టవిషయస్యరక్షసాం । ద్వారతామగమదంతకస్యతత్॥ ౧౮

బాణభిన్నహృదయానిపేతుషీ । సాస్వకాననభువంనకేవలాం
విష్టపత్రయపరాజయస్థిరాం । రావణశ్రియమపివ్యకంపయత్॥ ౧౯

రామమన్మథశరేణతాడితా । దుస్సహేనహృదయేనిశాచరీ
గంధవద్రుధిరచందనోక్షితా । జీవితేశవసతింజగామసా॥ ౨౦

నైఋతఘ్నమథమంత్రవన్మునేః । ప్రాపదస్త్రమవదానతోషితాత్
జ్యోతిరింధననిపాతిభాస్కరాత్ । సూర్యకాంతఇవతాటకాంతకః॥ ౨౧

వామనాశ్రమపదంతతఃపరం । పావనంశ్రుతమృషేరుపేయివాన్
ఉన్మనాఃప్రథమజన్మచేష్టితాన్ । యస్మరన్నపిబభూవరాఘవః॥ ౨౨

వాహనంబుల కలవాటు ♦ పడినరాముఁ । డనుజునింగూడి కాల్నడ ♦ నరుగుచున్నఁ
జిత్రసఖుఁడు పూర్వచారిత్ర ♦ విదుఁడు దెలుపు । కథల నాయాసమెఱుఁగక ♦ పథమునడచె॥

రుచిరుచిరవారిచేత స ♦ రోవరములు । హారికూజితములచే వి ♦ హంగమములు
శాఖలతాంతరజముచే ♦ మారుతములు । నీడచే మేఘములు గొల్చె ♦ నృపతిసుతుల॥

జలజముల నొప్పు జలముల ♦ వలనఁగాని । బహులికను దీప్చు తరువుల ♦ వలనఁగాని
తాపసులు వారిదర్శనో ♦ త్సవమువలన । గన్న సంప్రీతి నెప్పుడుఁ ♦ గాంచలేదు॥ ౧౨

హరనయనదగ్ధ మదనుని ♦ యాశ్రమంబు । చేత ధనువున్న రాముఁడు ♦ సేరియచటఁ
గార్యములఁగాక సుందర ♦ కాయమునను । మరుని ప్రతినిధియో యన ♦ వఱలెనంత॥

ప్రీతి ముని తెల్పినట్టి సు ♦ కేతుతనయ । శాపహతచేరి చెఱచిన ♦ యాపథమున
మోపి కోటుల నిలవీఁదఁ ♦ జాపయుగము । నెక్కువెట్టిరి లీల నృ ♦ పేంద్రసుతులు॥

వీనులను బున్కపోగులు ♦ వ్రేలుచుండ । బహుళరాత్రిని బోలెడు ♦ వన్నెగల్గి
బకచయముతోడి మేఘాళి ♦ భాతిఁదోఁచె । నెదుటఁదాటక వారిటం♦కృతి గ్రహించి॥

వేగభరమున నృత్యముల్ ♦ విఱిగిపడఁగఁ । బీనుఁగుల మీఁది పేలికల్ ♦ మేనఁదాల్చి
ప్రేతభూమిని లేచెడు ♦ వాతమట్టు । లార్చుచును వచ్చి రాము నె♦దిర్చెనసుర॥ ౧౬

కట్టునలె నెత్తియున్నట్టి ♦ కరముదాని । వ్రేలుపేర్వుల మొలనూలు ♦ గాలిబదానిఁ
గాంచి రాముఁడు విడిచెను ♦ గఱకుటమ్ము । తోడ స్త్రీవధఁ గలదయఁ♦గూడనపుడు॥

రాత్రిఁబోలిన తాటకో ♦ రస్థలమున । రాముబాణంబు సల్పిన ♦ రంధ్రమరయ
నింతవఱకును రాక్షస ♦ ప్రాంతమందుఁ । జొరనియమునకు ద్వారంబు ♦ కరణినొప్పె॥

శరదళిత వక్ష యిట్టిది ♦ ధరణిఁబడిన । దానికానన భూమిమా ♦ త్రమెమ్మగాక
త్రిజగముల గెల్చి తిరమయి ♦ తేజరిలిన । పదితలలవాని సిరియుఁ గం ♦ పంబునొందె॥

ఆ నిశాచరి సహియింప ♦ రానిరామ । కామశరమున హృదయంబు ♦ ఘాతమొంది
గంధయుత రక్తచందన ♦ గంధమలఁది । జీవితేశు నివాసంబుఁ ♦ జేరసరిగె॥ ౨౦

కడఁకమెచ్చినమునినుండి ♦ పడసి రాముఁ । డసురలనుజంపుమంత్రియు ♦ తాస్త్రమపుడు
సూర్యకాంతపు శిల తాను ♦ సూర్యునుండి । కాష్ఠములఁగాల్చు కాంతిని ♦ గాంచునట్లు॥

అంత ఋషిచేత వినియుండి ♦ యమలమైన । భవ్యతరవామ నాశ్రమ ♦ పదముఁజేరి
పూర్వజన్మస్మరణముదాఁ ♦ బొందకున్న । నెంతియును రాముఁ డుత్సాహ ♦ వంతుఁడయ్యె॥

ఏకాదశః సర్గః

ఆససాదమునిరాత్మనస్తతః । శిష్యవర్గపరికల్పితార్హణం
బద్ధపల్లవపుటాంజలిద్రుమం । దర్శనోన్ముఖమృగంతపోవనం॥ ౨౩

తత్రదీక్షితమృషింరరక్షతు । ర్విఘ్నతోదశరథాత్మజౌశరైః
లోకమంధతమసాత్క్రమోదితౌ । రశ్మిభిఃశశిదివాకరావివ॥ ౨౪

వీక్ష్యవేదిమథరక్తబిందుభి । ర్బంధుజీవపృథుభిఃప్రదూషితాం
సంభ్రమోభవదపోఢకర్మణా । మృత్విజాంచ్యుతవికంకతస్రుచాం॥ ౨౫

ఉన్ముఖఃసపదిలక్ష్మణాగ్రజో । బాణమాశ్రయముఖాత్సముద్ధరన్
రక్షసాంబలమపశ్యదంబరే । గృధ్రపక్షపవనేరితధ్వజం॥ ౨౬

తత్రయావధిపతీమఖద్విషా । తౌశరవ్యమకరోత్సనేతరాం
కింమహోరగవిసర్పివిక్రమో । రాజిలేషుగరుడఃప్రవర్తతే॥ ౨౭

సోస్త్రముగ్రజవమస్త్రకోవిదః । సందధేధనుషివాయుదైవతం
తేనశైలగురుమప్యపాతయత్ । పాండుపత్రమివతాటకాసుతం॥ ౨౮

యఃసుబాహురితిరాక్షసోపర । స్తత్రతత్రవిససర్పమాయయా
తంక్షురప్రశకలీకృతంకృతీ । పత్త్రిణాంవ్యభజదాశ్రమాద్బహిః॥ ౨౯

ఇత్యపాస్తమఖవిఘ్నయోస్తయోః । సాంయుగీనమభినంద్యవిక్రమం
ఋత్విజఃకులపతేర్యథాక్రమం । వాగ్యతస్యనిరవర్తయన్క్రియాః॥ ౩౦

తౌప్రణామచలకాకపక్షకౌ । భ్రాతరావవభృథాప్లుతోమునిః
ఆశిషామనుపదంసమస్పృశ । ద్దర్భపాటితతలేనపాణినా॥ ౩౧

తంన్యమంత్రయతసంభృతక్రతు । ర్మైథిలఃసమిథిలాంవ్రజన్వశీ
రాఘవావపినినాయబిభ్రతౌ । తద్ధనుఃశ్రవణజం కుతూహలం॥ ౩౨

తైఃశివేషువసతిర్గతాధ్వభిః । సాయమాశ్రమతరుష్వగృహ్యత
యేషుదీర్ఘతపసఃపరిగ్రహో । వాసవక్షణకలత్రతాంయయౌ॥ ౩౩

ప్రత్యపద్యతచిరాయయత్పున । శ్చారుగౌతమవధూఃశిలామయీ
స్వంవపుఃసకిలకిల్బిషచ్ఛిదాం । రామపాదరజసామనుగ్రహః॥ ౩౪

రాఘవాన్వితముపస్థితంమునిం । తంనిశమ్యజనకోజనేశ్వరః
అర్ఘకామసహితంసపర్యయా । దేహబద్ధమివధర్మమభ్యగాత్॥ ౩౫

అర్చకయి శిష్యులిడిన పు ♦ ష్పాదికములఁ । బల్లవాంజలిఁ గూర్చిన ♦ పాదపములఁ
జూడ మోముల నెత్తిన ♦ లేడిగములఁ । దనరు తనయాశ్రమముఁ జేరె ♦ మునివరుండు॥

దశరథాత్మజులట దీక్షఁ ♦ దనరు ఋషిని । విఘ్నములనుండి కాచిరి ♦ విశిఖములను
గ్రమముగాఁ దోఁచి శశిరవుల్ ♦ దమమునుండి । కిరణముల చేత జగముర ♦ క్షించుమాడ్కి॥

వేదిమంకెన పూలంత ♦ పెద్దవైన । నెత్తుబొట్టులచే నప ♦ విత్రమైనఁ
జూచియట్టె వికంకత ♦ సుస్రుక్కులెడలి । స్వక్రియలు మాని ఋత్విజుల్ ♦ భయముపడిరి॥

అపుడు రాముఁడు పాదినుండి ♦ యాశుగంబు । దీనిమోమెత్తి దివికేఁదా ♦ దృష్టిఁ జూపి
గ్రద్దలాడింను ఱెక్కల ♦ గాలిఁ గదలు । పడగలను గల్గు దనుజుల ♦ దడముఁ గాంచె॥

యజ్ఞరిపులగు వారిలో ♦ నధిపులైన । వారిగుఱిపెట్టె రాముండు ♦ వదలిపరుల
ఘనభుజంగాళి కడరెడు ♦ గరుడుఁడెందు । నీటిపాముల మీఁదికి ♦ ధాటియిడునె॥

అస్త్రకోవిదుఁడగు రాముఁ ♦ డమితజవము । గలుగు ననిలాస్త్రమును గూర్చెఁ ♦ గార్ముకమున
దానిచేఁ గొండ బరువుఁడు ♦ తాటకేయుఁ । డవనిమీఁదను బడెఁ బండు ♦ టాకువోలె॥

అంతట సుబాహు వనియెడు ♦ నన్యదనుజుఁ । డేదిమాయల నటునిటుఁ ♦ దిరుగువాని
రాముఁడేడైటఁ జెక్కెత్తు ♦ రపమునను । వనికి నవల ఖగాళికిఁ ♦ బంచిపెట్టె॥ ౨౯

కులపతియు మానియైనట్టి ♦ కుశికపుత్రు । యజ్ఞ విఘ్నముఁ బాపి య ♦ థార్థ విధిని
గ్రతువు నెఱవేరఁ జేసిన ♦ రాజసుతుల । యాజి తేజంబుఁ గొనియాడె ♦ యాజకాళి॥

కదలఁగాఁ గాక పక్షముల్ ♦ కాళ్ల కెఱఁగు । నన్నదమ్ముల దీవించి ♦ హర్షమునను
దర్భనొఱసిన యఱచేతఁ ♦ దనువులంటె । నవభృథస్నాన మొనరించి ♦ యలరుమౌళి॥

యజ్ఞమొనరింప సంసిద్ధుఁ ♦ డైనజనకు । ప్రార్థనంబున మిథిలకు ♦ నరుగుమౌని
తాము విన్నట్టి జనకుని ♦ ధనువుఁ జూడ । వేడ్కపడు రాఘవులఁ గూడ ♦ వెంటఁ గొనియె॥

నడచి మార్గంబు సాయంత ♦ నమున వారు । వరతపోధను గౌతము ♦ పత్నిక్షణము
శతమ్రని కళత్రమైన యా ♦ శ్రమమునందుఁ । దరుల క్రింద వసించిరి ♦ కరముఁ బ్రీతి॥

ఎంతయో కాలముగ శిలా ♦ కృతినినున్న । గౌతముని భార్య మరల సం ♦ ప్రీతి మెఱయ
నఘహరంబగు రాముపా ♦ దారవింద । రజముచేఁ గాంచెనటఁ దన ♦ రమ్యతనువు॥ ౩౪

మౌని యరుదెంచె రామల ♦ క్ష్మణులతోడ । నసఁగ వినిచనె నెదురుగ ♦ జనకనృపతి
నర్ఘ్యకాద్యు సమేత ధ ♦ ర్మ్యవతార । మనఁగ నొప్పెడు ఋషిశీర్ష ♦ ర్ఘ్యమ్ముగొనుచు॥

ఏకాదశః సర్గః

తౌ విదేహనగరీనివాసినాం । గాం గతావివ దివః పునర్వసూ
మన్యతే స్మ పిబతాం విలోచనైః । పక్ష్మపాతమపి వంచనాం మనః॥ ౩౬

యూపవత్యవసితే క్రియావిధౌ । కాలవిత్కుశికవంశవర్ధనః
రామమిష్వసనదర్శనోత్సుకం । మైథిలాయ కథయాంబభూవ సః॥ ౩౭

తస్య వీక్ష్య లలితం వపుః శిశోః । పార్థివః ప్రథితవంశజన్మనః
స్వం విచింత్య చ ధనుర్దురానమం । పీడితో దుహితృశుల్కసంస్థయా॥ ౩౮

అబ్రవీచ్చ భగవన్ మతంగజై । ర్యద్బృహద్భిరపి కర్మదుష్కరం
తత్ర నాహమనుమంతుముత్సహే । మోఘవృత్తి కలభస్య చేష్టితం॥ ౩౯

హ్రేపితా హి బహవో నరేశ్వరా । స్తేన తాత ధనుషా ధనుర్భృతః
జ్యానిఘాతకఠినత్వచో భుజాన్ । స్వాన్ విధూయ ధిగితి ప్రతస్థిరే॥ ౪౦

ప్రత్యువాచ తమృషిర్నిశమ్యతాం । సారతోఽయమథవా కృతం గిరా
చాప ఏవ భవతో భవిష్యతి । వ్యక్తశక్తిరశనిర్గిరావివ॥ ౪౧

ఏవమాప్తవచనాత్స పౌరుషం । కాకపక్షకధరేఽపి రాఘవే
శ్రద్దధే త్రిదశగోపమాత్రకే । దాహశక్తిమివ కృష్ణవర్త్మని॥ ౪౨

వ్యాదిదేశ గణశోఽథ పార్శ్వగాన్ । కార్ముకాభిహరణాయ మైథిలః
తైజసస్య ధనుషః ప్రవృత్తయే । తోయదానివ సహస్రలోచనః॥ ౪౩

తత్ప్రసుప్తభుజగేంద్రభీషణం । వీక్ష్య దాశరథిరాదదే ధనుః
విద్రుతక్రతుమృగానుసారిణం । యేన బాణమసృజద్వృషధ్వజః॥ ౪౪

ఆతతజ్యమకరోత్స సంసదా । విస్మయస్తిమితనేత్రమీక్షితః
శైలసారమపి నాతియత్నతః । పుష్పచాపమివ పేశలం స్మరః॥ ౪౫

భజ్యమానమతిమాత్రకర్షణాత్ । తేన వజ్రపరుషస్వనం ధనుః
భార్గవాయ దృఢమన్యవే పునః । క్షత్రముద్యతమివ న్యవేదయత్॥ ౪౬

దృష్టసారమథ రుద్రకార్ముకే । వీర్యశుల్కమభినంద్య మైథిలః
రాఘవాయ తనయామయోనిజాం । పార్థివః శ్రియమివ న్యవేదయత్॥ ౪౭

మైథిలః సపది సత్యసంగరో । రాఘవాయ తనయామయోనిజాం
సన్నిధౌ ద్యుతిమతస్తపోనిధే । రగ్నిసాక్షిక ఇవాతిసృష్టవాన్॥ ౪౮

అవ్విదేహులు దివినుండి ♦ యవనిదిగిన । యప్పునర్వసులను బోలి ♦ యలరుచుండు
రాఘవుల రూపులను గంటఁ ♦ దాఁ విరవుఁడు । వంచకములని తమకెప్ప ♦ పాట్లనెంచి॥

యూపవతియయి క్రతువంత ♦ మొందఁగాంచి । సమయవిదుఁడైనకుశికవం♦శప్రసూతి
కార్ముకముచూడ రాముని ♦ కౌతుకంబు । నెఱుఁగఁ జేసెను జనక పృ ♦ థ్వీశునకును॥

ఖ్యాత వంశమ్ములోఁ బుట్టి ♦ కొ్రిలు నృపతి । తనయునిమనోహరంబైన♦తనువుఁజూచి
వంచ దుస్సాధ్య మైన చా♦పముదలంచి। పుత్త్రియుంకువకెంతయుఁ ♦ బొక్కె విభుఁడు॥

గంధ సింధురమునకును ♦ గష్టమైన । పనులబాలగజంబుదా ♦ న్వర్థముగను
గడఁగుటకు నేను సమ్మతి ♦ నిడఁగలేను । వినుఁడు మౌనీంద్ర యని వేఁడు♦విన్నవించె॥

ఎందఱో చాపధరులగు ♦ నృపులువచ్చి । భంగపడి దీనిచే గుణ ♦ ప్రతినిఘాత
పటల కఠినతరాత్మీయ ♦ బాహుబలముఁ । దెగడికొంచేగి రనియును ♦ దెలిపె నతఁడు॥

అనుఁడు మునిపల్కె వినుమీతఁ ♦ డమితబలుఁడు । పలుకులేటికి నీచాప ♦ బలమునెల్లఁ
బట్టి పరికించుఁ దనబాహు ♦ బలముచేత । మించి పిడుగ్రుదులను బరీ ♦ క్షించునట్లు॥

అవనిమిఱుఁగురు పురుగంత ♦ యగ్ని యందు । దాహశక్తి యనంతమై ♦ తనరుకరణి
నమితమా తేజమబ్బాలు ♦ నందునుండు । ననుమ నృపుఁడెంచెనాప్తుఁడౌ ♦ మునివచింప॥

అనుచరుల గుంపు గుంపుగ ♦ నంపెనపుడు । తనదు బాణాసనము దేఁగ ♦ జనకనృపతి
వేయికన్నులు గలవాఁడు ♦ తోయదముల । మించు విలుఁదెమ్మనికయి ♦ పంచునట్లు॥

సుప్త ఫణిపతి గతిభీతిఁ ♦ జూపునట్టి । వీడి కర్తువును బాలెమ ♦ లేడులకును
దివ్యశరమును హరుఁడు సం ♦ ధించినట్టి । చాపమీక్షించి చేపట్టె ♦ భూపుపట్టి॥ ౭౭

రెప్పవేయక నివ్వెఱ ♦ నృపకుమారు । సభ్యులందఱు వీక్షింప ♦ సరసగతిని
గొండబరువుండు ధనువున ♦ గుణముఁగూర్చె । వేడ్కవిరివింట మరుఁడెక్కు♦వెట్టునట్లు॥

రాముఁడెక్కువగా నీడ్వ ♦ వ్రక్కలగుచు । నుఱుమినట్టులు ధ్వనిచేసె ♦ హరునిధనువు
బద్ధవైరంబు పూనిన ♦ భార్గవునకు । క్షత్రమిదె పుట్టె మఱియని ♦ చాటుకరణి॥ ౭౮

భగ్నని ధనువున రాముని ♦ బలముఁజూచి । శౌర్యశుల్కముఁ గొనియాడి ♦ జనకనృపతి
యతని కిచ్చెదనని తెల్పె ♦ సుతనుహితను । రమకుఁదుల్యను సీతను ♦ రమ్యగుణను॥ ౭౯॥

తనదుపుత్త్రినయోనిజఁ ♦ దత్క్షణంబ । సత్యసంధుఁడుజనకుఁడు ♦ శౌర్యనిధికి!
రామచంద్రునకత్తపో ♦ ధాముసెదుట । నగ్నియెదుటనువలెనిచ్చె ♦ హర్షమతిని॥ ౮౦

ప్రాహిణోచ్చ మహితం మహాద్యుతిః । కోసలాధిపతయే పురోధసం
భృత్యభావి దుహితుః పరిగ్రహా । ద్దిశ్యతాం కులమిదం నిమేరితి॥ ౪౯

అన్వియేష సదృశీం స చ స్నుషాం । ప్రాప చైన మనుకూలవాగ్ద్విజః
సద్య ఏవ సుకృతాం హి పచ్యతే । కల్పవృక్షఫలధర్మి కాంక్షితం॥ ౫౦

తస్య కల్పితపురస్క్రియావిధేః । శుశ్రువాన్ వచన మగ్రజన్మనః
ఉచ్చచాల బలభిత్సఖో వశీ । సైన్యరేణుముషితార్కదీధితిః॥ ౫౧

ఆససాద మిథిలాం స వేష్టయన్ । పీడితోపవనపాదపాం బలైః
ప్రీతిరోధ మసహిష్ట సా పురీ । స్త్రీవ కాంతపరిభోగ మాయతం॥ ౫౨

తౌ సమేత్య సమయే స్థితావుభౌ । భూపతీ వరుణవాసవోపమౌ
కన్యకాతనయకౌతుకక్రియాం । స్వప్రభావసదృశీం వితేనతుః॥ ౫౩

పార్థివీ ముదవహ ద్రఘూద్వహో । లక్ష్మణ స్తదనుజా మథోర్మిళాం
యౌ తయో రవరజౌ వరౌజసౌ । తౌ కుశధ్వజసుతే సుమధ్యమే॥ ౫౪

తే చతుర్థసహితా స్త్రయో బభుః । సూనవో నవవధూపరిగ్రహాః
సామదానవిధిభేదనిగ్రహాః । సిద్ధిమంత ఇవ తస్య భూపతేః॥ ౫౫

తా నరాధిపసుతా నృపాత్మజై । స్తే చ తాభి రగమన్ కృతార్థతాం
సోభవద్వరవధూసమాగమః । ప్రత్యయప్రకృతియోగసన్నిభః॥ ౫౬

ఏవ మాత్తరతి రాత్మసంభవాం । స్తాన్నివేశ్య చతురోపి తత్ర సః
అధ్వసు త్రిషు విసృష్టమైథిలః । స్వాం పురీం దశరథో న్యవర్తత॥ ౫౭

తస్య జాతు మరుతః ప్రతీపగా । వర్త్మసు ధ్వజతరుప్రమాథినః
చిక్లిశు ర్భృశతయా వరూథినీ । ముత్తటా ఇవ నదీరయాః స్థలీం॥ ౫౮

లక్ష్యతే స్మ తదనంతరం రవి । ర్బద్ధభీమపరివేషమండలః
వైనతేయశమితస్య భోగినో । భోగవేష్టిత ఇవ చ్యుతో మణిః॥ ౫౯

శ్యేనపక్షపరిధూసరాలకాః । సాంధ్యమేఘరుధిరార్ద్రవాససః
అంగనా ఇవ రజస్వలా దిశో । నో బభూవు రవలోకనక్షమాః॥ ౬౦

భాస్కరశ్చ దిశ మధ్యువాస యాం । తాం శ్రితాః ప్రతిభయం వవాశిరే
క్షత్రశోణితపితృక్రియోచితం । చోదయంత్య ఇవ భార్గవం శివాః॥ ౬౧

నిమికులపుఁగన్యకనుమీరు ♦ నెమ్మిమీఱఁ । గోడలుగఁగొండుభృత్యుని ♦ కోర్కెపండు
ననుచు దశరథునకుఁ దెల్ప ♦ ననిచెఁ బూజ్యుఁ । దనపురోహితుజనకుఁ డు♦దారయశుఁడు॥

తగినకోడలివెదకెడు ♦ దశరథేశుఁ । జేరె ననుకూలముగను వ♦చించుద్విజుఁడు
కల్పవృక్షఫలములట్లు ♦ కాంక్షితంబు । తలఁచినంతనెపండదే ♦ ధన్యులకును॥ ౫౦

అర్చితుండైన విప్రవా♦క్యములకలరి । యిందిరసఖుఁడును వశియకా న♦రేంద్రమాళి
యేఁచి సైన్యంబులరుగుచో ♦ లేచుదుమ్ము । తరణికిరణాళిఁగప్పఁగాఁ ♦ దరలెవేడ్క॥ ౫౧

చేరెమిథిలను జుట్టును ♦ సేనవిడిసి । పీడలోనరించెఁ దోఁటల ♦ వృక్షములకుఁ
గ్రీతినిడుబాధకోర్చెఁ బు♦రీమతల్లి । యువతిపతిచేష్టలకును దా♦నోర్చునట్లు॥ ౫౨

అన్నియాచారములెఱింగి ♦ యున్నవారు । వజ్రివరుణులఁబోలెడు ♦ వారునృపులు
చేరియిర్వురు పెండ్లిండ్లు ♦ సేసిరపుడు । పుత్త్రిపుత్త్రికలకుఁదగు ♦ భూరిమహిమ॥ ౫౩

అవనిజను రాముఁ డామెకు ♦ ననుజయైన । యూర్మిళను లక్ష్మణుఁడు శౌర్య ♦ మొప్పువారు
వారియనుజన్మలాకుశ♦ధ్వజునినుతల । నిర్వురను మధ్యలఁ బరిగ్ర♦హించిరెలమి॥ ౫౪

నవవధూయుక్తులైన నం♦దనులునల్వు । రామహీధవుఫలయుత ♦ సామదాన
భేదదండమ్ములనియెడు ♦ భేదములను । జెలఁగెడునుపాయములఁబోలి ♦ యలరిరపుడు॥

రాచకన్నెలు మఱియును ♦ రాజసుతులు । వడసిరికృతార్థతను పర♦స్పరముఁగూడి
యవ్వధూవరపూజ్య స♦మాగమంబు । ప్రకృతియును బ్రత్యయముగూడు ♦ పగిదిమెఱసె॥

ఇట్లు లనురాగవంతులై ♦ యొసఁగుసుతుల । నల్వురకుఁబెండ్లిగావించి ♦ చెల్వమీఱ
మూఁడుదినములదారితో ♦ వీడిజనకుఁ । దరలెఁ దనపురమునుబట్టి ♦ దశరథుండు॥ ౫౭

ఎంతయును జండమారుత ♦ మెదురువీచి । ధ్వజతరుల నేలఁ బడవైచి ♦ దారియందు
దడములను జిక్కువెట్టెను ♦ దటముమీఱి । పొలములనుముంచు నయ్యేటి♦పోటుమాడ్కి॥

అంత భయమిడు కోటతో ♦ నంబరమునఁ । గానుపించెను భానుండు ♦ వైనతేయు
వలన మృతిఁగన్న ఫణి తన ♦ ఫణపుమణిని । బెట్టితాఁ జుట్టిపడినట్టి ♦ విధము దోఁప॥

శ్యేనపక్షాళి మూసిన ♦ చికురములుగ । సంజమబ్బులు రక్తవ ♦ స్త్రములుగాఁగఁ
గన రజస్వలలైన యం♦గనల పగిదిఁ । గడలుకనుఁగొన యోగ్యముల్ ♦ గాకయుండె॥

అర్కుఁడు వసించి యరిగిన ♦ యట్టిదిక్కు । నందు భీకరముగ నక్క ♦ లఱవఁజొచ్చె
క్షత్త్రరక్తంబుచేఁ బిత్రు ♦ కార్యములను । జేయు భార్గవు రమ్మని ♦ చీరునట్లు॥ ౬౧

తత్ర్పతీపపవనాదివైకృతం । పే్రక్ష్యశాంతిమధికృత్యకృత్యవిత్
అన్వయుంక్తగురుమీశ్వరఃక్షితేః । స్వంతమిత్యలఘయత్సతద్వ్యథామ్॥ ౬౨

తేజసఃసపదిరాశిరుత్థితః । ప్రాదురాసకిలవాహినీముఖే
యఃప్రమృజ్యనయనానిసైనికై । ర్లక్షణీయపురుషాకృతిశ్చిరాత్॥ ౬౩

పిత్ర్యమంశముపవీతలక్షణం । మాతృకంచధనురూర్జితందధత్
యఃససోమఇవఘర్మదీధితిః । సద్విజిహ్వఇవచందనద్రుమః॥ ౬౪

యేనరోషపరుషాత్మనఃపితుః । శాసనేస్థితిభిదోపితస్థుషా
వేపమానజననీశిరచ్ఛిదా । ప్రాగజీయతఘృణాతతోమహీ॥ ౬౫

అక్షబీజవలయేననిర్బభౌ । దక్షిణశ్రవణసంస్థితేనయః
క్షత్రియాంతకరణైకవింశతే । ర్వ్యాజపూర్వగణనామివోద్వహన్॥ ౬౬

తంపితుర్వధభవేనమన్యునా । రాజవంశనిధనాయదీక్షితం
బాలసూనురవలోక్యభార్గవం । స్వాందశాంచవిషసాదపార్థివః॥ ౬౭

నామరామఇతితుల్యమాత్మజే । వర్తమానమహితేచదారుణే
హృద్యమస్యభయదాపిచాభవ । ద్రత్నజాతమివహారసర్పయోః॥ ౬౮

అర్ఘ్యమర్ఘ్యమితివాదినంనృపం । సోనవేక్ష్యభరతాగ్రజోయతః
క్షత్రకోపదహనార్చిషంతతః । సందధేదృశముదగ్రతారకాం॥ ౬౯

తేనకార్ముకనిషక్తముష్టినా । రాఘవోవిగతభీఃపురోగతః
అంగులీవివరచారిణంశరం । కుర్వతానిజగదేయుయుత్సునా॥ ౭౦

క్షత్రజాతమపకారవైరిమే । తన్నిహత్యబహుశఃశమంగతః
సుప్తసర్పఇవదండఘట్టనా । ద్రోషితోస్మితవవిక్రమశ్రవాత్॥ ౭౧

మైథిలస్యధనురన్యపార్థివై । స్త్వంకిలానమితపూర్వమక్షిణోః
తన్నిశమ్యభవతాసమర్థయే । వీర్యశృంగమివభగ్నమాత్మనః॥ ౭౨

అన్యదాజగతిరామఇత్యయం । శబ్దఉచ్చరితఏవమామగాత్
వ్రీడమావహతిమేససంప్రతి । వ్యస్తవృత్తిరుదయోన్ముఖేత్వయి॥ ౭౩

బిభ్రతోస్త్రమచలేప్యకుంఠితం । ద్వౌరిపూమమమతౌసమాగసౌ
ధేనువత్సహరణాచ్చహైహయ । స్త్వంచకీర్తిమపహర్తుముద్యతః॥ ౭౪

గాలి మొదలగు దుర్నిమి ♦ త్తాళిఁ జూచి । శాంతిఁ గూరిచి గురుని భూ ♦ జానియడుగఁ
గడకు శుభమగునని తెల్పి ♦ కార్యవిదుని । చింత తగ్గించెఁ గొంత వ ♦ సిష్ఠమౌని॥ ౬౨

అంత క్షణమాత్రమునను సై ♦ న్యములముందు । నగపడియె గొప్ప తేజ మ ♦ త్యద్భుతముగ
నలిమికొని కన్నులను సైని ♦ కులు గనంగ । నెట్టకేలకుఁ బూరుషా ♦ కృతిగఁ దోఁచె॥ ౬౩

సోముతోఁ గూడియున్నట్టి ♦ సూర్యుపగిది । భుజగముండెడు చందన ♦ భూజమట్లు
జనకు నంశము చూపెడు ♦ జన్నిదంబుఁ । దల్లియంశపు ధనువును ♦ దాల్చినట్టి॥ ౬౪

అల్కఁ గఠినంపు మతిని మ ♦ ర్యాదదప్పి । యున్న జనకుని యాజ్ఞలో ♦ నుండి చనక
శిరమునడఁకెడు తల్లిదౌ ♦ శిరమునఱకి । గెలిచి కరుణను ధారుణి ♦ గెలిచినట్టి॥ ౬౫

ఉర్విలో క్షత్రియుల నిర్వ ♦ దొకమాఱు । తాను జంపిన సంఖ్యను ♦ దలఁపుగొలుప
నమల రుద్రాక్ష మాలయఁ ♦ వ్యాజమునను । దనదు కుడిచెవి మీఁదను ♦ దాల్చినట్టి॥

ఆత్మ పితృవధచేఁ గన్న ♦ యాగ్రహమున । భూపకులములఁ బరిమార్పఁ ♦ బూనినట్టి
భార్గవునిఁ జూచి బాలుఁడౌ ♦ పట్టిఁ జూచి । తనదుపశఁ గూర్చి చింతిల్లె ♦ దశరథుండు॥

పుత్త్రియందును దారుణ ♦ శత్రునందు । వర్తిలెడు రామనామంబు ♦ పార్థివునకుఁ
బ్రియము భయమును గొలిపెను ♦ హృదయమందు । హారఘణులందుమణిజాతి ♦ యట్టులపుడు॥

భార్గవుం డర్ఘ్య మిడెయని ♦ పలుకునృపుని । నైపుమాడక రాముని ♦ నైపుఁబఱపె
మహీపులకు మందు కోపంపు ♦ మంటఁబోలు । వెఱపు గొలిపెడు గ్రుడ్డుల ♦ వేఁడిచూపు॥

పోరునకుఁ గాలుఁద్రవ్వమ ♦ ముష్టిచేతఁ । జాపమునుబట్టి వ్రేళుల ♦ సందులందు
నిషువుగూర్చినభార్గవుం ♦ డెట్టయెదుట । భయపడకయున్నరాముతోఁ ♦ బలికెనిట్లు॥

శత్రుపదమయ్యెనపకృతి ♦ క్షత్రజాతి । దానిఁబల్మఱుగూల్చి శాం ♦ తంబుగనియుఁ
గఱ్ఱదెబ్బనుసుప్తాహి ♦ కనలునట్లు । కనలితిని నీపరాక్ర మా ♦ కర్ణనమున॥ ౭౧

ఇతరనరపతులెన్నరు ♦ నింతవఱకు । వంచియెఱుఁగని జనకుచా ♦ పంబునీవు
విఱువవినియెంచితిని నాదు ♦ విక్రమంబు । శృంగభంగంబుగాంచెనీ ♦ చేతనంచు॥ ౭౨

నోటిలోనుండి రామయన్ ♦ మాటవెడల । లోకమునఁ జెల్లుచుండెను ♦ నాకెమున్న
అట్టి పేరున విపరీత ♦ మైనవృత్తి । నీవువర్ధిల్ల లజ్జ వ ♦ హించినాఁడ॥ ౭౩

అద్రియందును జెడనట్టి ♦ యస్త్రమూను । నాకుసమశత్రులిర్వు రే ♦ లోకమందు
నావుధూడనుగొనిచన్న ♦ హైహయుండు । నావిమలకీర్తిఁగొనను న్న ♦ నీవొకఁడవు॥

క్షత్రియాంతకరణోఽపి విక్రమ । స్తేనమామవతి నాజితే త్వయి
పావకస్య మహిమా సగణ్యతే । కక్ష్వజ్జ్వలతి సాగరేఽపియః॥ ౭౫

విద్ధిచాత్తబలమోజసాహరే । రైశ్వరంధనురభాజియత్త్వయా
ఖాతమూలమనిలో నదీరయైః । పాతయత్యపిమృదుస్తటద్రుమం॥ ౭౬

తన్మదీయమిదమాయుధంజ్యయా । సంగమయ్య సశరంవికృష్యతాం
తిష్ఠతుప్రధన మేవమప్యహం । తుల్యబాహుతరసాజితస్త్వయా॥ ౭౭

కాతరోఽసియదివోద్గతార్చిషా । తర్జితఃపరశుధారయామమ
జ్యానిఘాతకఠినాంగుళిర్వృథా । బధ్యతామభయయాచనాంజలిః॥ ౭౮

ఏవముక్తవతి భీమదర్శనే । భార్గవేస్మితవికంపితాధరః
తద్ధనుర్గ్రహణమేవరాఘవః । ప్రత్యపద్యతసమర్థముత్తరం॥ ౭౯

పూర్వజన్మధనుషా సమాగతః । సోఽతిమాత్రలఘుదర్శనోఽభవత్
కేవలోఽపిసుభగో నవాంబుదః । కింపునస్త్రిదశచాపలాంఛితః॥ ౮౦

తేనభూమినిహితైకకోటితత్ । కార్ముకంచబలినాధిరోపితం
నిష్ప్రభశ్చరిపురాసభూభృతాం । ధూమశేష ఇవధూమకేతనః॥ ౮౧

తావుభావపిపరస్పరస్థితౌ । వర్ధమానపరిహీన తేజసౌ
పశ్యతిస్మజనతా దినాత్యయే । పార్వణౌశశిదివాకరావివ॥ ౮౨

తంకృపామృదురవేక్ష్యభార్గవం । రాఘవఃస్ఖలితవీర్యమాత్మని
స్వంచసంహితమమోఘమాశుగం । వ్యాజహారహరసూనుసన్నిభః॥ ౮౩

నప్రహర్తుమలమస్మినిర్దయం । విప్రఇత్యభిభవత్యపిత్వయి
శంసకింగతిమనేనపత్రిణా । హన్మిలోకముత తేమఖార్జితం॥ ౮౪

ప్రత్యువాచతమృషిర్నతత్త్వత । స్త్వాంనవేద్మిపురుషంపురాతనం
గాంగతస్యతవధామవైష్ణవం । కోపితోహ్యసిమయాదిదృక్షుణా॥ ౮౫

భస్మసాత్కృతవతఃపితృద్విషః । పాత్రసాచ్చవసుధాంససాగరాం
ఆహితోజయవిపర్యయోఽపిమే । శ్లాఘ్యఏవపరమేష్ఠినాత్వయా॥ ౮౬

తద్గతింమతిమతాంవరేప్సితాం । పుణ్యతీర్థగమనాయరక్ష మే
పీడయిష్యతినమాంఖిలీకృతా । స్వర్గపద్ధతిరభోగలోలుపం॥ ౮౭

క్షత్రియులసంహరించిన ♦ శౌర్యమహత్త్వ । గడఁగినిను గెల్వదేని నా♦కిడుసెత్తి
గడ్డిమోపునసెట్టులో ♦ కదలినట్లె । కాలినంగాదె గణియింత్రు ♦ కీలిమహిమ॥ ౭౫
ఎఱుఁగుమీవట్టైత్రుంచిన ♦ యీశుధనువు । హరిబలంబుననిస్సార ♦ మైనదంచు
నేలు వేరులదోలఁచినఁ ♦ దీరతరువు । గూలదే సన్నగాలికిఁ ♦ గూడజగతి॥ ౭౬

నాదుధనువిదెదీనికి ♦ నారితొడిగి । శరముసంధించిలాగుము ♦ సమర మేల
యింతచేసినఁజాలు నే ♦ నెంతునీకు । సమబలునకోడినట్టులు ♦ సంగరమున॥ ౭౭

మంటలెగయుచునుండెడు ♦ మత్కుఠార । ధారకడఁబుచుధైర్యంబు ♦ జాఱనేని
కట్టిగానారిదెబ్బల ♦ గట్టెడిన । వైరిశ్రేణియిటనభయంబు ♦ వేఁడు చెడకు॥ ౭౮

భార్గవుఁడుభీమరూపుఁడు ♦ పలుకనిట్లు । పెదవిచిఱునవ్వుచేతను ♦ గదలనతని
ధనువుగొనెరాఘవుండిదె ♦ తగినయట్టి । యుత్తరంబనియెంచితాఁ ♦ జిత్తమందు॥ ౭౯

తొంటిజన్మంపుఁదనదగు ♦ వింటితోడఁ । గూడిరాఘవుఁడెంతయుఁ ♦ జూడనొప్పెఁ
దొలిమొగిలెచూడసొగసుగాఁ ♦ దోఁచుచుండ నింద్రచాపంబుతోఁగూడ ♦ నెంచఁదర మె॥

ధరణిపైమోపికోటిని ♦ ధనువునందు । భూరిబలుఁడగురాముఁడు ♦ నారితొడుగ
భార్గవుఁడురాజశత్రుఁడు ♦ పరిభఁదొలంగి । పొగయెమిగిలినయగ్గి ♦పగిదినుండె॥

ఉభయులనొకన్య మెదురుగా ♦ నుండివర్థ । మానపరిహీన తేజులై ♦ కానసైరి
చుట్టుఁజూచుచునుండెడు ♦ చూపరులకుఁ । బార్వణదినాంతహిమకర ♦ భానులట్లు॥ ౮౨

స్కందుఁబోలినదశరథ ♦ నందనుండు । వింటమిడివానితనశర ♦ ముంటఁజూచి
తనకునోడినభార్గవు ♦ దశనుజూచి । పరమకరుణార్ద్రహృదయుఁడై ♦ పలికెనిట్లు॥ ౮౩

ఎంతమర్యాదమీఱిన ♦ నీవువిప్రుఁ । డౌటఁ గొట్టనునిన్ను నే ♦ నదయవృత్తి
నెద్దినాశరమున నేయ ♦ నిత్తువిపుడు । గమనమో యాగఫలితలో♦కమ్మొ చెపుమ॥ ౮౪

అనుచుబుషిపల్కెఁబర మేశ ♦ యాదిపురుష । క్షితిగతమువిష్ణుతేజమి ♦ క్షించుకోర్కి
నాగ్రహమునీకుఁగొల్పితి ♦ నంతెకాని । నిన్నెఱుఁగమిచేఁగాదు ♦ నిఖిలవేద్య॥ ౮౫

మజ్జనకశత్రుతతుల భ♦స్మంబుసేసి । వార్ధియుతభూమి పాత్రుల ♦ పశముసేసి
యెంతయుఁగృతార్థుఁడౌనాకు ♦ నీవుగొల్పు । నపజయంబేనిశ్లాఘ్యమే ♦ యగును దేవ॥

పుణ్యతీర్థమ్ములకు నేగ ♦ బుధవరేణ్య । నాదుగమనమ్ముకాపాడి ♦ మోదమిడుము
నాకసౌఖ్యంబునందునా ♦ కాసలేమి । యదిచెడినవంతగల్గ దా♦వంతయైన॥ ౮౬

ప్రత్యపద్యత తథేతి రాఘవః । ప్రాఙ్ముఖశ్చ విససర్జ సాయకం
భార్గవస్య సుకృతోఽపి సోఽభవత్ । స్వర్గమార్గపరిఘో దురత్యయః॥ ౮౮

రాఘవోఽపి చరణౌ తపోనిధేః । క్షమ్యతామితి వదన్ సమస్పృశత్
నిర్జితేషు తరసా తరస్వినాం । శత్రుషు ప్రణతిరేవ కీర్తయే॥ ౮౯

రాజసత్వమవధూయ మాతృకం । పిత్ర్యమస్మి గమితః శమం యదా
నన్వనిందితఫలో మమ త్వయా । నిగ్రహోఽప్యయమనుగ్రహీకృతః॥ ౯౦

సాధయామ్యహమవిఘ్నమస్తు తే । దేవకార్యముపపాదయిష్యతః
ఊచివానితి వచః సలక్ష్మణం । లక్ష్మణాగ్రజమృషిస్తిరోదధే॥ ౯౧

తస్మిన్గతే విజయినం పరిరభ్య రామం
స్నేహాదమన్యత పితా పునరేవ జాతం
తస్యాభవత్క్షణశుచః పరితోషలాభః
కక్షాగ్నిలంఘితతరోరివ వృష్టిపాతః॥ ౯౨

అథ పథి గమయిత్వా క్ఌప్తరమ్యోపకార్యే
కతిచిదవనిపాలః శర్వరీః శర్వకల్పః
పురమవిశదయోధ్యాం మైథిలీదర్శనీనాం
కువలయితగవాక్షాం లోచనైరంగనానాం॥ ౯౩

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవిశ్రీ కాళిదాసకృతౌ
భార్గవవిజయో నామైకాదశః సర్గః.

అట్లయనిరాఘవుండు మ◆హాద్భుతముగఁ | దూర్పుదెసఁజూచిరయమునఁ ◆ దూఁపువదలె
భార్గవుఁడుపుణ్యధనుఁడయ్యు ◆ స్వర్గమార్గ | మతనికెంతయుదుర్గమం ◆ బయ్యెనంత॥ ౮౮

ఆ॥ తపోనిధిచరణంబు ◆ లంటిరాముఁ | డెంతయునునమ్రుఁడై క్షమి ◆ యింపుఁడనుమ
శౌర్యమునుజూపిగెల్చిన ◆ శత్రులందు | వినయమేకదకీర్తికి ◆ విమలపథము॥ ౮౯

జననిసంబంధమగురాజ ◆ సమ్ముఁ దోలఁచి | జనకసంబంధమయినట్టి ◆ శాంతిఁగొలిపి
హితముగాఁగూర్చినావనిం◆దితఫలంబు | నిగ్రహంబయ్యునయ్యె స◆నుగ్రహంబు॥ ౯౦

దేవకార్యమ్ములనుదీర్చు ◆ దివ్యచరిత | యరిగెదనునీకునిర్విఘ్న ◆ మగును గాక
యనుచులక్ష్మణుతోడిరా◆మునకునుడివి | సృష్టిగతికిమునీంద్రుఁ డ◆దృశ్యుఁడయ్యె॥ ౯౧

చ॥ మునియటులేగఁ గన్గొని ◆ మోదముపూర్చినరాము కౌఁగిటన్
జనకుఁడు చేర్చిపట్టికిఁ బు◆నర్జననంబని మెచ్చెఁ బ్రేమమై
వనటయొకింతగాంచిన నృ◆పాలుని కావలిహర్షమెన్నఁగా
వనశిఖితప్తశాఖికగు ◆ వర్షముభాతిగనొప్పె నెంతయున్॥ ౯౨

ఉత్సాహము. దారిగడచియారియపలఁ ◆ దనరుపటగృహంబులన్
భూరిమహిమఁగొన్నిరేలు ◆ పుచ్చి యేఁడుసొచ్చె మా
రారిసముఁడుసీతఁజూచు ◆ నంగనాళినయనముల్
సోరణములఁగల్వపూల ◆ సొగసుఁగననయోధ్యలోన్॥ ౯౩

గద్య.

ఇది శ్రీపరమేశ్వరకరుణాకలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా
బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి
సోమనాథనామధేయప్రణీతంబయిన యాంధ్రరఘువం
శంబునందు భార్గవవిజయంబను నేకాదశా
శ్వాసము సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

ద్వాదశః సర్గః

నిర్విష్ట విషయస్నేహః । సదశాంతముపేయివాన్
ఆసీదాసన్న నిర్వాణః । ప్రదీపార్చిరివోషసి॥ ౧

తంకర్ణ మూలమాగత్య । రామే శ్రీర్న్యస్యతామితి
కైకేయీ శంకయేవాహ । పలితచ్ఛద్మనాజరా॥ ౨

సా పౌరాన్ పౌరకాంతస్య । రామస్యాభ్యుదయశ్రుతిః
ప్రత్యేకం హ్లాదయాం చక్రే । కుల్యోద్యానపాదపాన్॥ ౩

తస్యాభిషేక సంభారం । కల్పితం క్రూరనిశ్చయా
దూషయామాస కైకేయీ । శోకోష్ణైః పార్థివాశ్రుభిః॥ ౪

సాకిలాశ్వాసితా చండీ । భర్త్రా తత్సంశ్రుతౌ వరౌ
ఉద్వవామేంద్రసిక్తా భూ । ర్బిలమగ్నావివోరగౌ॥ ౫

తయోశ్చతుర్దశైకేన । రామం ప్రావ్రాజయత్సమాః
ద్వితీయేన సుత స్యైచ్ఛ । ద్వైధవ్యైకఫలాం శ్రియం॥ ౬

పిత్రా దత్తాం రుదన్ రామః । ప్రాఙ్మహీం ప్రత్యపద్యత
పశ్చాద్వనాయగచ్ఛేతి । తదాజ్ఞాం ముదితోఽగ్రహీత్॥ ౭

దధతో మంగళక్షౌమే । వసానస్యచవల్కలే
దదృశుర్విస్మితాస్తస్య । ముఖరాగం సమంజనాః॥ ౮

స సీతాలక్ష్మణసఖః । సత్యాద్గురు మలోపయన్
వివేశ దండకారణ్యం । ప్రత్యేకంచ సతాం మనః॥ ౯

శ్రీ

రఘువంశము.

ద్వాదశాశ్వాసము.

---:o:---

గీతములు.

పీర్చిచము రెల్లఁ బ్రాభాత ♦ వేళయందు । వత్తి కొన నారనున్న దీ♦పంబుపగిది
సకలవిషయాళి సౌఖ్యంబు ♦ లనుభవించి । మోక్షునికటాంతదశనుండె ♦ భూవిభుండు॥ ౧

వెల్ల నెండు ప్రికలనుమిష ♦ వెట్టిముదిమి । కైకయందలిశంక భూ♦కాంతు చెవికి
మూలమునఁ జేరి సిరిని రా♦మునికినియ్య । మనవి చేయుచున్నదో ♦ యనఁగఁ దోఁచె॥ ౨

పురవనములోని యొక్కొక్క ♦ తరువునకును । గాల్వహర్షంబు గూర్చెడు ♦ కరణినపుడు
శ్రీకరుని రాము పట్టాభి♦షేకవార్త । ప్రజలలో నెల్లవారికిఁ ♦ బ్రమదమిడియె॥ ౩

రామరాజ్యాభిషేక కా♦ర్యములనెల్లఁ । గఠినవిశ్చయురాలైన ♦ కైక చెఱిచెఁ
గడువగపు చేత వెచ్చగాఁ ♦ గారుచుండు । భూమిపాలునికన్నీటి ♦ బొటచేత॥ ౪

ఊరడించెడుపతి కతఁ♦డొసఁగనున్న । రెండువరములవెలిఁబుచ్చెఁ ♦ జండి కైక
వృష్టిఁదడిసినభూమిదా ♦ బిలమునుండి । రెండుపాములవెలిఁబుచ్చు ♦ రీతిదోఁప॥ ౫

రామునొక్కవరాన న♦రణ్యమునకు । నేగఁజేసెను బదునాలు ♦ గేండ్లదాఁకఁ
దనకు వైధవ్యమొక్కటే ♦ దక్కునట్టి । సూనురాజ్యము నన్యవ♦రానఁగోరె॥ ౬

మొదటఁదండ్రియొసంగిన ♦ భూభరమ్ము । రాఘవుఁడుగొనె నశ్రువుల్ ♦ రాలుచుండ
నంతవనికేగుమనియెడు ♦ నతనియాజ్ఞ । నతులసంతోషమునఁగొనె ♦ నబ్బురముగ॥ ౭

పట్టువల్వలశుభముగఁ ♦ గట్టునపుడు । తగనివౌనారచీరెలఁ ♦ దాల్చునపుడు
సమముగానుండు ముఖవికా♦సముననొప్పు । రాముఁగని ప్రజ విస్మయా♦క్రాంతమయ్యె॥

సత్యమందుండి జనకుండు ♦ జారకుండ । విడక సీతయు సౌమిత్రి ♦ వెంటనుండ
దండకారణ్యమును మఱి ♦ ధరణినుండు । ప్రతిసుజనచిత్తమును జొచ్చె ♦ రాఘవుండు॥ ౮

రాజా పిత్రద్వయోర్గార్త్తః । స్మృత్వా శాపం స్వకర్మజం
శరీరత్యాగమార్తేన । శుద్ధిలాభ మమన్యత॥ ౧౦

విప్రోషిత కుమారంత । ద్రాజ్యమస్త్రమితేశ్వరం
రంధ్రాన్వేషణదక్షాణాం । ద్విషామామిషతాం యయౌ॥ ౧౧

అథానాథాః ప్రకృతయో । మాతృబంధు నివాసినం
మౌలైరానాయయామాసు । ర్భరతం స్తంభితాశ్రుభిః॥ ౧౨

శ్రుత్వా తథావిధం మృత్యుం । కైకేయీ తనయః పితుః
మాతుర్నకేవలం స్వస్యాః । శ్రియోప్యాసీ త్పరాఙ్ముఖః॥ ౧౩

ససైన్యశ్చాన్వగాద్రామం । దర్శితానాశ్రమాలయైః
తస్యపశ్యన్ ససౌమిత్రే । రుదశ్రుర్వసతి ద్రుమాన్॥ ౧౪

చిత్రకూట వనస్థంచ । కథితస్వర్గతిర్గురోః
లక్ష్మ్యాని మంత్రయాంచక్రే । తమనుచ్ఛిష్ట సంపదా॥ ౧౫

సహిప్రథమజేతస్మిన్ । నకృత శ్రీపరిగ్రహే
పరివేత్తారమాత్మానం । మేనేస్వీకరణాద్భువః॥ ౧౬

తమశక్యమపాక్రష్టుం । నిదేశాత్స్వర్గిణః పితుః
యయాచే పాదుకే పశ్చాత్ । కర్తుం రాజ్యాధి దేవతే॥ ౧౭

సవిసృష్టస్తథేత్యుక్త్వా । భ్రాత్రా నైవావిశత్పురీం
నందిగ్రామగతస్తస్య । రాజ్యంన్యాస మివాభునక్॥ ౧౮

దృఢభక్తి రితిజ్యేష్ఠే । రాజ్యతృష్ణాపరాఙ్ముఖః
మాతుః పాపస్య శుద్ధ్యర్థం । ప్రాయశ్చిత్తమివాకరోత్॥ ౧౯

రామోపి సహవైదేహ్యా । వనేవన్యేనవర్తయన్
చచార సానుజః శాంతో । వృద్ధేక్ష్వాకు వ్రతం యువా॥ ౨౦

ప్రభావస్తంభితచ్ఛాయ । మాశ్రితః సవనస్పతిం
కదాచిదంకే సీతాయాః । శిశ్యే కించి దివశ్రమాత్॥ ౨౧

ఐంద్రః కిలన ఖైస్తస్యా । విదదారస్తనౌద్విజః
ప్రియోపభోగ చిహ్నేషు । పౌరోభాగ్య మివాచరన్॥ ౨౨

నయనె నెడఁబాసి పోఁడును ♦ దల్లడిల్లి । స్వక్రియనుగ్గినట్టి శా♦పమునువలఁచి
శాన్తార్జనసాపకృ♦త్యమునకరయఁ । దనువుదొఱఁగుటె పరిహార ♦ మనుచునెంచె॥ ౧౦

అస్తమించినరాజును ♦ నడవిఁజన్న । రాజసుతులునుగలయట్టి ♦ రాజ్యమపుడు
కోపములఁజక్కఁగనిపెట్టి ♦ నోఁపునట్టి । యరినృపాలురకెరయగు ♦ నట్టులుండె॥ ౧౧

అంతఁబతిలేనిమంత్రులు ల♦క్ష్యంతస్మృతిని । నక్షులనునీరురానీని ♦ యాప్తవరుల
చేతరప్పించిరప్పుడు ♦ మాతృబంధు । నిలయమందున్నభరతుని ♦ నీతిపరుని॥ ౧౨

జనకుఁడవ్యాధిమరణంబు ♦ గనినవార్త । వినినయంతనె కైకేయి ♦ తనయుఁడాత్మ
జననికే గాకవిపుల రా♦జ్యంపుసిరికి । విషయసౌఖ్యాళికినిగూడ ♦ విముఖుఁడయ్యె॥ ౧౩

అనుజుసౌమిత్రితోఁగూడి ♦ యగ్రజుండు । విశ్రమించినవృక్షమ్ము ♦ లాశ్రమస్థ
లానికిఁజూపఁగాఁజూచు ♦ నశ్రువులను । బలముతో రాముదారిని ♦ భరతుఁడేగె॥ ౧౪

చిత్రకూటస్థుఁడౌ రాము ♦ చెంతఁజేరి । దివికిజనకుఁడు చనుటను ♦ దెలియఁబలికి
యన్యులంటంగఁగాని రా♦జ్యంపుసిరికిఁ । బిలిచెరమ్మంచుభరతుఁడు ♦ వినయరతుఁడు।

రాజ్యరమనగ్రజుండైన ♦ రాఘవుండు । చేకొనకయుండ దానిఁదా ♦ స్వీకరింప
నన్నకనుముందుఁబెండ్లాడి ♦ నట్టిపాపి । యగుదుననియెంచెభరతుండు ♦ న్యాయవిదుఁడు॥

స్వర్గవాసునిజనకు శా♦సనముదాఁటఁ । దనకుఁగాదనిరాఘవుం ♦ డనినఁ బదకుఁ
బాదుకలనేనియియ్యఁగా ♦ భరతుఁడడిగెఁ । బూజ్యదేవతలుగనుంచ ♦ రాజ్యమునకు॥

అట్లెయనిపల్కి పంపిన ♦ నన్నవీడి । చేరకపురమునయోధ్యను ♦ భరతుఁడంత
నందియనుపేరనొప్పెడు ♦ నగరియందె । యుడిననితపమునువలె ♦ నేలెభువిని॥ ౧౭

తల్లియొనరించినట్టి పా♦తకమునకును । దగినపరిహారమోయన ♦ ధర్మనిరతి
రాజ్యతృష్ణనుదొఱఁగి య♦గ్రజునియందుఁ । బరమదృఢభక్తిగల్గి య♦భ్భరతుఁడుండె॥ ౧౮

ధరణినిక్ష్వాకుకులులు వృ♦ద్ధత్వమందుఁ । బొందుచర్యతమును యనావస♦మందెతాల్చి
భార్యతోలక్ష్మణునితోడ ♦ వనమువనము । శాంతమతిరాఘవుండును ♦ సంచరించె॥ ౨౦

ఒక్కతఱిరఘుకులమణి ♦ యొక్కయింత । బడలినట్టులు జానకి ♦ తొడమదాను
బండియొంతయువిశ్రాంతి ♦ వడయుచుండెఁ । దనమహిమచేతఁగదలని ♦ తరువునీడ॥

చేరిరామునియుపభోగ ♦ చిహ్నములకు । దోషమెంచినయట్టులు ♦ ధూర్తుఁడైన
యమరపతినందనుండు కా♦కాసురుండు । గోళ్లచేఁజీరెజానకి ♦ కుచయుగంబు॥ ౨౨

తస్మిన్నాస్థదిషీకాస్త్రం । రామో రామావబోధితః
భ్రాంతశ్చ ముముచేతస్మా । దేకనేత్రవ్యయేనసః॥ ౨౩

రామస్త్వాసన్న దేశత్వా । ద్భరతాగమనంపునః
ఆశంక్యోత్సుక సారంగాం । చిత్రకూటస్థలీం జహౌ॥ ౨౪

ప్రియయావాతిథేయేషు । వసన్నృషికులేషుసః
దక్షిణాందిశమృక్షేషు । వార్షికేష్వివ భాస్కరః॥ ౨౫

బభౌతమను గచ్ఛంతీ । విదేహాధిపతేఃసుతా
ప్రతిషిద్ధాపికైకేయ్యా । లక్ష్మీరివగుణోన్ముఖీ॥ ౨౬

అనసూయాతిసృష్టేన । పుణ్యగంధేన కాననం
సాచకారాంగ రాగేణ । పుష్పోచ్చలితషట్పదం॥ ౨౭

సంధ్యాభ్రకపిశస్తస్య । విరాధోనామ రాక్షసః
అతిష్ఠన్మార్గ మావృత్య । రామస్యేందోరి వగ్రహః॥ ౨౮

సజహారతయోర్మధ్యే । మైథిలీంలోకశోషణః
నభోనభస్యయోర్వృష్టి । మవగ్రహ ఇవాంతరే॥ ౨౯

తంవినిష్పిష్య కాకుత్స్థౌ । పురాదూషయతి స్థలీం
గంధేనాశుచినాచేతి । వసుధాయాం నిచఖ్నతుః॥ ౩౦

పంచవట్యాంతతోరామః । శాసనాత్కుంభ జన్మనః
అనపోఢ స్థితిస్తస్థౌ । వింధ్యాద్రిః ప్రకృతావివ॥ ౩౧

రావణావర జాతత్ర । రాఘవం మదనాతురా
అభిపేదే నిదాఘార్తా । వ్యాలీవమలయద్రుమం॥ ౩౨

సాసీతాసన్నిధావేవ । తంవవ్రేకథితాన్వయా
అత్యారూఢోహి నారీణా । మకాలజ్ఞో మనోభవః॥ ౩౩

కళత్రవానహంబాలే । కనీయాంసం భజస్వమే
ఇతిరామోవృషస్యంతీం । వృషస్కంధః శశాసతాం॥ ౩౪

జ్యేష్ఠాభిగమనాత్పూర్వం । తేనాప్యనభినందితా
సాభూద్రామాశ్రయాభూయో । నదీవోభయకూలభాక్॥ ౩౫

అంతఁ బ్రియురాలు లేపఁగా ♦ నమరమీఁద । పుల్లతూపును జానకీ ♦ వల్లభుండు
పఱపె వాఁడును గిరగిరఁ ♦ దిరిగి తిరిగి । తన్ను రక్షించుకొనెనొక ♦ కన్ను నొసఁగి॥ ౨౩

చేరువందుంట భరతుండు ♦ చేరు మరల । ననెడు శంకను సౌమిత్రి ♦ యగ్రజుండు
శంకగమితమిఁదనుఁ జూచు ♦ చిత్రకూట । గిరివరప్రాంతమును వీడి ♦ తరలె ముందు॥ ౨౪

కూర్మి నాతిథ్యమిడు ఋషి ♦ కులములందు । దాశరథియుండి దక్షిణ ♦ దేశమరిగె
వర్షమిడునట్టి నక్షత్ర ♦ వర్గమందు । నర్కుఁడు వసించి దక్షిణ ♦ మరుగునట్లు॥ ౨౫

జనకసుత రాము వెనుకను ♦ జనుట చూడఁ । బ్రవిమలగుణాళి పరియించు ♦ రాజ్యలక్ష్మి
కైక వారింప నిలువక ♦ కడఁగి యతని । వెనుక నేచనుదెంచెనో ♦ యనఁగఁ దోఁచె॥ ౨౬

తనకు ననసూయ యొసఁగఁగాఁ ♦ దనరుచుండు । నంగరాగంబు లోపల ♦ నమరునట్టి
పుణ్యగంధంబు చే సీత ♦ పుష్పములను । నడవిలోఁ దుమ్మెదలు వీడు ♦ నట్లు చేసె॥ ౨౭

సంజఁ గల్గెడు మేఘంపుఁ ♦ జాయవాఁడు । ప్రబలబలుఁడు విరాధుఁడన్ ♦ రాక్షసుండు
దాశరథి త్రోవకడ్డమై ♦ తాను నిలిచెఁ । జంద్రు దారికి రాహువు ♦ చందమునను॥ ౨౮

రామలక్ష్మణులకు మధ్యఁ ♦ గ్రాలు సీత । నెత్తికొనిపోయె లోకంబు ♦ నేర్చు నసుర
దవిలి శ్రావణభాద్రప♦దాల నడిమి । వృష్టి నినవగ్రహంబు హ♦రించునట్లు॥ ౨౯

అంతఁ గాకుత్స్థు లిర్వురా ♦ యధముఁ జంపి । ముందు దుర్గంధమున ఋషి ♦ భూమి చెడక
యుండుఁ గాధమును దలపోసి ♦ యుర్వియందు । దనుజదేహంబుఁ బూడ్చిరి ♦ ధర్మరతులు॥

అంతఁ గుంభజు ననుమతి ♦ నాత్మనియతిఁ । బంచవటిలోన శ్రీరామ ♦ భద్రుఁడుండె
నమ్మునీంద్రుని యాజ్ఞ విం♦ధ్యాచలంబు । తన యథాస్థితిలోపలఁ ♦ దనరునట్లు॥ ౩౦

అప్పుడా రావణానుజ ♦ చుప్పనాతి । రాముఁ గడఁ జేరెఁ గామాతు ♦ రత్వమునను
నధిక గ్రీష్మాతపార్తయా ♦ నాఁడుఁ బాము । చందనపుఁ జెట్టుకడఁ జేరు ♦ చందమునను॥

సీత యెదుట నెవంశంబు ♦ చెప్పికొనుచు । వెలిపఱిచె రామునకుఁ దన ♦ వలపు నసుర
యతిశయోద్రిక్తమైనట్టి ♦ యతివలందు । స్మరునకుండునె సమయంబు ♦ నెఱుఁగు తెలిః

భార్యగలవాఁడ నేఁ గాన ♦ బాలనాదు । తమ్ము లక్ష్మణు సేవింపఁ ♦ బొమ్మటంచు
మూఁపు లాఁబోతుమూఁపులఁ ♦ బోలువాఁడు । రాఘవుఁడు దెల్పెఁ గాముకు♦రాలికంత

అగ్రజుని చెంతఁ జేరిన ♦ దగుటఁ దనకు । నర్హ గాదని సౌమిత్రి ♦ యంపివేయ
మరల రాముని గదిసి దు♦ర్మార్గురాలు । రెండుదరులంటు నదివలె ♦ నుండెఁ జూడ॥

సంరంభం మైథిలీహాసః । క్షణసౌమ్యాం నినాయ తాం
నివాతస్తిమితాం వేలాం । చంద్రోదయ ఇవోదధేః॥ ౩౬

ఫలమస్యోపహాసస్య । సద్యః ప్రాప్స్యసి పశ్య మాం
మృగ్యాః పరిభవో వ్యాఘ్ర్యా । మిత్యవేహి త్వయా కృతం॥ ౩౭

ఇత్యుక్త్వా మైథిలీం భర్తు । రంకం నిర్విశతీం భయాత్
రూపం శూర్పణఖానామ్నః । సదృశం ప్రత్యపద్యత॥ ౩౮

లక్ష్మణః ప్రథమం శ్రుత్వా । కోకిలా మంజుభాషిణీం
శివాఘోరస్వనాం పశ్చాత్ । బుబుధే వికృతేతి తాం॥ ౩౯

పర్ణశాలా మథక్షిప్రం । విస్కృతాసిః ప్రవిశ్య సః
వైరూప్య పౌనరుక్త్యేన । భీషణాం తామయోజయత్॥ ౪౦

సా వక్రనఖధారిణ్యా । వేణుకర్కశ పర్వయా
అంకుశాకార యాంగుళ్యా । తావతర్జయదంబరే॥ ౪౧

ప్రాప్య చాశు జనస్థానం । ఖరాదిభ్య స్తథావిధం
రామోప క్రమమాచఖ్యౌ । రక్షః పరిభవం నవం॥ ౪౨

ముఖావయవలూనాం తాం । నైఋతా యత్పురో దధుః
రామాభియాయినాం తేషాం । తదేవాభూదమంగళం॥ ౪౩

ఉదాయుధానా పతత । స్తాన్ దృప్తాన్ ప్రేక్ష్య రాఘవః
నిదధే విజయాశంసాం । చాపే సీతాంచ లక్ష్మణే॥ ౪౪

ఏకో దాశరథిః కామం । యాతుధానాః సహస్రశః
తేతు యావంత ఏవాజౌ । తావాంశ్చ దదృశే స తైః॥ ౪౫

అసజ్జనేన కాకుత్స్థః । ప్రయుక్త మథదూషణం
నచక్షమే శుభాచారః । సదూషణమివాత్మనః॥ ౪౬

తంశరైః ప్రతిజగ్రాహ । ఖరత్రిశిర సౌ చ సః
క్రమశస్తే పునస్తస్య । చాపాత్సమ మివోద్యయుః॥ ౪౭

తైస్త్రయాణాం శితైర్బాణై । ర్యథాపూర్వ విశుద్ధిభిః
ఆయుర్దేహాతిగైః పీతం । రుధిరంతు పతత్రిభిః॥ ౪౮

ద్వాదశాశ్వాసము.

ఇప్పటికిసౌమ్యముగనున్న ♦ యసురరూపు । జనకసుతనవ్వవంతనె ♦ కనెనువికృతి
గాలితేమినిశాంతంబు ♦ గాంచియున్న । కదలిశశిదోఁపఁగదలికఁ ♦ గాంచునట్లు॥ ౩౬

చాన ననుఁగాంచినవ్వన ♦ దానిఫలము । గుడుతువిప్పడెచూడుము ♦ తడవులేదు
ఈవొనర్చినయపమతి ♦ యెంచనాకు । లేడిపులికినొనర్చిన ♦ జాడయంచు॥ ౩౭

అమితభీతినిబ్రియునంక ♦ మందువ్రాలు । సీతతోనని యామప్ప ♦ నాతియంతఁ
దశముశూర్పణఖాఖ్యకుఁ ♦ దగినయట్టి । భయముగొల్పెడు నట్టిరూ♦పంబుఁదాల్చె॥ ౩౮

అంతఁగోకిలవలె మనో♦హరముగాను । బలికి యావలనక్కఁకూఁ ♦ తలనుగూయ
లక్ష్మణుఁడెఱింగెదానిదౌ ♦ లక్షణముల । మనుజులకువైరి మాయల♦మారియంచు॥ ౩౯

సత్వరమ్ముగనాపర్ణ ♦ శాలఁజొచ్చి । పూసిఖడ్గంబు నానుమి♦త్రాసుతుండు
భీతిఁగొల్పెడునట్లుగా ♦ వికృతిఁగూర్చెఁ । జూడఁబునరుక్తిగాఁదోఁప ♦ శూర్పణఖకు॥

కొక్కివలెఁజాలపంకరఁ ♦ గొన్నగోళ్ళ । వెదురువలెగట్టిపాటిన ♦ వింతకీళ్ళ
వ్రేళ్లు లంకుశగతిఁబట్టి ♦ కూళదనుజ । భయముగొలుపుచునిలిచె నం♦బరమునందు॥ ౪౧

చనిరయంబువనదిజన ♦ స్థానమునకు । రాక్షసుఁకళ్వధంబున ♦ రాఘవుండు
క్రొత్తయవమతిఁగూర్పనా ♦ యత్తమగుటఁ । ఒక్కఁగాఁదెల్పెఖరుఁడాది ♦ రక్కసులకు॥

పదునమందలియపయావ ♦ పాళిరెల్లఁ । దరుగఁబడినట్టిదానిని ♦ దమకుముందుఁ
గన్గియుండుటయే యవమం♦గళముఁదెల్పె । రాముపైనెత్తివచ్చెడు ♦ రాక్షసులకు॥ ౪౩

దానవులు మీఁదపైవ శ♦స్త్రములనెత్తి । గర్వమునరాగ రాముఁడు ♦ గాంచియుంచె
జానకినిగాదుబరువు ల♦క్ష్మణునిమీఁద । విజయభారమ్మునంతను ♦ వింటిమీఁద॥ ౪౪

రాఘవుండొక్కఁడేయుండె ♦ రణమునందుఁ । గానిరాక్షసులుండిరి ♦ వేనవేలు
అయినఁదామెందఱుండిరో ♦ యంతమంది । రాములగుపడుచుండిరి ♦ రక్కసులకు॥ ౪౫

ఆత్మదూషణమొర్వని ♦ యట్టివాఁడు । పరిమలాచారవంతుఁడు ♦ రాఘవుండు
దుర్జనులుపంపినట్టియా ♦ దూషణాఖ్యు । సైన్యధంబునఁదాను స♦హింపనేర్చె॥ ౪౬

త్రిశిఖరదూషణులమీఁదఁ ♦ త్రిశిరుమీఁద । నొకటివెనుకమఱొండు కా♦ర్ముకమునుండి
కువలయానందుఁ జంద్రుని ♦ గూడి చనెడు । వెన్నెలను బోలెఁ గుముదుఁడన్ ♦ బన్నగేంద్రు
ననుజయైన కుముద్వతి ♦ యనుగమించె । నవని హర్షాన హర్షమ్ము ♦ నందు విభుని॥ ౫

వారిలో నొకఁడయ్యెను ♦ వజ్రిదైన । యర్ధసింహాసనంబున ♦ క స్వర్గభాగి
యొక్కతయ్యెను శచికిఁదా ♦ నుచితసఖియుఁ । బారిజాతంబునందలి ♦ పాలికాఁపు॥ ౬

అంతసమరానఁ జేరుచో ♦ నవనివిభుఁడు । దమకునిడినట్టి యాజ్ఞను ♦ దలఁచి యప్పు
డతనిసుతరత్నమెకాప్రిలు ♦ నతిథినిడిరి । రాజ్యమున వృద్ధసచివులు ♦ రాజభక్తి॥ ౭

చెలఁగి వారలు పట్టాభి♦షేకమునకు । శిల్పులను గొల్పి నిర్మింపఁ ♦ జేసిరంత
నున్నతంబైన వేదియుఁ ♦ జెన్నుమీఱు । నాల్గుకంబాలుగల విమా♦నంబు నొకటి॥ ౮

తత్రైనం హేమకుంభేషు । సంభృతైస్తీర్థవారిభిః
ఉపతస్థుః ప్రకృతయో । భద్రపీఠోపవేశితం॥ ౧౦

నదద్భిః స్నిగ్ధగంభీరం । తూర్యైరాహతపుష్కరైః
అన్వమీయత కల్యాణం । తస్యావిచ్ఛిన్నసంతతి॥ ౧౧

దూర్వాయవాంకుర ప్లక్ష । త్వగభిన్న పుటోత్తరాన్
జ్ఞాతివృద్ధైః ప్రయుక్తాన్ స । భేజే నీరాజనావిధీన్॥ ౧౨

పురోహిత పురోగాస్తం । జిష్ణుం జైత్రై రథర్వభిః
ఉపచక్రమిరే పూర్వ । మభిషేక్తుం ద్విజాతయః॥ ౧౩

తస్యౌఘ మహతీ మూర్ధ్ని । నిపతంతీ వ్యరోచత
సశబ్ద మభిషేక శ్రీ । ర్గంగేవ త్రిపురద్విషః॥ ౧౪

స్తూయమానః క్షణే తస్మిన్ । నలక్ష్యత స బందిభిః
ప్రవృద్ధ ఇవపర్జన్యః । సారంగై రభినందితః॥ ౧౫

తస్యసన్మంత్రపూతాభిః । స్నానమద్భిః ప్రతీచ్ఛతః
వవృధే వైద్యుతస్యాగ్నే । ర్వృష్టిసేకాదివద్యుతిః॥ ౧౬

స తావదభిషేకాంతే । స్నాతకేభ్యో దదౌ వసు
యావత్తేషాం సమాప్యేరన్ । యజ్ఞాః పర్యాప్తదక్షిణాః॥ ౧౭

తే ప్రీతమనసస్తస్మై । యామాశిషముదైరయః
సా తస్య కర్మనిర్వృత్తై । ర్దూరంపశ్చాత్కృతాఫలైః॥ ౧౮

బంధచ్ఛేదంసబద్ధానాం । వధార్హాణామవధ్యతాం
ధుర్యాణాంచధురో మోక్ష । మదోహంచాదిశద్గవాం॥ ౧౯

క్రీడాపతత్రిణోప్యస్య । పంజరస్థాశ్శుకాదయః
లబ్ధమోక్షాస్తదాదేశా । ద్యథేష్టగతయోభవన్॥ ౨౦

తతఃకక్ష్యాంతరన్యస్తం । గజదంతాసనంశుచి
సోత్తరచ్ఛదమధ్యాస్త । నేపథ్యగ్రహణాయ సః॥ ౨౧

తంధూపాశ్యానకేశాంతం । తోయనిర్ణిక్తపాణయః
ఆకల్ప సాధనైస్తైస్తై । రుపసేదుః ప్రసాధకాః॥ ౨౨

భద్రపీఠాననచ్చట ♦ నజలుచున్న । యతని చెంగటనుండిరి ♦ యమలతీర్థ
వారిపూరిత హేమకుంభములతోడ । సంభ్రమముమీఱభక్తితో ♦ సచివులెల్ల॥ ౧౦

తెఱచఁబడినట్టిముఖముల ♦ దీర్ఘమధుర । రవములీనుచునుండు తూర్యములెతెల్పె
నతనికవిచ్ఛేదమెప్పుడు ♦ నందనట్టి । నిత్యకల్యాణములచేత ♦ నెగడునంచు॥ ౧౧

గరికతోయవాంకురమ్ములు ♦ గలిసినట్టి । పంచనామత్తిపట్టలు ♦ పల్లవములు
ప్రీతితోజ్ఞాతివృద్ధు లర్పించుచుండ । నతఁడునీరాజనముఁ గాంచె ♦ నర్హవిధిని॥ ౧౨

విప్రవరులుపురోహితుఁ ♦ బెట్టిముందు । విజయమునుగొల్పుశక్తిచే ♦ వెలయుచుండు
నంచితాథర్వ వేదమంత్రాళిచేత । దొరకునభిషేకమొనరింపఁ ♦ దొడఁగిరపుడు॥ ౧౩

అతనితలమీఁదనభిషేక ♦ మందుమోసి । పడుచునుండెడుజలధార ♦ భవ్యమగుచుఁ
దిగ్రిపురవైరిశిరంబున ♦ దివమునుండి । పడెడువిమలాంబువులగంగ ♦ పగిదిమెఱసె॥ ౧౪

చాతకమ్ములుపొగడఁ బర్జన్యమూర్తి । యంతకంతకుఁబొదలెడు ♦ నట్టులపుడు
వందిజనములుపొగడంగఁ ♦ బ్రభువుకూడ । నంతకంతకుఁబొదలెను ♦ హర్షమునను॥ ౧౫

వృష్టిజలములచేతను ♦ విద్యుదగ్ని । పరిజ్వరిల్లెడుకరణి నా ♦ ప్రభువరుండు
మంత్రపూతజలమ్ముల ♦ మజ్జనంబు । చేత దేదీప్యమానుఁడై ♦ చెలఁగుచుండె॥ ౧౬

అంతనభిషేకకార్యంబు ♦ సాంతమైన । వారియజ్ఞసమాప్తికి ♦ వలసినంత
సిరులనేగాక దక్షిణఁ ♦ జేర్చియిచ్చె । స్నాతకులకెల్ల నద్ధరా ♦ స్వామివరుఁడు॥ ౧౭

ప్రీతిస్నాతకులిడ్డ దీ♦వెనలఫలము । లపుడెగా కొదవఁగనుండె ♦ నెపుడొయుండు
భూపచంద్రుపురాకృత ♦ పుణ్యమెల్ల । వెంటవెంట నెఫలియించు ♦ చుంటఁజేసి॥ ౧౮

బద్ధులగువారిబంధముల్ ♦ పాపివేయు । వధ్యులగువారిఁజంపక ♦ వదలివేయు
బరువుపశువులపైమోపఁ ♦ బడకయుండ । నాలఁబిదుకకయుండంగ ♦ నాజ్ఞయొసఁగె॥

పంజరమ్ములఁబెట్టంగఁ ♦ బడినయట్టి । కీరములు మొదలుగఁగల్గు ♦ కేళికొఱకు
నైనపక్షులుకూడ నత్యంతిథియాజ్ఞ । విడిచిపడివిహారమునుసల్పె ♦ విచ్చలవిడి॥ ౨౦

అన్నపొలపరుండు హర్మ్యాంగణమున । నమలతరవస్త్రశోభిత ♦ మయినయట్టి
శుభ్రగజదంతపీఠిపై ♦ సొగసుమీఱ । నధివసించె నలంకృతి ♦ నందుకొఱకు॥ ౨౧

కడిగికొని చక్కఁగానిటఁ ♦ గరతలములు । నతనికొవవెండ్రుకలనున్న ♦ యట్టికడిని
ధూపమునవాచ్చిభూపుఁ ♦ డొమునుబాయు । నరయనుని చెంతేనుండెను ♦ నగఁలఁజాల్పి॥ ౨౨

తేస్యముక్తా గుణోన్నద్ధం । మౌళిమంతర్గతస్రజం
ప్రత్యూప్తః పద్మరాగేణ । ప్రభామండల శోభినా॥ ౨౩

చందనే నాంగరాగంచ । మృగనాభి సుగంధినా
సమాపయ్య తతశ్చక్రుః । పత్త్రం విన్యస్త రోచనం॥ ౨౪

ఆముక్తాభరణః స్రగ్వీ । హంసచిహ్న దుకూలవాన్
ఆసీదతిశయప్రేక్ష్యః । సరాజ్యశ్రీ వధూవరః॥ ౨౫

నేపథ్య దర్శినశ్ఛాయా । తస్యాదర్శే హిరణ్మయే
విరరాజోదితే సూర్యే । మేరౌకల్పతరోరివ॥ ౨౬

సరాజ కకుదవ్యగ్రై । పాణిభిః పార్శ్వ వర్తిభిః
యయావుదీరితాలోకః । సుధర్మానవమాం సభాం॥ ౨౭

వితానసహితం తత్ర । భేజే పైతృక మాసనం
చూడామణిభిరుద్ఘృష్ట । పాదపీఠం మహీక్షితాం॥ ౨౮

శుశుభే తేన చాక్రాంతం । మంగళాయతనం మహత్
శ్రీవత్సలక్షణం వక్షః । కౌస్తుభే నేవకైశవం॥ ౨౯

బభౌభూయః కుమారత్వా । దధిరాజ్యమవాప్యసః
రేఖాభావాదుపారూఢః । సామగ్ర్యమివ చంద్రమాః॥ ౩౦

ప్రసన్న ముఖరాగంతం । స్మితపూర్వాభిభాషిణం
మూర్తిమంత మమన్యంత । విశ్వాసమనుజీవినః॥ ౩౧

సపురం పురుహూతశ్రీః । కల్పద్రుమ నిభధ్వజాం
క్రమమాణ శ్చకారద్యాం । నాగేనైరావతౌజసా॥ ౩౨

తస్యైకస్యోచ్ఛ్రితం ఛత్రం । మూర్ధ్ని తేనామలత్విషా
పూర్వరాజవియోగౌష్మ్యం । కృత్స్నస్య జగతోహృతం॥ ౩౩

ధూమాదగ్నేః శిఖాఃపశ్చా । దుదయాదంశవోరవేః
సోతీత్య తేజసాంవృత్తిం । సమమేవోత్థితోగుణైః॥ ౩౪

తంప్రీతివిశదైర్నేత్రై । రన్వయుః పౌరయోషితః
శరత్ప్రసన్నైర్జ్యోతిర్భి । ర్విభావర్య ఇవధ్రువం॥ ౩౫

గులదండలును త్రెంపు ♦ సరులుగూడి । యున్న యాతనిమాళిలో ♦ నుంచిరపుడు
పద్మరాగమణిప్రభల ♦ పర్వుచుండు । భూరిశోభాకరంబులు ♦ భూషణములు॥ ౨౩

చారుమృగమదపరిమళ ♦ చందనమున । నంగరాగంబుఁగూర్చి స♦మంచితముగ
మంచిగోరోజనముచేత ♦ మించునట్లు । చిత్రపత్త్రంబు లిడిరి వి♦చిత్రముగను॥ ౨౪

తోడవులిడి మేనసిరిదండ ♦ మెడను బెట్టి । హంసచిత్రంబులంతట ♦ నమరునట్టి
దంబుమీటిన సరదుకూ♦లంబు గట్టి । మెఱసె నెంతయు రాజ్యల♦క్ష్మీవరుఁడు॥ ౨౫

తనదు సింగారమును హేమ ♦ దర్పణమున । వేడ్కఁగనునట్టి నృపు ప్రతి♦బింబమొప్పె
భాస్కరోదయమున మేరు ♦ పర్వతమున । వెలయు కల్పతరుప్రతి ♦ బింబమట్లు॥ ౨౬

పాణులను రాజచిహ్నముల్ ♦ పట్టి కొలుచు । పార్శ్వవర్తులు జయజయ ♦ ధ్వనులు సేయ
దేవసభయాను ధర్మకుఁ ♦ డీసి పోని । సభకు వేంచేసె నారాజ ♦ చంద్రుఁడపుడు॥ ౨౭

రాజమాళివిభూషణ ♦ రాజి నొరసి । కాంతులు వదపీఠమును మేలు ♦ మేలుకట్టు
గలిగి మైత్రికి మైకడుఁ ♦ జెలఁగునట్టి । చారుసింహాసనంబునఁ ♦ గూరుచుండె॥ ౨౮

అతనితోఁ గూడి శ్రీవత్స ♦ మనఁగఁబరఁగు । నాసభ చెలంగె మంగళా ♦ యతనమగుచు
నమలశ్రీవత్సచిహ్నిత ♦ మైతనర్చు । కౌస్తుభముతోడి విష్ణు వ♦క్షంబు కరణి॥ ౨౯

బాల్యమును వీడి వెంటనే ♦ భవ్యమైన । పూర్ణరాజ్యంబు దాల్చిన ♦ భూధవుండు
రేఖరేఖగఁ గాళొక్క ♦ రేఖతోనె । పూర్ణతనుగన్న శశివలెఁ ♦ బొల్చుచుండె॥ ౩౦

ఎప్పుడును మోముకళ కళ ♦ లీనుచుండఁ । గూడిచిఱునవ్వుతో మాట ♦ లాడుచుంట
నిట్టి విశ్వాసమే రూప ♦ మైత్తెనంచు । నెంచుచుండురు పరిజను ♦ లెల్లనతని॥ ౩౧

కల్పతరువులఁబో ల్చుతా ♦ కంబులుండు । పురినిఁ జౌదంతి బలమొప్పు ♦ కరిని నెక్కి
సిరులకోశము ముండు తోఁడు ♦ తిరుగుచుండి । దానిస్వర్గపురమ్ముగాఁ ♦ దనరఁజేసె॥ ౩౨

పరసితచ్ఛత్త్రమాతని ♦ శిరముమీఁద । దివ్యమైనట్టి కాంతితోఁ ♦ దేజరిల్లి
పూర్వరాజవియోగానఁ ♦ బొడమినట్టి । జనులలో పలితాపము ♦ జల్లపఱిచె॥ ౩౩

పొగకునాపలనగ్నిలోఁ ♦ బొడముమంట । పొద్దుపొడిచినపిమ్మటఁ ♦ బొడుచురశ్మి
యిట్టితేజమ్ములందలి ♦ వృత్తిమించి । యతఁ డుదయమందె సర్వగు♦ణాళితోనె॥ ౩౪

పౌరనుందరులానర ♦ పాలచంద్రు । ననుగమించిరి ప్రేమచే ♦ నలరుకనుల
ధూపవునిశారదరాత్రులు ♦ తొలఁగకుండ । మించుచుక్కలతో వెంబ♦డించునట్లు॥ ౩౫

సప్తదశః సర్గః

అయోధ్యాదేవతాశ్చైనం । ప్రశస్తాయతనార్చితాః
అనుదధ్యురనుధ్యేయం । సాన్నిధ్యైఃప్రతిమాగతైః॥ ౩౬

యావన్నాశ్యాయతే వేది । రభిషేకజలాప్లుతా
తావదేవాస్య వేలాంతం । ప్రతాపఃప్రాపదుస్సహః॥ ౩౭

వసిష్ఠస్యగురోర్మంత్రాః । సాయకా స్తస్యధన్వినః
కింతత్సాధ్యం యదుభయే । సాధయేయుర్న సంగతాః॥ ౩౮

సధర్మస్థసఖశ్శశ్వ । దర్థిప్రత్యర్థినాంస్వయం
దదర్శసంశయచ్ఛేద్యాన్ । వ్యవహారానతంద్రితః॥ ౩౯

తతఃపరమభివ్యక్త । సౌమనస్యనివేదితైః
యుయోజపాకాభిముఖై । ర్భృత్యాన్విజ్ఞాపనాఫలైః॥ ౪౦

ప్రజా స్తద్గురుణానద్యో । నభసేవవివర్ధితాః
తస్మింస్తుభూయసీంవృద్ధిం । నభస్యే తా ఇవాయయుః॥ ౪౧

యదువాచనతన్మిథ్యా । యద్దదౌనజహారతత్
సోభూద్భగ్నవ్రతశ్శత్రూ । నుద్ధృత్యప్రతిరోపయన్॥ ౪౨

వయోరూపవిభూతీనా । మేకైకంమదకారణం
తానితస్మిన్సమస్తాని । నతస్యోత్సిషిచేమనః॥ ౪౩

ఇత్థంజనితరాగాసు । ప్రకృతిష్వనువాసరం
అక్షోభ్యఃసనవోప్యాసీ । ద్దృఢమూలఇవద్రుమః॥ ౪౪

అనిత్యాశ్శత్రవోబాహ్యా । విప్రకృష్టాశ్చతేయతః
అతఃసోభ్యంతరాన్నిత్యాన్ । షట్పూర్వమజయద్రిపూన్॥ ౪౫

ప్రసాదాభిముఖేతస్మిం । శ్చపలాపిస్వభావతః
నికషే హేమరేఖేవ । శ్రీరాసీదనపాయినీ॥ ౪౬

కాతర్యం కేవలానీతిః । శౌర్యంశ్వాపదచేష్టితం
అతఃసిద్ధింసమేతాభ్యా । ముభాభ్యామన్వియేషసః॥ ౪౭

నతస్యమండలేరాజ్ఞో । న్యస్తప్రణిధిదీధితేః
అదృష్టమభవత్కించి । ద్వ్యభ్రస్యేవవివస్వతః॥ ౪౮

య్యాయోధ్యను దేవాల♦యంబులందు । నర్చనొందిన దేవత ♦ లాత్మఁ బొంగి
గ్రహమ్ములస్వయముగా ♦ వెలసియుండి । యన్నృపునను గ్రహించిరి ♦ యర్థ్యుఁడగుట॥

శ్రీభువరేణ్యుని యభిషేక ♦ వారిచేత । నైనతడివేది పైనారు ♦ నంతలోనె
కమ్మ హోమహవిర్దుస్సహ♦మైనశౌర్య । మబ్ధితీర్థమ్మునంటె మ♦హాద్భుతముగ॥ ౩౭

గన్యుఁడైనవసిష్ఠుని ♦ మంత్రములును । నృపుధనుర్ధారిసాయక ♦ నిచయములును
లిసియొండఁగ నీధరా ♦ తలమునందు । నొందఁగ నసాధ్యమైనది ♦ యుండు నెద్ది॥ ౩౮

ధర్మచరులకుసఖుఁడైన ♦ ధరణిధవుఁడు । వాదిప్రతివాది వాద వి♦వాదములను
సంశయముదీర్చుకొనుటకై ♦ స్వయముఁ దీర్చి । యప్రమత్తతఁ బలికిన ♦ మరయుచుండు॥

మంచిమానసములచేత ♦ మనవిచేయు । నాత్మపరిజనములకోర్కు ♦ లన్ని కూడ
సలిపెనృపుఁడు ఫలోన్ముఖ♦ములుగనంతఁ । గూర్మితోఁ బ్రజమేలునే ♦ కోరువాఁడు॥

ప్రాణములోని నదులట్లు ♦ జనకుచేతఁ । బ్రబలియున్నట్టి ప్రజలీ నృ♦పాలు పాల
నాతిశయమునఁ బ్రబలిరి ♦ యంతకంటె । భాద్రపదమున వానదుల్ ♦ ప్రబలునట్లు॥ ౪౧

పల్కనేకాని కల్లలఁ ♦ బల్కఁడతఁడు । ఇచ్చునేకాని మరలఁ దాఁ ♦ బుచ్చుకొనఁడు
వైరులఁ బెకల్చి క్రమ్మఱఁ ♦ బాదుకొల్పు । నతనిప్రతభంగమంతయు ♦ నందెయుండు॥ ౪౨

రూపయౌవనసంపదల్ ♦ రూఢిధరణి । నొక్కటొకటియె గర్వంబు ♦ నొందఁజేయు
నన్నియును బూర్ణముగఁ గూడి ♦ యున్నఁ గూడ । నతని మది కింతయును గర్వ♦మంటదయ్యె॥

పౌత్రవాఁడయ్యు నానాటఁ ♦ గూర్మిఁ జూచు । ప్రజలలోపల నెలకొని ♦ పరనృపులకు
కచలుఁడై క్రాలుచుండెఁ దా ♦ నతిదృఢముగ । వేరు పారినయట్టియా ♦ వృక్షమట్లు॥ ౪౪

బాహ్యవైరులు సతముండు ♦ వారుగాక । దూరముగనుండ్రు గావునఁ ♦ దూరదృష్టి
యతఁడు నిత్యముఁ దనయాత్మ ♦ యందెయుండు । రిపులనార్వురమొదట ని♦ర్జించి మించె॥

సిరి స్వభావమ్ముచేత న♦స్థిరయయ్యు । దానగుణను ప్రసన్నుఁడై ♦ తనరుచుండు
నతనియందుఁ దిరమ్ముగా ♦ నలరుచుండెఁ । బైఁడి గెలయొరగల్లున ♦ వఱలునట్లు॥ ౪౬

విక్రమము లేని యానీతి ♦ పిఱికితనము । శౌర్యమే నీతిలేకున్నఁ ♦ గ్రౌర్యవగును
గాన నీరెంటిని గూర్చి ♦ కాంచ నెంచె । విజయసంసిద్ధిపరిపక్వ ♦ విమలబుద్ధి॥ ౪౭

అభ్రములు లేక వెల్గు న♦హస్కరుండు । గనని దెద్దియు నుండని ♦ కరణి జగతి
నొక్కటియు నృపుఁ డెఱుఁగని ♦ దుండదయ్యెఁ । జరుల నెడు దీప్తులంతటఁ ♦ బఱపియుంట॥

రాత్రిందివవిభాగేషు । యదాదిష్టంమహీక్షితాం
తత్సిషేవేనియోగేన । సవికల్పపరాఙ్ముఖః॥ ౪౯

మంత్రఃప్రతిదినంతస్య । బభూవసహమంత్రిభిః
సజాతుసేవ్యమానోపి । గుప్తద్వారోనసూచ్యతే॥ ౫౦

పరేషుస్వేషుచక్షిప్తై । రవిజ్ఞాతపరస్పరైః
సోపసర్పైర్జజాగార । యథాకాలంస్వపన్నపి॥ ౫౧

దుర్గాణిదుర్గ్రహాణ్యాసం । స్తస్యరోద్ధురపిద్విషాం
నహిసింహోగజాస్కందీ । భయాద్గిరిగుహాశయః॥ ౫౨

భవ్యముఖ్యాఃసమారంభాః । ప్రత్యవేక్ష్యానిరత్యయాః
గర్భశాలిసధర్మాణ । స్తస్యగూఢంవిపేచిరే॥ ౫౩

అపథేనప్రవవృతే । నజాతూపచితోపిసః
వృద్ధౌనదీముఖేనైవ । ప్రస్థానంలవణాంభసః॥ ౫౪

కామంప్రకృతివైరాగ్యం । సద్యఃశమయితుంక్షమః
యస్యకార్యఃప్రతీకారః । సతన్నైవోదపాదయత్॥ ౫౫

శక్యేష్వేవాభవద్యాత్రా । తస్యశక్తిమతఃసతః
సమీరణసహాయోపి । నాంభఃప్రార్థీదవానలః॥ ౫౬

నధర్మమర్థకామాభ్యాం । బబాధే నచతేనతౌ
నార్థంకామేనకామంవా । సోర్థేనసదృశస్త్రిషు॥ ౫౭

హీనాన్యనుపకర్తౄణి । ప్రవృద్ధానివికుర్వతే
తేనమధ్యమశక్తీని । మిత్రాణిస్థాపితాన్యతః॥ ౫౮

పరాత్మనోఃపరిచ్ఛిద్య । శక్త్యాదీనాంబలాబలం
యయావేభిర్బలిష్ఠశ్చేత్ । పరస్మాదాస్తసోన్యథా॥ ౫౯

కోశేనాశ్రయణీయత్వ । మితితస్యార్థసంగ్రహః
అంబుగర్భోహిజీమూత । శ్చాతకైరభినంద్యతే॥ ౬౦

పరకర్మాపహఃసోభూ । దుద్యతఃస్వేషుకర్మసు
ఆవృణోదాత్మనోరంధ్రం । రంధ్రేషుప్రహరన్ రిపూన్॥ ౬౧

రేబవళ్లును జేయంగ ◆ ఱేఁడులకును । విధిగ నిర్మింపఁబడినట్టి ◆ వివిధకార్య
జాతములనెల్ల సేవించె ◆ సంశయమ్ము । వదలి యాభూపుఁడెంతయుఁ ◆ బట్టుదలను॥ ౪౯

ప్రతిదినము మంత్రులం గూడి ◆ ప్రభువరుండు । జరపెఁ గార్యవిచారంబు ◆ నొరులకద్ది
గుప్తమార్గంబు గానుంటఁ ◆ గొంచెమేని । బయలుపడదయ్యె సేవింపఁ ◆ బడుచునున్న॥ ౫౦

మిత్రశత్రులలోపల ◆ మెలఁగునట్టు । లొండొరులు దాము తెలియక ◆ యుండునట్లు
గూఢచారుల నాతఁడు ◆ గొలిపియుంటఁ । గాలమున నిద్రగొనియు మే◆ల్కాంచియుండె॥

వైరిరోధకుఁ డతఁడు ని◆ర్భయుఁడెయయ్యెఁ । గలిగియుండె నభేద్యదు◆ర్గములగములు
మీటికరులను ద్రుంచు కం◆ఠీరవమ్ము । భయముచేఁ గాదుగద గుహఁ ◆ బండుకొనుట॥

శుభమునే కోరియెప్పుడు ◆ శుద్ధబుద్ధి । నరసి యొనరించు నతని కా◆ర్యమ్ములెల్లఁ
గనక విఘ్నంబు గూఢంబు◆గా ఫలించె । గర్భమునఁ బండుపరిపైరు ◆ కరణిసతము॥ ౫౩

ఎంతవృద్ధిని గాంచిన ◆ నించుకేని । దుష్టపథమునఁ జొరఁడు ని◆ర్దోషి యతఁడు
అబ్ధిలోపల వర్ధిల్లు ◆ నట్టిజలము । లేళ్ళముఖములఁ గాక వే◆ఱెట్లుచనును॥ ౫౪

ప్రజలలోని యశాంతిని ◆ ప్రభువరుండు । తత్క్షణమ డంచివేయఁగా◆ దక్షుఁడయ్యె
దిద్దుకొనఁగనువలసిన◆ తెఱఁగునందుఁ । గార్యమును జేయుఁడెన్నఁడు ◆ కార్యవిదుఁడు॥ ౫౫

శక్తిమంతుఁడు జనపతి ◆ శక్యుఁడైన । శత్రుమీఁద నెదం డెత్తి ◆ చనుచునుండు
గాలిసాయంబు గల్గియుఁ ◆ గాఱుచిచ్చు । సలిలములఁ గాల్ప నెపుడైనఁ ◆ జనుటఁగలదె॥

కాంచుసమముగ ధర్మార్థ ◆ కామములను । గాన ధర్మముచే నర్థ ◆ కామములకు
వానిచే ధర్మమునకును ◆ వానియందు । నొకటిచే నొక్కటికి బాధ ◆ యొదవదయ్యె॥ ౫౭

క్షీణదశనున్న మేలును ◆ జేయలేరు । ఒదవఁ జేయుదురున్నతి ◆ నున్నఁగీడు
గాననే భూమిపతి మిత్ర◆గణము నెల్ల । మధ్యదశయందునుంచెను ◆ మర్మమెఱిఁగి॥ ౫౮

స్వపరశక్త్యాదులును బలా◆బలము లెల్ల । నవనిపాలుఁడు చక్కఁగా ◆ నరసి యరసి
వైరిబలవంతుఁడేని దా ◆ బవరమునకు । వెడలుఁగాడేని యతని ను◆పేక్ష సేయు॥ ౫౯

సిరులుగలవాఁడె భువిలోన ◆ సేవ్యుఁడంచు । నతఁడు ధనమును గూర్చె న◆త్యంతముగను
నీరములచేత నెంతయు ◆ నిండియుండు । మేఘము నెవానకోయిల ◆ మెచ్చుఁ గాదె॥ ౬౦

రిపుల కార్యాళిఁ జెఱుచుచు ◆ నృపవరుండు । తనపనుల నెల్ల నెఱవేర్చి ◆ కొనుచునుండు
మర్మములెఱింగి శత్రుల ◆ మనమడంచు । దాఁచి మెలఁగుచ నాత్మ రం◆ధ్రముల నెల్ల॥ ౬౧

పిత్రా సంవర్ధితో నిత్యం । కృతాస్త్రః సాంపరాయికః
తస్య దండవతో దండః । స్వదేహాన్న వ్యశిష్యత॥ ౬౨

సర్పస్యేవ శిరోరత్నం । నాస్య శక్తిత్రయం పరః
స చకర్ష పరస్మాత్త । దయస్కాంత ఇవాయసం॥ ౬౩

వాపీష్వివ స్రవంతీషు । వనేషూపవనేష్వివ
సార్థాః స్వైరం స్వకీయేషు । చేరు ర్వేశ్మస్వివాద్రిషు॥ ౬౪

తపో రక్షన్స విఘ్నేభ్య । స్తస్కరేభ్యశ్చ సంపదః
యథాస్వమాశ్రమైశ్చక్రే । వర్ణైరపి షడంశభాక్॥ ౬౫

ఖనిభిః సుషువే రత్నం । క్షేత్రైః సస్యం వనైర్గజాన్
దిదేశ వేతనం తస్మై । రక్షాసదృశమేవ భూః॥ ౬౬

స గుణానాం బలానాం చ । షణ్ణాం షణ్ముఖవిక్రమః
బభూవ వినియోగజ్ఞః । సాధనీయేషు వస్తుషు॥ ౬౭

ఇతి క్రమాత్ప్రయుంజానో । రాజనీతిం చతుర్విధాం
ఆతీర్థాద ప్రతీఘాతం । స తస్యాః ఫలమానశే॥ ౬౮

కూటయుద్ధ విధిజ్ఞోపి । తస్మిన్సన్మార్గయోధిని
భేజే భిసారికావృత్తిం । జయశ్రీర్వీరగామినీ॥ ౬౯

ప్రాయః ప్రతాపభగ్నత్వా । దరీణాం తస్య దుర్లభః
రణో గంధ ద్విపస్యేవ । గంధభిన్నాన్యదంతినః॥ ౭౦

ప్రవృద్ధౌ హీయతే చంద్రః । సముద్రోపి తథావిధః
స తు తత్సమవృద్ధిశ్చ । న చాభూత్తా వివ క్షయీ॥ ౭౧

సంతస్తస్యాభిగమనా । దత్యర్థం మహతః కృశాః
ఉదధేరివ జీమూతాః । ప్రాపుర్దాతృత్వమర్థినః॥ ౭౨

స్తూయమానః స జిహ్రాయ । స్తుత్యమేవ సమాచరన్
తథాపి వవృధే తస్య । తత్కారిద్వేషిణో యశః॥ ౭౩

దురితం దర్శనేన ఘ్నం । స్తత్త్వార్థేన నుదంస్తమః
ప్రజాః స్వతంత్రయాం చక్రే । శశ్వత్సూర్య ఇవోదితః॥ ౭౪

అస్త్రముల నేర్చి యుద్ధమం♦దాస్థ గలిగి । తండ్రి పెంచిన తన సైన్య ♦ తతికిఁ దనదు
తనువునకు భేదమింతయుఁ ♦ దలఁపకుండె । నింద్రియముల నోర్చినట్టి మ♦హీంద్రమౌళి॥ ౬౨

సర్వభూషణమణికరణి స♦సాధ్యమయ్యె । నతని శక్తిత్రయం బరి ♦ కపహరింప
నతఁడు శత్రులమువ్వీత ♦ మైన శక్తి । లాఁగె నినుమును గాంతంబు ♦ లాఁగునట్లు॥ ౬౩

సార్థవాహులు స్వేచ్ఛతో ♦ సంచరించి । రద్రులను మందిరమ్ముల ♦ యందువలెనె
యడవులను గేళికావను ♦ లందువలెనె । రేపగలయందు నాతుల ♦ యందువలెనె॥ ౬౪

సిరులరక్షించి దుష్టత♦స్కరుల నుండి । తపము రక్షించి బహువిఘ్న ♦ తతుల నుండి
వర్ణముల సాంకర్యమ్ముల ♦ వారి నుండి । యధిపుఁ డాఱవభాగంబు ♦ ననుభవించె॥ ౬౫

కాంచి బహువిధరత్నముల్ ♦ గనుల నుండి । యమల సస్యంబులీని క్షే♦త్రముల నుండి
వరమదేభమ్ములనుగని ♦ వనుల నుండి । క్షితి యతనిరక్షకర్తమై ♦ జీతమొసఁగె॥ ౬౬

ఆఱుమోములవానికి♦ దైనశూరుఁ । డతఁడు సాధింపఁదగిన కా♦ర్యములయందు
నాఱుగుణముల బలముల ♦ ననువుగాను । గొలుపు నేరుపు గడియించి ♦ కొని చెలంగె॥ ౬౭

ఇట్లు నాల్గువిధమ్ముల ♦ నెసఁగుచుండు । రాజనీతిని సకల తీ♦ర్థముల పటిమ
నడ్డులేకుండఁ గొలిపి య♦య్యవనిధవుఁడు । పొందె వాని ఫలమ్ములఁ ♦ బూర్ణముగను॥ ౬౮

కూటయుద్ధంబులోపలఁ ♦ గుశలుఁడయ్యు । ధర్మసంగ్రామమే సల్పు ♦ ధైర్యనిధిని
నతని వరియించె నభిసారి ♦ కానుగతిని । వీరునె వరించుచుండెడు ♦ విజయలక్ష్మి॥ ౬౯

విక్రమము చేత శత్రువుల్ ♦ విరిగియుంట । రణమె దుర్లభమయ్యె నా♦రాజమణికి
వాసనకె యన్యగజములు ♦ భగ్నమౌట । మదకరికిఁ బోరె పొసఁగని ♦ మాడ్కి దోఁప॥ ౭౦

పెరుగు చంద్రుండు దప్పక ♦ తరుగుచుండుఁ । గడలియును నవ్విధంబునే ♦ కాంచుచుండు
భూపుఁడును వృద్ధి వారినే ♦ పోలుచుండు । వారివలె క్షైణ్యమింతయుఁ ♦ బడయకుండు॥

తగని దారిద్ర్యబాధచే ♦ తనుగృశించి । యర్థులైనట్టి విద్వాంసు ♦ లమ్మహాత్ముఁ
జేరినంతనె దాతలై ♦ చెలఁగుచుండ్రు । కడలిఁ జేరినయట్టి మే♦ఘముల కరణి॥ ౭౨

శ్లాఘ్యమైనట్టి కార్యముల్ ♦ సలుపుచున్నఁ । బొగడ నాతఁడు లజ్జను ♦ బొందుచుండె
నట్టులొనరించుచున్నట్టి ♦ యరులవలన । నంతకంతకు వర్ధిల్లె ♦ నతనికీర్తి॥ ౭౩

దర్శనము చేత దురితంబుఁ ♦ దలఁగఁ జేసి । తమముఁ బోఁగొట్టి తత్త్వ తే♦జమునఁ జేసి
యపుడు పుట్టిన సూర్యుని ♦ యట్టులతఁడు । ప్రజల నిరతంబు స్వాతంత్ర్య ♦ పరులఁ జేసె॥ ౭౪

ఇందోరగతయః పద్మే । సూర్యస్య కుముదేంశవః
గుణాస్తస్య విపక్షేపి । గుణినో లేభిరేంతరం॥ ౭౫

పరాభిసంధానపరం । యద్యప్యస్య విచేష్టితం
జిగీషోరశ్వమేధాయ । ధర్మ్యమేవ బభూవ తత్॥ ౭౬

ఏవముద్యన్ప్రభావేణ । శాస్త్రనిర్దిష్టవర్త్మనా
వృషేవ దేవో దేవానాం । రాజ్ఞాం రాజా బభూవ సః॥ ౭౭

పంచమం లోకపాలానాం । తమూచుః సాధర్మ్యయోగతః
భూతానాం మహతాం షష్ఠ । మష్టమం కులభూభృతాం॥ ౭౮

దూరాపవర్జితచ్ఛత్రైః । తస్యాజ్ఞాం శాసనార్పితాం
దధుః శిరోభిర్భూపాలా । దేవాః పౌరందరీమివ॥ ౭౯

ఋత్విజః స తథానర్చ । దక్షిణాభిర్మహాక్రతౌ
తథా సాధారణీభూతం । నామాస్య ధనదస్య చ॥ ౮౦

ఇంద్రాద్వృష్టిర్నియమితగదోద్రేకవృత్తిర్యమోభూ
ద్యాదోనాథః శివజలపథః కర్మణే నౌచరాణాం
పూర్వాపేక్షీ తదనువిదధే కోశవృద్ధిం కుబేర
స్తస్మిన్ దండోపనతచరితం భేజిరే లోకపాలాః॥ ౮౧

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవి శ్రీకాళిదాసకృతౌ
అతిథివర్ణనో నామ సప్తదశః సర్గః

ఇందుకిరణములప్పద్మ ♦ మందుఁజొరవు । అర్కకిరణములకల్వ ♦ యందుఁజొరవు
కానియీగుణిగుణములు ♦ కానివాని । స్వాంతమందునఁజొచ్చును ♦ వింతగదుర॥ ౭౫

అశ్వమేధంబుకైజయ ♦ యాత్రవెడలు । సర్వపతియొనరించు సు♦ద్యోగమెల్లఁ
బగలుపంచుటకెత్తైనఁ ♦ బరమధర్మ । మగుచునొప్పారెనతనికి ♦ నమలమతికి॥ ౭౬

శాస్త్రములచే ప్రమార్గానఁ ♦ జనుచునిట్లు । తేజమునఁనాఁడునాట న♦ద్ధిల్లునతఁడు
దేవతలకెల్లదేవుఁడై ♦ తేజరిల్లిన । యింద్రుకైవడి రాజరా♦జేంద్రుఁడయ్యె॥ ౭౭

పంచముఁడవీవుదిక్పాల ♦ పాళియందు । షష్ఠుఁడవునీవు భూతసం♦చయమునందు
సప్తముఁడవీవు కులభూధ ♦ రాళియందు । నంచుఁబ్రజలెక్కవానియ ♦ ట్లాతఁడుంట॥

ఛత్రములదూరముగఁజెట్టి ♦ ధాత్రిపతులు । ప్రభువరునిశాసనస్థమా ♦ పనుపులెల్ల
మించుభక్తినిశిరసా వ♦హించిరెప్పుడు । నింద్రునాజ్ఞను సురలుగ్ర♦హించునట్లు॥ ౭౮

అశ్వమేధాంతమందు స♦య్యాతిథినృపతి । దక్షిణలఋత్విగాళిని ♦ దనిపివారి
సత్కరించినవిధముచే ♦ జగతియందు । నతనిధనదునినామంబు ♦ లయ్యెనొకటి॥ ౭౯

చ॥ సురపతివర్షముఙ్గురిసె ♦ సూర్యసుతుండుహరించె రోగముల్
వరుణుఁడుశాంతినిన్గొలిపె ♦ వార్ధిపథంబున నావికాళికిఙ్
సిరులనుగూర్చెఁగోశములఁ ♦ జేర్చెఁగుబేరుఁడు పూర్వమైత్రిచే
నరవరుఁగొల్చిరిట్లు శర♦ణాగతులట్టులు లోకపాలకుల్॥ ౮౦

గద్య.

ఇది శ్రీపరమేశ్వర కరుణాఫలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా
బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి
సోమనాధనామధేయప్రణీతంబయిన యాంధ్రరఘువం
శంబునందు నతిథివర్ణనంబను సప్తదశా
శ్వాసము సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

అష్టాదశః సర్గః

స నైషధస్యార్థపతేః సుతాయా । ముత్పాదయామాస నిషిద్ధశత్రుః
అనూనసారం నిషధాన్నగేంద్రాత్ । పుత్రం యమాహుర్నిషధాఖ్యమేవ॥ ౧

తేనోరువీర్యేణ పితా ప్రజాయై । కల్పిష్యమాణేన ననంద యూనా
సువృష్టియోగాదివ జీవలోకః । సస్యేన సంపత్తిఫలాత్మకేన॥ ౨

శబ్దాది నిర్విశ్య సుఖం చిరాయ । తస్మిన్ ప్రతిష్ఠాపితరాజశబ్దః
కౌముద్వతేయః కుముదావదాతై । ర్ద్యామర్జితాం కర్మభిరారురోహ॥ ౩

పౌత్రః కుశస్యాపి కుశేశయాక్షః । ససాగరాం సాగరధీరచేతాః
ఏకాతపత్రాం భువమేకవీరః । పురర్గళాదీర్ఘభుజో బుభోజ॥ ౪

తస్యానలౌజాస్తనయస్తదంతే । వంశశ్రియం ప్రాపనలాభిధానః
యో నడ్వలానీవ గజః పరేషాం । బలాన్యమృద్నాన్నలినాభవక్త్రః॥ ౫

నభశ్చరైర్గీతయశాః స లేభే । నభస్తలశ్యామతనుం తనూజం
ఖ్యాతం నభశ్శబ్దమయేన నామ్నా । కాంతం నభోమాసమివ ప్రజానాం॥ ౬

తస్మై విసృజ్యోత్తరకోసలానాం । ధర్మోత్తరస్తత్ప్రభవే ప్రభుత్వం
మృగైరజర్యం జరసోపదిష్ట । మదేహబంధాయ పునర్బబంధ॥ ౭

తేనద్విపానామివ పుండరీకో । రాజ్ఞామజయ్యో జనిపుండరీకః
శాంతే పితర్యాహృతపుండరీకా । యం పుండరీకాక్షమివ శ్రితా శ్రీః॥ ౮

స క్షేమధన్వాన మమోఘధన్వా । పుత్రం ప్రజాక్షేమవిధానదక్షం
క్ష్మాం లంభయిత్వా క్షమయోపపన్నం । వనే తపః క్షాంతతరశ్చచార॥ ౯

శ్రీ

రఘువంశము.

అష్టాదశాశ్వాసము.

గీతములు.

అర్థపతియను నిషధేంద్రు ♦ నాత్మజాత । యందుఁ గాంచెను జితవైరి ♦ యతిథి సుతుని
ఘనబలంబున నిషధాద్రి ♦ కంటెఁ దీసి । పోని వానిని నిషధాఖ్యఁ ♦ బిల్చినాఁడు॥ ౧

ఉరుపరాక్రమవంతుఁడై ♦ యుర్విజనుల । నేలఁ జాలు కుమారుని ♦ నృపతి చూచి
పూర్వవృష్టిఫలోన్ముఖ ♦ మైన పైరు । గాంచి పొంగెడు పల్లెయట్లు ♦ కడుఁ జెలంగె॥ ౨

అనుభవించి చిరమ్ము శ♦బ్దాదిసుఖము । లాత్మజాతుని కొసఁగి రా♦జ్యంబు నతిథి
కుముదములవలె నెంతయుఁ ♦ విమలములగు । కర్మములఁ గన్నయట్టి స్వ♦ర్గమ్ము నొందె॥ ౩

జలధిగంభీరచిత్తుఁడు ♦ జలజనయనుఁ । డర్గళాదీర్ఘభుజుఁడు ని♦షధుఁడు వీరుఁ
డైనకుశపౌత్రుఁ డేలె నే♦కాతపత్ర । ముగను సాగరపర్యంత ♦ భూమినెల్ల॥ ౪

అతనితరువాతఁ గులలక్ష్మి ♦ నతని సుతుఁడు । నళినముఖుఁ డగ్నితేజుఁడు ♦ నలుఁడు దాల్చి
కసవు నేలను గజమట్లు ♦ కసిమసంగి । పగబలమ్ముల మర్దించి ♦ నణఁచెనంత॥ ౫

ఖేచరచయంబు కీర్తింప ♦ కీర్తివాని । గగనసమనీలకాంతితోఁ ♦ గ్రాలువాని
శ్రావణంబట్లు ప్రియుఁడయి ♦ చనెడువాని । నభుఁ డనెడు పుత్రు నిషధనం♦దనుఁడు గాంచె॥

నలుఁడు ధర్మోత్తరుఁడు దన ♦ నందనునకుఁ । బ్రాకటోత్తరకోసల ♦ రాజ్యమొసఁగి
ముదిమి పేరిటి వెళ్లతో ♦ మెసలఁ జనియె । దేహబంధము మతిరాక ♦ తీఱిపోవ॥ ౬

నృపగజాళికిఁ దాఁ బుండ♦రీకమగుచుఁ । బుండరీకుఁడు నభునకుఁ ♦ బుట్టె నతనిఁ
బుండరీకముఁ గొని సిరి ♦ పుండరీక । నయను సేరమి గతిఁ జేర ♦ నభునివలె॥ ౭

క్షేమమొనరింప దక్షుఁ డా♦ క్షేమధన్వు । క్షమకుఁ గుణగణపుత్రుని ♦ క్షమకు నునిచి
సైకతాదినిఁ బట్టి విల్ దాల్చు ♦ పుండరీకుఁ । డధికశాంతుఁడు గాననిఁ దపము ♦ నాచరించె॥ ౮

అనీకినీనాం సమరేఽగ్రయాయీ । తస్యాపి దేవప్రతిమః సుతోఽభూత్
వ్యశ్రూయతానీకపదావసానం । దేవాది నామ త్రిదివేఽపి యస్య॥ ౧౦

పితా సమారాధన తత్పరేణ । పుత్రేణ పుత్రీ స యథైవ తేన
పుత్రస్తథైవాత్మజవత్సలేన । స తేన పిత్రా పితృమాన్ బభూవ॥ ౧౧

పూర్వస్తయోరాత్మసమే చిరోఢా । మాత్మోద్భవే వర్ణచతుష్టయస్య
ధురం నిధాయైక నిధిర్గుణానాం । జగామ యజ్వా యజమానలోకం॥ ౧౨

వశీ సుతస్తస్య వశంవదత్వాత్ । స్వేషామివాసీ ద్ద్విషతామపీష్టః
సకృద్వివిగ్నానపి హి ప్రయుక్తం । మాధుర్యమీష్టే హరిణాన్గ్రహీతుం॥ ౧౩

అహీనగుర్నామ స గాం సమగ్రా । మహీనబాహుద్రవిణః శశాస
యో హీనసంసర్గ పరాఙ్ముఖత్వా । ద్యువాప్యనర్థైర్వ్యసనైర్విహీనః॥ ౧౪

గురోః స చానంతర మంతరజ్ఞః । పుంసాం పుమానాద్య ఇవావతీర్ణః
ఉపక్రమైరస్ఖలితైశ్చతుర్భి । శ్చతుర్దిగీశ శ్చతురో బభూవ॥ ౧౫

తస్మిన్ప్రయాతే పరలోకయాత్రాం । జేతర్యరీణాం తనయం తదీయం
ఉచ్చైః శిరస్త్వా జ్జితపారియాత్రం । లక్ష్మీః సిషేవే కిలపారియాత్రం॥ ౧౬

తస్యాభవత్సూనురుదారశీలః । శిలః శిలాపట్టవిశాలవక్షాః
జితారిపక్షోఽపి శిలీముఖైర్యః । శాలీనతామవ్రజదీడ్యమానః॥ ౧౭

తమాత్మసంపన్న మనిందితాత్మా । కృత్వా యువానం యువరాజమేవ
సుఖాని సోఽభుంక్త సుఖోపరోధి । వృత్తం హి రాజ్ఞా ముపరుద్ధవృత్తం॥ ౧౮

తం రాగబంధిష్వవితృప్తమేవ । భోగేషు సౌభాగ్య విశేషభోగ్యం
విలాసినీనామ రతిక్షమాపి । జరా వృథా మత్సరిణీ జహార॥ ౧౯

ఉన్నాభ ఇత్యుద్గత నామధేయ । స్తస్యాయథార్థోన్నతనాభిరంధ్రః
సుతోఽభవత్పంకజనాభకల్పః । కృత్స్నస్య నాభిర్నృపమండలస్య॥ ౨౦

తతః పరం వజ్రధరప్రభావ । స్తదాత్మజః సంయతి వజ్రఘోషః
బభూవ వజ్రాకరభూషణాయాః । పతిః పృథివ్యాః కిల వజ్రనాభః॥ ౨౧

తస్మిన్గతే ద్యాం సుకృతోపలబ్ధాం । తత్సంభవం శంఖణ మర్ణవాంతా
ఉత్ఖాతశత్రుం వసుధోపతస్థే । రత్నోపహారైరుదితైః ఖనిభ్యః॥ ౨౨

మొదట దేవపదంబును ♦ దుదనసీక । శబ్దమొప్పెడు పేరుచే ♦ స్వర్గమునను
బరఁగుసమరాగ్రవర్తియా ♦ నురసముండు । దనయుఁడైపొల్చె క్షేమధ♦న్వానకు నంత॥

ఎంతయునుభక్తి సేవించు ♦ నితనిచేతఁ । దండ్రితాఁబ్రియానుకీర్తిఁ ♦ దనరినట్టి
యతిశయంబుగఁ బ్రేమించు ♦ నతనిచేత । నితఁడు పితృమంతుఁడనువాసి ♦ నెసఁగుచుండె॥

యాజిష్ఠుఁగు నైకనిధియయి ♦ యలరుతండ్రి । తనసముండగుతనయుపైఁ ♦ దానుశిరముఁ
దాల్చియుండిన వర్ణసం♦త్రాణభరముఁ । బెట్టియరిగెను వేల్పుల ♦ వీడుపట్టి॥ ౧౨

అతనిసుతుఁడు జితేంద్రియుఁ ♦ డమలమధుర । వాణియగుటనుబ్రజలకు ♦ వైరులకును
బ్రియుఁడుగానుండె బెదరిన ♦ మృగములైన । వశములగుఁగాదె తియ్యని♦ పలుకులకును॥

హీనసంగతిగనక య్యా♦హీనగుండు । పడుచువాఁడయ్యు వ్యసనాళిఁ ♦ బట్టువడక
చిరబలమైనట్టిభుజముల ♦ బలిమికలిమి । నేలఁజాలెడువాఁడయ్యె ♦ నెల్లభువిని॥ ౧౪

కండ్రిచనహృదయజ్ఞుఁడు ♦ దత్తుఁడతఁడు । భంగమొందక నాలుగు♦పాయములను
నాల్గుదిశలకుఁదానధి ♦ నాథుఁడయ్యె । భువికిదిగినట్టి యయ్యాది ♦ పురుషునట్లు॥ ౧౫

అరిహరుఁడతండుపరలోక ♦ యాత్రఁజనిన । నమ్మహాలక్ష్మినుచరిత్రు ♦ నతనిపుత్త్రు
నాత్మశీర్షోన్నతినిబారి ♦ యాత్రిగిరిని । గెల్చునాపారియాత్రునిఁ ♦ గొల్చెఁదమిని॥ ౧౬

అతఁడుగాంచెను శిలుఁడను ♦ సుతునిహితుని । రాపలకపంటి పేరుటు♦రమ్మువానిఁ
బగఱశరములగెల్చియుఁ ♦ బొగడికకును । లజ్జపడెడు నుదారశీ♦లమ్మువాని॥ ౧౭

అమలమతితండ్రిబుద్ధిచే ♦ నమరుకొమరు । నుంచియువరాజపదమున ♦ నొందెసుఖము
నృపతివృత్తంబు బందీల ♦ వృత్తిమట్లు । బంధకముగాదె సౌఖ్యాను ♦ భవమునకును॥ ౧౮

ప్రీతిఁగొల్పెడుభోగాలఁ ♦ దృప్తిగనక । పోయగముచేతనింకను ♦ సుందరులకు
భోగ్యుఁడౌ నృపుమత్సర ♦ మునసుపృథగఁ । దానుగొంపోయె భోగింప ♦ లేనిమదిమి॥ ౧౯

శిలునకున్నాభుఁడుదయించి ♦ పొలుపునించి । పేరునకుఁదగినట్లు గం♦భీరమైన
నాభినొప్పుచుఁ బంకజ♦నాభుఁబోలి । యఖిలనృపమండలికి నాభి♦యై వెలింగె॥ ౨౦

అతనికిజనించి వజ్రనా♦భాఖ్యసుతుఁడు । వజ్రితేజంబుబవరాన ♦ వజ్రిఘోష
మఘరవజ్రికరమ్ము లే ♦ ఘుండమిడెడు । నగలుగాఁగల పృథ్వికి ♦ నాథుఁడయ్యె॥ ౨౧

అతఁడుపుణ్యఫలంబగు ♦ నాకమరుగ । నహితులమద్రుంచుశంఖణు ♦ నతనిపుత్త్రుఁ
గంధిపర్యంతమాధాత్రి ♦ కినులఁగన్న । విమలరత్నాళికాన్కగాఁ ♦ బెట్టిగొలిచె॥ ౨౨

తస్యావసానే హరిదశ్వధామా పిత్ర్యం ప్రపేదే పదమశ్విరూపః
వేలాతటే షూషిత సైనికాశ్వం । పురావిదోయం వ్యుషితాశ్వమాహుః॥ ౨౩

ఆరాధ్య విశ్వేశ్వర మీశ్వరేణ । తేనక్షితేర్విశ్వసహో విజజ్ఞే
పాతుం సహో విశ్వసఖః సమగ్రాం । విశ్వంభరా మాత్మజమూర్తి రాత్మా॥ ౨౪

అంశే హిరణ్యాక్షరిపోః సజాతే । హిరణ్యనాభే తనయే నయజ్ఞః
ద్విషాం మసహ్యః సుతరాంతరూణాం । హిరణ్యరేతా ఇవసానిలోఽభూత్॥ ౨౫

పితాపితౄణామనృణస్తమంతే । వయస్యనంతాని సుఖానిలిప్సుః
రాజానమాజాను విలంబిబాహుం । కృత్వాకృతీవల్కలవాన్ బభూవ॥ ౨౬

కౌశల్య ఇత్యుత్తర కోసలానాం । పత్యుః పతంగాన్వయ భూషణస్య
తస్యౌరసః సోమసుతః సుతోఽభూ । న్నేత్రోత్సవః సోమ ఇవద్వితీయః॥ ౨౭

యశోభిరాబ్రహ్మసభం ప్రకాశః । సబ్రహ్మభూయం గతిమాజగామ
బ్రహ్మిష్ఠమాధాయ నిజేధికారే । బ్రహ్మిష్ఠమేవస్వతనుప్రసూతం॥ ౨౮

తస్మిన్ కులాపీడనిభేవిపీడం । సమ్యఙ్మహీం శాసతిశాసనాంకాం
ప్రజాశ్చిరం సుప్రజసిప్రజేశే । ననందురానంద జలావిలాక్ష్యః॥ ౨౯

పాత్రీకృతాత్మా గురుసేవనేన । స్పష్టాకృతిః పత్త్రరథేంద్రకేతోః
తం పుత్రిణాం పుష్కరపత్రనేత్రః । పుత్రః సమారోపయదగ్రసంఖ్యాం॥ ౩౦

వంశస్థితిం వంశకరేణతేన । సంభావ్యభావీ ససఖామఘోనః
ఉపస్పృశన్ స్పర్శనివృత్తలౌల్య । స్త్రిపుష్కరేషు త్రిదశత్వమాప॥ ౩౧

తస్యప్రభానిర్జిత పుష్పరాగం । పౌష్యాంతిథౌ పుష్యమసూతపత్నీ
తస్మిన్నపుష్య న్నుదితే సమగ్రాం । పుష్టింజనాః పుష్య ఇవద్వితీయే॥ ౩౨

మహీం మహేచ్ఛః పరికీర్యసూనౌ । మనీషిణే జైమినయేర్పితాత్మా
తస్మాత్సయోగా దధిగమ్యయోగ । మజన్మనేకల్పత జన్మభీరుః॥ ౩౩

తతః పరం తత్ప్రభవః ప్రపేదే । ధ్రువోపమేయో ధ్రువసంధిరుర్వీం
యస్మిన్నభూజ్జ్యాయసి సత్యసంధే । సంధిర్ధ్రువః సంనమతామరీణాం॥ ౩౪

సుతేశిశావేవ సుదర్శనాఖ్యే । దర్శాత్యయేందు ప్రియదర్శనేసః
మృగాయతాక్షో మృగయావిహారీ । సింహాదవాప ద్విపదం నృసింహః॥ ౩౫

ఆతఁడంతంబుగన హరి♦దశ్వతేజుఁ । డశ్వనుఁ గంటి సుందరుఁ ♦ డతనికొమరుఁ
డంశుజనకుని రాజ్యంబు ♦ నబ్ధితటిని । నశ్వబలమిడ వ్యాపితాశ్వుఁ ♦ డందురతని॥ ౨౩

ఆక్షితీశుఁడు విశ్వేశు ♦ నర్చసల్ప । విశ్వమున్ భరించుశక్తిచే ♦ వెలయువాఁడు
విశ్వసహనామమొప్పెడు ♦ విశ్వసఖుఁడు । దనసరూపమెయైపొల్చు ♦ తనయుఁ డబ్బె॥

అతనికిని యజ్ఞునకు హిర♦ణ్యాక్షువైరి । యంశమొప్పు హిరణ్యనా♦భాఖ్యుఁడొదవ
రిపుతతికి దుస్సహుండయ్యె ♦ నృత్తములకు । వాతమునఁ గూడిన హిరణ్య♦రేతుపగిది॥ ౨౫

పితృతతికి ఋణంబు దీర్చి ♦ కృతిగనుండు । తండ్రియ జానుబాహుఁడౌ ♦ తనయున్ బృథుగ
నిలిపి ముదిమిని వల్కల♦ములను దాల్చె । సంతతానందమును గోరి ♦ స్వాంతమందు॥ ౨౬

సూర్యకులభూషణుండును ♦ సోమయాజి । యైతనర్చె హిరణ్యనా♦భాంకనృపతి
చందురునిఁ బోలెఁ గనులకు ♦ విందొనర్చు । నాగసునిఁ గాంచెఁ గౌశల్యుఁ ♦ డనెడువాని॥ ౨౭

బ్రహ్మసభదాఁకఁ దనయశః ♦ ప్రభలుచన్న । యతఁడు బ్రహ్మిష్ఠుఁడను తన ♦ యాత్మజాతు
బ్రహ్మవిదునుంచి తనదైన ♦ పదమునందు । బ్రహ్మలోపల నైక్య భా♦వంబువడసె॥ ౨౮

అతఁడు సుపుత్రవంతుఁడై ♦ యన్వయంపు । భూపసింహాసనాంకపు ♦ భూమినేల
బాధలను బాసి యానంద ♦ బాష్పములను । గనులరాల్చిరి ప్రజలెల్లఁ ♦ గాంచి సుఖము॥ ౨౯

తండ్రిసేవను యోగ్యుఁడై ♦ తనరునట్టి । గరుడకేతనునాకృతి ♦ వఱలునట్టి
పుత్రుఁడను పుత్రుఁడంగజ ♦ నేత్రుఁడతనిఁ । బుత్రవంతులకగ్రగాఁ ♦ బొదలఁజేసె॥ ౩౦

తృష్ణను జయించి మునుముందు ♦ జిష్ణుతోడ । మైత్రిగనున్న యాతఁడు ♦ పుత్త్రిచేతఁ
దిరముకులమని మూఁడు పు♦ష్కరములందు । భక్తిమీఱఁగ గ్రుంకి దే♦వత్వమొందె॥ ౩౧

పుష్యపూర్ణిమనాడు త♦త్పుత్రుపత్ని । కాంతిచేఁ బుష్యరాగంబు ♦ కంటెమించు
పుష్యునింగనె నాతఁడు ♦ పుష్యమట్లు । బొదలఁ బ్రజలును సంపూర్ణ ♦ పుష్టిగనిరి॥ ౩౨

అమ్మహాత్ముఁడు నుతురాజ్య ♦ మందునిల్పి । యాత్మవిదుఁడైన జైమిని ♦ నాశ్రయించి
యతనితో యోగవిధులెల్ల ♦ నభ్యసించి । జన్మభీరువు గాంచె న♦జన్మపదవి॥ ౩౩

అంతఁ బుష్యుని పుత్రుఁడై ♦ యలరునట్టి । ధరణిమణుఁడైన ధ్రువసంధి ♦ యవని నేలె
శ్రేష్ఠుఁడును సత్యసంధుఁడై ♦ చెలఁగుకతన । నరిప్రులసంధి ధ్రువమయి ♦ సతము వెలిఁగె॥

మృగనయనుఁడా నృసింహుఁడు ♦ మృతినిగాంచె । వేఁటలో నమృగేంద్రుచే ♦ విపినమందు
దర్శతరువాతి శశియట్లు ♦ దర్శనీయుఁ । డగుసుదర్శనుపుత్రు బా♦ల్యంబునందె॥ ౩౪

స్వర్గామినస్తస్యత మైకమత్యా । దమాత్యవర్గః కులతంతుమేకం
అనాథదీనాః ప్రకృతీరవేక్ష్య । సాకేతనాథం విధివచ్చకార॥ ౩౬

నవేందునాతన్నభసోపమేయం । శాబైక సింహేన చ కానసేన
రఘోః కులం కుట్మల పుష్కరేణ । తోయేన చాప్రౌఢ నరేంద్రమాసీత్॥ ౩౭

లోకేనభావీ పితురేవతుల్యః । సంభావితో మౌళి పరిగ్రహాత్సః
దృష్టోహివృష్ణన్ కలభప్రమాణో । ప్యాశాః పురోవాత మవాప్య మేఘః॥ ౩౮

తం రాజవీథ్యా మధిహస్తియంత్రా । మాధోరణాలంబిత మగ్ర్యవేషం
షడ్వర్ష దేశీయ మపిప్రభుత్వాత్ । ప్రైక్షంత పౌరాః పితృగౌరవేణ॥ ౩౯

కామం నసోకల్పత పైతృకస్య । సింహాసనస్య ప్రతిపూరణాయ
తేజోమహిమ్నా పునరావృతాత్మా । తద్వ్యాపచామీకరపింజరేణ॥ ౪౦

తస్మాదధః కించిదివావతీర్ణౌ । వసంస్పృశంతౌ తపనీయపీఠం
సాలక్తకౌ భూపతయః ప్రసిద్ధై । ర్వవందిరే మౌళిభిరస్య పాదౌ॥ ౪౧

మణౌ మహానీల ఇతిప్రభావా । దల్పప్రమాణేపి యథానమిథ్యా
శబ్దో మహారాజ ఇతిప్రతీత । స్తథైవ తస్మిన్ యుయుజేర్భకేపి॥ ౪౨

పర్యంత సంచారితచామరస్య । కపోల లోలోభయ కాకపక్షాత్
తస్యా ననాదుచ్చరితో వివాద । శ్చస్ఖాల వేలాస్వపినార్ణవానాం॥ ౪౩

నిర్వృత్త జాంబూనదపట్టబంధే । న్యస్తం లలాటే తిలకం దధానః
తేనైవశూన్యా న్యరిసుందరీణాం । ముఖాని సస్మేర ముఖశ్చకార॥ ౪౪

శిరీష పుష్పాధిక సౌకుమార్యః । ఖేదం సయాయాదపి భూషణేన
నితాంతగుర్వీమపి సోనుభావా । ద్ధురంధరిత్ర్యా బిభరాంబభూవ॥ ౪౫

న్యస్తాక్షరామక్షర భూమికాయాం । కార్త్స్న్యేనగృహ్ణాతి లిపింనయావత్
సర్వాణితావచ్ఛ్రుత వృద్ధయోగాత్ । ఫలాన్యుపాయుంక్త సదండనీతేః॥ ౪౬

ఉరస్యపర్యాప్త నివేశభాగా । ప్రౌఢీభవిష్యంత ముదీక్షమాణా
సంజాతలజ్జేవ తమాతపత్ర । చ్ఛాయాచ్ఛలేనోప జుగూహలక్ష్మీః॥ ౪౭

అనశ్నువానేన యుగోపమాన । మబద్ధమౌర్వీ కిణలాంఛనేన
అస్పృష్టఖడ్గ త్సరుణాపిచాసీ । ద్రక్షావతీతస్య భుజేనభూమిః॥ ౪౮

అవనిపతియిట్లుదివికేఁగ ♦ ననదలైన । ప్రజలఁ గాంచియమాత్య వ♦ర్గంబుగూడి
వంశమునకేకతంతువై ♦ వఱలుబాలు । నాథుఁజేసిరి సాకేత ♦ నగరమునకు|| ౩౬

బాలచంద్రునితోడి న♦భంబుకరణి । హరికిశోరమెఱుండెడు ♦ నడవిపగిదిఁ
దమ్మిమొగ్గయెక్రాలు స♦రమ్మురీతి । రఘుకులంబొప్పె నాచిన్ని♦రాజుఁగూడి|| ౩౭

అతఁడుకిరీటముదాల్ప ♦ నవనిజనులు । తండ్రిఁబోలునితండని ♦ తలఁచిరొకటఁ
గరభమంతటమొగిలేని ♦ గాలియెదుట । వీచుఁదోఁపదె దిశల వ్యా♦పించునట్లు|| ౩౮

సాదిన్రస్త్రమ్ములనుబట్టి ♦ సామజమ్ము । నెక్కి రాజపథమ్మున ♦ నృపతివెడల
నాతఁడాఱేండ్లవాఁడైన ♦ నధిపుఁడౌట । గౌరవించిరిజనకుని ♦ కరణిఁబ్రజలు|| ౩౯

నిండికూర్చుండఁగాని బా♦లుండుఱేఁడు । భూరితేజఃప్రభావంపుఁ ♦ జారుహేమ
కాంతివర్ధిల్లిపూర్ణుఁడై ♦ క్రాలుచుండె । జనకుసింహాసనంబుపై ♦ సంతసమున|| ౪౦

భద్రపీఠముదిగజాతి ♦ పైఁడిపాప । పీఠమంటకలత్తుక ♦ వెలయ వ్రేలు
బాలనరపాలపదముల ♦ వందనములు । చారుమకుటాలఱేఁడులు ♦ సలుపుచుండ్రి|| ౪౧

చిన్నదైననుగాంతులఁ ♦ జిమ్ముమంట । నీలమునువాడరే మహా♦నీలమనుచు
శిశువయైనను మిగులప్ర♦సిద్ధుఁడౌట । రాజునకుఁజెల్లెఁబో మహా ♦ రాజపదము|| ౪౨

పార్శ్వములఁజామరమ్ములు ♦ భటులువీవ । గండములకాకపక్షముల్ ♦ గదలుచుండు
నతనిముఖమునవెడలెడు ♦ నట్టిమాట । సింధుతీరములందైనఁ ♦ జెడకయుండు|| ౪౩

పైఁడిపట్టముతోఁగూడి ♦ పరిఢవిల్లి । నుదుటితిలకంబుచేతను ♦ బొదలునతని
నగుమొగమ్మురికాంతల ♦ మొగములందుఁ । గలుగుతిలకంబులనుమాపి ♦ చెలఁగుచుండు||

దిరిసెనకుమించుమెత్తని ♦ దేహమమరి । భూషలైననుగష్టానఁ ♦ బూనుచుండు
నాతఁడెంతయుగొప్పదౌ ♦ యవనిభరముఁ । దనప్రభావంబుచేఁగాదె ♦ తాల్పఁగనుట||

పలకమీఁదనువ్రాయంగఁ ♦ బడినయట్టి । యక్షరమ్ములనేర్చెను ♦ నంతలోనె
దండనీతిఫలమ్ముల ♦ తత్త్వమెల్ల । బుధులసాంగత్యమునఁజేసి ♦ పొందఁగలిగె|| ౪౬

స్థలముచాలమిచేయుండ వ♦క్షమ్మునందుఁ । దనువుపొదలంగ లేచి ల♦జ్జనొయనంగ
నాతపత్రంపునీడయన్ ♦ వ్యాజముసను । మించిసిరిభూవరునిఁ గౌఁగి♦లించుకొనియె|| ౪౭

కాడికింకనుబోల్పంగఁ ♦ గానియట్టి । గుణకిణంబులగుఱుతులు ♦ గొననియట్టి
కత్తిపిడియుంటనట్టి భూ♦కాంతమాళి । బాహుచేతనురక్షింపఁ ♦ బడియెఁబృథ్వి|| ౪౮

న కేవలం గచ్ఛతి తస్య కాలే। యయుః శరీరావయవా వివృద్ధిం
వంశ్యా గుణాః ఖల్వపి లోకకాంతాః। ప్రారంభసూక్ష్మాః ప్రథిమానమాపుః॥ ౪౮
సపూర్వజన్మాంతర దృష్టపారాః। స్మరన్నివాక్లేశకరో గురూణాం
తిస్రస్త్రివర్గాధిగమస్య మూలం। జగ్రాహ విద్యాః ప్రకృతీశ్చ పిత్ర్యాః॥ ౪౯
వ్యూహస్థితః కించిదివోత్తరార్ధ। మున్నద్ధచూడోంచిత సవ్యజానుః
ఆకర్ణమాకృష్ట సబాణధన్వా। వ్యరోచతాస్త్రేషు వినీయమానః॥ ౫౦
అథ మధువనితానాం నేత్రనిర్వేశనీయం
మనసిజతరుపుష్పం రాగబంధప్రవాళం
అకృతకవిధి సర్వాంగీణమాకల్పజాతం
విలసితపదమాద్యం యౌవనం స ప్రపేదే॥ ౫౧
ప్రతికృతిరచనాభ్యో దూతిసందర్శితాభ్యః
సమధికతర రూపాః శుద్ధసంతానకామైః
అధివివిదురమాత్యైరాహృతాస్తస్య యూనః
ప్రథమపరిగృహీతే శ్రీభువౌ రాజకన్యాః॥ ౫౩

ఇతి శ్రీ రఘువంశే మహాకావ్యే కాళిదాసకృతౌ
వంశానుక్రమో నామాష్టాదశః సర్గః

వయసుగడచినకొలఁదిని ♦ వసుమతీశు । నంగములెగాకసూక్ష్మమై ♦ యలరునట్టి
ప్రజలకెంతయుసంతోష ♦ పఱచునట్టి । కులగుణాళియుఁగూడ వృద్ధిఁగఁజొచ్చె॥ ౪౯

మూఁడువర్గాలమూలమౌ ♦ మూఁడువిద్య । లభ్యసించెను గురులకా♦యాసమిడక
చన్నజన్మంపుశాస్త్రసం ♦ స్మరణమనఁగఁ । బ్రజలసచివుల స్వాధీన ♦ పఱచుకొనియె॥ ౫౦

పైశరీరమునొకయింత ♦ పఱపియుంచి । యొడమతోడవంచి సికపైకి ♦ ముడిచికట్టి
యిడిశరమువింటఁజెవిదాఁక ♦ నీడ్చిగుణము । మెఱయుచుండెనువిలువిద్య ♦ గఱచివిభుఁడు॥

సీ॥ కామినీజనములు ♦ కన్నులతోఁగ్రోలు, నచ్ఛమరందంబు ♦ యౌవనంబు
అనురాగపల్లవం ♦ బమరునంగజవృక్షు, మందుఁగల్గుసుమంబు ♦ యౌవనంబు
సకలావయవముల ♦ సహజమైయొప్పారు, నంచితాభరణంబు ♦ యౌవనంబు
అఖిలవిలాసమ్ము ♦ లవతరించెడునట్టి, గూఢమూలపదంబు ♦ యౌవనంబు
ఇట్టియౌవనమరుదెంచి ♦ యింపునింప । దివ్యసుందరమూర్తియై ♦ తేజరిల్లె
రాజరాజేంద్రపూజిత ♦ గమ్యయశుఁడు । దర్శనీయాకృతివిభుఁడు సు♦దర్శనుండు॥ ౫౨

సీ॥ దూతికల్ పరికించి ♦ యేతెంచిలిఖియించి, భూపుకన్విందుగాఁ ♦ జూపినట్టి
చిత్రపటాళిలోఁ ♦ జెలఁగుచెల్వనకంటె, మించునందమ్ముతో ♦ మించువారు
వంశక్రమాగత ♦ పదవులలోపల, మన్నింపఁబడునట్టి ♦ మంత్రివరులు
మంచిసంతును రాజు ♦ గాంచునిమిత్తమై, యారసితెచ్చిన ♦ యట్టివారు
సన్నుతగుణాళినొప్పు రా♦కన్నెలపుడు । పరమసుగుణాభిరాముఁ డ♦ప్పడుచువేఁడు
మున్నెకైకొన్నయట్టియా ♦ భూమిరమల । సవతులుగఁజేసికొనికడు ♦ సంతసిలిరి॥ ౫౩

గద్య

ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా బుచ్చి
వేంకయామాత్య తనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి సోమనాథ
నామధేయ ప్రణీతంబయిన యాంధ్రరఘువంశంబునందు
వంశానుక్రమమను నష్టాదశాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

ఏకోనవింశః సర్గః

అగ్నివర్ణ మభిషిచ్య రాఘవః । స్వేపదే తనయమగ్నితేజసం
శిశ్రియే శ్రుతవతామ పశ్చిమః । పశ్చిమే వయసి నైమిషం వశీ॥ ౧

తత్ర తీర్థ సలిలేన దీర్ఘికా । స్తల్ప మంతరిత భూమిభిః కుశైః
సౌధవాసముటజేన విస్మృతః । సంచికాయ ఫలనిః స్పృహస్తపః॥ ౨

లబ్ధపాలన విధౌ నతత్సుతః । ఖేదమాప గురుణాహి మేదినీ
భోక్తుమేవ భుజనిర్జిత ద్విషా । నప్రసాధయితుమస్య కల్పితా॥ ౩

సోఽధికార మభికః కులోచితం । కాశ్చనస్వయమవర్తయత్సమాః
సం నివేశ్య సచివేష్వతః పరం । స్త్రీవిధేయ నవయౌవనోఽభవత్॥ ౪

కామినీ సహచరస్య కామిన । స్తస్యవేశ్మను మృదంగనాదిషు
ఋద్ధిమంత మధికర్ధిరుత్తరః । పూర్వముత్సవ మపోహదుత్సవః॥ ౫

ఇంద్రియార్థ పరిశూన్య మక్షమః । సోఢుమేక మపిసక్షణాంతరం
అంతరేవవిహరన్ దివానిశం । నవ్యపైక్షత సముత్సుకాః ప్రజాః॥ ౬

గౌరవాద్యదపి జాతుమంత్రిణాం । దర్శనం ప్రకృతి కాంక్షితం దదౌ
తద్గవాక్ష వివరావలంబినా । కేవలేన చరణేనకల్పితం॥ ౭

తం కృతప్రణత యోఽనుజీవినః । కోమలాత్మ నఖరాగరూషితం
భేజిరే నవ దివాకరాతప । స్పృష్టపంకజ తులాధిరోహణం॥ ౮

యౌవనోన్నత విలాసినీస్తన । క్షోభలోల కమలాశ్చదీర్ఘికాః
గూఢమోహన గృహాస్తదంబుభిః । సవ్యగాహత విగాఢ మన్మథః॥ ౯

శ్రీ

రఘువంశము.

ఏకోనవింశాశ్వాసము.

---:o:---

గీతములు.

అగ్నిసమ తేజమునఁబోల్చు ♦ నగ్నివర్ణుఁ । దనయునభిషేకమొనరించి ♦ తనపదమునఁ
బండితాగ్రణిరఘుకుల ♦ మండనుండు । విషయములనోర్చిచేరె నై♦మిషముముదిమి॥ ౧

తీర్థసలిలముచేతను ♦ దీర్ఘికలను । ధరణిఁబఱచినకుశలచేఁ ♦ దల్పములను
బర్ణగృహములచేసౌధ ♦ వాసములను । మఱచితపమాచరించె ని♦ర్మలినవృత్తి॥ ౨

అరులగెల్చినతవతండ్రి ♦ యల్లరులను । నణఁచుటకుఁగాక కేవల ♦ మనుభవింప
భువినొసఁగెఁగానఁగష్టంబుఁ ♦ బొందలేదు । రాజ్యమేలుటయందునా ♦ రాజసుతుఁడు॥3

తనకులోచిత రాజ్యపా♦లనముసల్పి స్వయముగాఁగొన్నియేండ్లంత ♦ సచివులందుఁ
బెట్టియేల్పడిభారంబు ♦ వెలఁదులకును । దనదునెవయౌవనంబెల్ల ♦ ధారవోసె॥ ౪

కామినులఁగూడిక్రీడించు ♦ కాముకునకు । నుత్సవంబులపయిఁబయి ♦ నుత్సవమ్ము
లంతకంతకుఠీవితో ♦ నలరఁజొచ్చెఁ । దనరనగరునసతము మృ♦దంగరవము॥ ౫

విషయములనొక్కక్షణమేని ♦ విడిచియుండ । నోర్వఁజాలనియట్టిచూ ♦ యుర్వినాథుఁ
డంతిపురియందెకడపె న ♦ హర్నిశంబు । దర్శనోత్సుకయౌప్రజఁ ♦ దలఁపకుండ॥ ౬

సచివులందలిమోమాట ♦ జనులుగోరు । దర్శనంబియ్యనొకవేళఁ ♦ దలఁచెనేని
పాదమునుజాచి చూపుగ♦వాక్షమందు । నదియెదర్శనమనుకొన ♦ నతనిప్రజలు॥ ౭

మృదునఖారుణకాంతులు ♦ మీఁదఁబర్వ । నెంతయునురమ్యమైన లే♦యెండనొప్పు
పద్మమునుబోలుమందు న♦ప్పాదమునకె । భృత్యతతిభక్తిమ్రొక్కి య♦ర్పించెసేవ॥ ౮

కాంతలవిలాసవతుల శృం♦గారచనుల । చేతఁగలఁగిచలించు కం♦జాతములను
లోనసురతగృహమ్ములఁ ♦ బూనిచెలఁగు । దీర్ఘికలఁబొఢమదనుండు ♦ దేలెఁగేలి॥ ౯

తత్రసేక హృతలోచనాంజనైః । ధౌతరాగపరిపాటలాధరైః
అంగనాస్త మధికం వ్యలోభయ । న్నర్పిత ప్రకృతికాంతిభిర్ముఖైః॥ ౧౦

ఘ్రాణకాంత మధుగంధకర్షిణీః । పానభూమిరచనాః ప్రియాసఖః
అభ్యపద్యత స వాసితాసఖః । పుష్పితాః కమలినీరివద్విపః॥ ౧౧

సాతిరేక మదకారణం రహః । స్తేనదత్త మభిలేషురంగనాః
తాభిరప్యుపహృతం ముఖాసవం । సోపిబ ద్వకుళతుల్య దోహదః॥ ౧౨

అంకమంక పరివర్తనోచితే । తస్యనిన్యతుర శూన్యతాముభే
వల్లకీచ హృదయంగ మస్వనా । వల్గువాగపిచ వామలోచనా॥ ౧౩

సస్వయంప్రహత పుష్కరః కృతీ । లోలమాల్యవలయో హరన్మనః
నర్తకీ రభినయాతి లంఘినీః । పార్శ్వవర్తిషు గురుష్వలజ్జయత్॥ ౧౪

చారునృత్య విగమే చతన్ముఖం । స్వేదభిన్నతిలకం పరిశ్రమాత్
ప్రేమదత్త వదనానిలః పిబ । న్నత్యజీవ దమరాలకేశ్వరౌ॥ ౧౫

తస్యసావరణ దృష్టసంధయః । కామ్యవస్తుషు నవేషుసంగినః
వల్లభాభిరుపసృత్య చక్రిరే । సామిభుక్త విషయాః సమాగమాః॥ ౧౬

అంగుళీకిసలయాగ్ర తర్జనం । భ్రూవిభంగ కుటిలంచ వీక్షితం
మేఖలాభి రసకృచ్చ బంధనం । వంచయన్ ప్రణయినీరవాపసః॥ ౧౭

తేనదూతి విదితం నిషేదుషా । పృష్ఠతః సురతవార రాత్రిషు
శుశ్రువే ప్రియజనస్య కాతరం । విప్రలంభ పరిశంకినోవచః॥ ౧౮

లౌల్యమేత్య గృహిణీ పరిగ్రహా । న్నర్తకీష్వ సులభా సుతద్వపుః
వర్తతే స్మసకథం చిదాలిఖ । న్నంగుళీక్షరణ సన్నవర్తికః॥ ౧౯

ప్రేమగర్విత విపక్షమత్సరా । దాయతాచ్చ మదనాన్మహీక్షితం
నిన్యురుత్సవ విధిచ్ఛలేనతం । దేవ్య ఉజ్ఝిత రుషః కృతార్థతాం॥ ౨౦

ప్రాతరేత్య పరిభోగశోభినా । దర్శనేన కృతఖండనవ్యథాః
ప్రాంజలిః ప్రణయినీః ప్రసాదయన్ । సోదునోత్ప్రణయ మంథరః పునః॥ ౨౧

స్వప్నకీర్తిత విపక్షమంగనాః । ప్రత్యభైత్సురవదంత్య ఏవతం
ప్రచ్ఛదాంత గళితాశ్రుబిందుభిః । క్రోధభిన్న వలయైర్వివర్తనైః॥ ౨౨

కనులకాటుకచల్లులఁ ♦ గరఁగిపోవఁ । బెదవులందలిరంగెల్ల ♦ వీడిపోవ
సహజసుందరవదనలౌ ♦ చానలచట । నధికమోహంబు గొల్పి ర♦య్యవనిపతికి॥ ౧౦

మధురమధుగంధములనీని ♦ మననుఁగొల్పు । పానభూమినిఁబ్రియులతోఁ ♦ బ్రభుఁడుసొచ్చె
బాగుగావికసించిన ♦ పద్మవనముఁ । గరిణులనుగూడి కరిసొచ్చు ♦ కరణిదోఁప॥ ౧౧

అంగనలుగోరనేకత ♦ మందునొసఁగె । నతఁడుమదకారియైన ము♦ఖాసవంబు
వకుళమట్టులుదానును ♦ వాంఛఁగ్రోలె । నతివలొసఁగినవారి ము♦ఖాసవంబు॥ ౧౨

నిత్యమునుదాముగ్రోలించు ♦ నెలవుగాన । రెండుమాత్రమెవీడ వా ♦ కేలితోడను
విమలహృద్యరవంబీను ♦ వీణెయొకటి । రమ్యవాక్కులుగలిగిన ♦ రమణియొకతె॥ ౧౩

కంకణమ్ములుహారముల్ ♦ గదలుచుండ । నెంతయుమనోహరముగ వా♦యించివీణ
నభినయంబొజ్జకడనుండు ♦ నపుడెతప్ప । నాటకస్త్రియలకుఁగొల్పె ♦ నతఁడులజ్జ॥ ౧౪

ముదముఁగొల్పెడునాట్యము ♦ ముగియబడలి । చెమటఁజెరిగినతిలకంబు ♦ చెలఁగుసతుల
మోములనుబ్రేమతోనూది ♦ భూవిభుండు । దేవధనపతులనుమించె ♦ జీవితమున॥ ౧౫

పరులవలననొస్వాయమొతాఁ ♦ బడసినట్టి । తృప్తతలేదని నూతన ♦ సంగమములు
సగములైపోవుచుండెను ♦ సత్వరముగ । నున్నదున్నట్టురాణులు ♦ దన్నుఁజేర॥ ౧౬

ప్రియలవంచింపయత్నించు ♦ ప్రియుఁడువడసె । చిగురువోల్ వారిమునివ్రేళ్ల♦చేతివెఱపు
బొమలువిఱిచినవక్రత ♦ నమరుచూపు । తఱచుమొలనూళ్ళచేతి బం♦ధనపుఁదీపు॥ ౧౭

రతికినిశ్చయమైనట్టి ♦ రాత్రులందు । వెనుకదూతికచూపిన ♦ పీటనుండి
తన్నుశంకించిప్రియురాండ్రు ♦ తఱచునాడు । విరహవాక్యంబులనువిను ♦ వీనులలర॥ ౧౮

పత్నులాపినఁబతిదాను ♦ వారసతుల । దుర్లభలమీఁదితమినేమి ♦ తోఁచకుండఁ
గడపెవారలవ్రాయుచుఁ ♦ గాలమెల్లఁ । జెమటచేవ్రేళులనుజారఁ ♦ జేతిపుల్ల॥ ౧౯

వలచెఁబతిమమ్మెయనిగర్వ ♦ పడెడునట్టి । సవతులకుమండిమన్మథ ♦ జ్వాలనుండి
యుత్సవంబులమిషచేత ♦ నుడిగియలుక । నతనిఁదెచ్చికృతార్థలై ♦ రతనిసతులు॥ ౨౦

కుపితలఁబ్రసన్నలఁగఁజేసి ♦ కొనఁగనెంచి । వచ్చివేఁకువకేల్మోడ్చె ♦ వంచకుండు
భోగమునుదెల్పుకన్నుల ♦ పొలుపుతోడ । నదియెరేపెనువారిలో ♦ నలుకమరల॥ ౨౧

విభుఁడుకలలోనసవతుల ♦ పేరులెత్త । నతనివిదలించివైచిన ♦ యట్లుతిరిగి
వెనుకకుఁబరుండికన్నీరు ♦ విడిచిసెజ్జ । విఱిచివైచిరికంకణాల్ ♦ వెలఁదులలిగి॥ ౨౨

ఏకోనవింశః సర్గః

సృష్టపుష్ప శయనాల్లతాగృహాత్ । ఏత్యదూతికృత మార్గదర్శనః
అన్వభూత్పరిజనాంగనారతం । సోఽవరోధ భయవేపథూత్తరం॥ ౨3

నామవల్లభజనస్య తేమయా । ప్రాప్యభాగ్య మపితస్యకాంక్ష్యతే
లోలుపంబత మనోమమేతితం । గోత్రవిస్ఖలిత మూచురంగనాః॥ ౨౪

చూర్ణబభ్రులులితస్రగాకులం । ఛిన్నమేఖలమలక్తకాంకితం
ఉత్థితస్య శయనం విలాసిన । స్తస్యవిభ్రమరతాన్యపావృణోత్॥ ౨౫

సస్వయంచరణరాగమాదధే । యోషితాంనచ తథాసమాహితః
లోభ్యమాన నయనః శ్లథాంశుకై । ర్మేఖలాగుణపదైర్నితంబిభిః॥ ౨౬

చుంబనే విపరివర్తితాధరం । హస్తరోధి రశనావిఘట్టనే
విఘ్నితేచ్ఛమపితస్య సర్వతో । మన్మథేంధనమభూద్వధూరతం॥ ౨౭

దర్పణేషు పరిభోగ దర్శినీ । ర్నర్మపూర్వమనుపృష్ఠ సంస్థితః
ఛాయయాస్మిత మనోజ్ఞయావధూ । ర్హ్రీనిమీలిత ముఖీశ్చకార సః॥ ౨౮

కంఠసక్త మృదుబాహుబంధనం । న్యస్తపాదతల మగ్రపాదయోః
ప్రార్థయంత శయనోత్థితం ప్రియా । స్తంనిశాత్యయ విసర్గచుంబనం॥ ౨౯

ప్రేక్ష్యదర్పణ తలస్థమాత్మనో । రాజవేష మతిశక్రశోభితం
పిప్రియేన సతథాయథా యువా । వ్యక్తలక్ష్మపరిభోగమండనం॥ 30

మిత్రకృత్య మపదిశ్య పార్శ్వతః । ప్రస్థితం తమనవస్థితం ప్రియాః
విద్మహే శఠపలాయనచ్ఛలా । న్యంజసే తిరురుధుః కచగ్రహైః॥ 3౧

తస్యనిర్దయ రతిశ్రమాలసాః । కంఠసూత్ర మపదిశ్యయోషితః
అధ్యశేరత బృహద్భుజాంతరం । పీవరస్తనవిలుప్త చందనం॥ 3౨

సంగమాయ నిశిగూఢచారిణం । చారదూతి కథితం పురోగతాః
వంచయిష్యసి కుతస్తమోవృతః । కాముకేతిచకృషుస్తమంగనాః॥ 33

యోషితా ముడుపతేరివార్చిషాం । స్పర్శనిర్వృతిమసావవాప్నువన్
ఆరురోహ కుముదాకరోపమాం । రాత్రిజాగర పరోదివాశయః॥ 3౪

వేణునాదశనపీడితాధరా । వీణయానఖపదాంకితోరవః
శిల్పకార్య ఉభయేనవేజితా । స్తం విజిహ్మనయనావ్యలోభయన్॥ 3౫

దూతికలుచూపుమార్గానఁ ♦ బ్రీతినరిగి । తీర్చియుండినవిరిసెజ్జఁ ♦ దీఁగెయుండ్లఁ
బరిజనస్త్రీలతోసల్పెఁ ♦ బతిరతంబు । పత్నులభయంబుచేమేను ♦ వణఁకుచుండ॥ ౨౩

పిలిచితిగనన్నుఁబ్రియురాలి ♦ పేరువెట్టి । యామెభాగ్యమెనాకును ♦ నబ్బనిమ్మ
మదియునదెకోరెనంచని ♦ మగువలంద్రు । తప్పువేళ్ళనుబిలుచు నా♦తనికిసతము॥ ౨౪

కలితరాగంబుచెదరిన ♦ యలరుసరులు । చెడినమొలనూళ్లు లత్తుక ♦ చిన్నెలుండు
నతఁడులేచినపానుపే ♦ యతనిపైన । సురతకేళీవిలాసముల్ ♦ చూపుచుండు॥ ౨౫

లలనలకుఁదానెపాదాల ♦ లక్కరసము । గూర్చునతనికిమదిదానఁ ♦ గుదురదయ్యె
నంకుశమజారివేషుల ♦ యలరుచుండు । పిఱుఁదులకుదృష్టిమాటికిఁ ♦ బఱచుచుండు॥ ౨౬

ముద్దుగొనకుండవెన్కకు ♦ మోవిఁద్రిప్ప । పోకముడివిప్పవాస్తంబుఁ ♦ బోవనెట్టు
వెలఁదులరతంబుగోర్కికి ♦ విఘ్నమిడియు । నతనికామాగ్నికింధన ♦ మైతనర్చె॥ ౨౭

అద్దమునసుపభోగచి♦హ్నములఁజూచు । చెలువలకువెన్క వేడ్కమై ♦ నిలిచితనదు
నవ్వుప్రతిబింబమునఁజూపి ♦ నానచేత । వారుదలవంచుకొనఁజేసెఁ ♦ బార్థివుండు॥ ౨౮

కాంతుఁడెడఁబాయనెంచి ని♦శాంతమందుఁ । దల్పమునువీడఁబ్రియురాండ్రు♦తన్నుపాలు
కంఠమునుమృదుకరములఁ ♦ గౌఁగిలించి । ముద్దువేఁడిరిపాదాగ్రి ♦ మలనునిల్చి॥ ౨౯

భోగచిహ్నాళియనియెడు ♦ భూషణాళి । కలరినట్టులుపడుచుండెఁ ♦ డలరలేదు
శకునిమించెడురాజ వే♦షంబుతోడ । సద్దమునబింబితంబైన ♦యపుడుకూడ॥ ౩౦

ఆప్తుకార్యంబుపేర్వెట్టి ♦ యన్యకాంతఁ । జేరఁబోఁగఁదమకింపఁ ♦ జేరిప్రియలు
నీవుపరువెత్తుమిమలోని ♦ నిజముదెలిసె । నిలుశఠుఁడయంచుసిగఁబట్టి ♦ నిలిపిరతని॥ ౩౧

అతనిరతిపీడనెంతయు ♦ నలసిసతులు । కౌఁగిలింతనెపమ్మున ♦ గంధమెల్ల
గొప్పపాలిండ్లఁజేడుల్చి ♦ విప్పటురము । నందు నిద్రనుజెందిరి ♦ హాయిగాను॥ ౩౨

గూఢముగరాత్రిఁబ్రియురాలిఁ ♦ గూడఁబోవు । సంగతినిదూతికలచేత ♦ సకియలెఱిఁగి
ముందుగానేగికాముకా ♦ మోసపుత్తె । చీఁకటినినసిస్వగృహముల్ ♦ చేర్చిరతని॥ ౩౩

కామినీస్పర్శమనుచంద్రి ♦ కాంతిసలరి । మించుకేళినిరేయెల్ల ♦ మేలుకాంచి
పగటిపూఁటనువాయిగాఁ ♦ బవ్వళించి । రాజురంజిల్లెఁగుముదా క♦రంబువోలె॥ ౩౪

వేణువునఁబంటినొక్కుల ♦ పెదవినునిచి । గోటినొక్కులతోడమీఁదఁ ♦ గూర్చివీణఁ
గప్పమునరెండుశిల్పముల్ ♦ గఱచుసతుల । కుటిలదృష్టులనృపునకుఁ ♦ గొలిపెబాళి॥ ౩౫

అంగసత్త్వ వచనాశ్రయం మిథః । స్త్రీషు నృత్య ముపధాయదర్శయన్
స ప్రయోగ నిపుణైః ప్రయోక్తృభిః । సంజఘర్ష సహమిత్రసన్నిధౌ॥ ౩౬

అంసలంబి కుటజార్జున స్రజః । స్తస్యనీపరజసాంగరాగిణః
ప్రావృషి ప్రమద బర్హిణేష్వభూత్ । కృత్రిమాద్రిషు విహారవిభ్రమః॥ ౩౭

విగ్రహాచ్చ శయనే పరాఙ్ముఖీః । ర్నానునేతు మబలాః సతత్వరే
ఆచకాంక్ష ఘనశబ్దవిక్లబాః । స్తావివృత్య విశతీర్భుజాంతరం॥ ౩౮

కార్తికీషు సవితానహర్మ్యభాక్ । యామినీషు లలితాంగనా సఖః
అన్వభుంక్త సురతశ్రమాపహాం । మేఘముక్త విశదాం సచంద్రికాం॥ ౩౯

సైకతంచ సరయూం వివృణ్వతీం । శ్రోణిబింబమివహంస మేఖలం
స్వప్రియా విలసితానుకారిణీం । సౌధజాల వివరైర్వ్యలోకయత్॥ ౪౦

మర్మరైరగురుధూపగంధిభి । ర్వ్యక్తహేమరశనైస్తమేకతః
జహ్రురాగ్రథన మోక్షలోలుపం । హైమనైర్నివసనైః సుమధ్యమాః॥ ౪౧

అర్పితస్తిమిత దీపదృష్టయో । గర్భవేశ్మసు నివాతకుక్షిషు
తస్య సర్వసురతాంత రక్షమాః । సాక్షితాం శిశిరరాత్రయోయయుః॥ ౪౨

దక్షిణేన పవనేన సంభృతం । ప్రేక్ష్య చూత కుసుమం సపల్లవం
అన్వనైషుర విధూతవిగ్రహా । స్తం దురుత్సహ వియోగమంగనాః॥ ౪౩

తాః స్వమంక మధిరోప్య దోలయా । ప్రేంఖయన్పరిజనాపవిద్ధయా
ముక్తరజ్జు నిబిడం భయచ్ఛలాత్ । కంఠబంధన మవాపబాహుభిః॥ ౪౪

తంపయోధర నిషిక్తచందనై । ర్మౌక్తిక గ్రథితచారుభూషణైః
గ్రీష్మవేష విధిభిః సిషేవిరే । శ్రోణిలంబి మణిమేఖలైః ప్రియాః॥ ౪౫

యత్సభగ్న సహకారమాసవం । రక్తపాటల సమాగమం పపౌ
తేనతస్య మధునిర్గమాత్కృశ । శ్చిత్తయోని రభవత్పునర్నవః॥ ౪౬

ఏవమింద్రియ సుఖాని నిర్విశ । న్నన్యకార్య విముఖః సపార్థివః
ఆత్మలక్షణ నివేదితానృతూ । నత్యవాహయదనంగవాహితః॥ ౪౭

తంప్రమత్త మపినప్రభావతః । శేకురాక్రమితుమన్యపార్థివాః
ఆమయస్తు రతిరాగసంభవో । దక్షశాప ఇవ చంద్రమక్షిణోత్॥ ౪౮

అంగవాగ్భావములతోడి ♦ యభినయమ్ము । నతివలకు నంతరంగమ్ము ♦ నందు సేర్చి
చిత్రముగ మిత్రులందు ద ♦ ర్శింపఁజేసి । యభినయాచార్యులను మించి ♦ యలరుచుండె॥

భుజములనుమద్దిమల్లెల ♦ పూలసరులు । కడిమిపుష్పాదిపూఁత యం ♦ గమునఁబొదల
నాటనెమళులనొప్ప శ్రీ ♦ డాద్రులందుఁ । గేళిసలిపెను దద్వర్ష ♦ కాలమందు॥ ౩౬

ఉఱుములకునుల్కి వారలే ♦ యురముఁజేర । నచ్చటనుగోరియలుకచేఁ ♦ బడకయుందుఁ
బెడమొకము వెట్టిపండిన ♦ ప్రియలసతుల । ననునయింపంగఁద్వరపడఁ ♦ డవనివిభుఁడు॥

రామలనుగూడికార్తిక ♦ రాత్రులందు । మేలుకట్టులనొప్పారు ♦ మేడలందు
రాజునునతంబుననుగన్న ♦ శ్రీమముఁదొలఁచు । ఘనరహితశుభ్రచంద్రిక ♦ లనుభవించె॥

ఇనుకదిబ్బలుపిఱుఁదులై ♦ యింపునింప । హంసపిండులు మొలనూలి ♦ యందమొందఁ
దనప్రియలఁబోలుసరయువు ♦ ధరణిధవుఁడు । గాంచె మేడలసోరణ ♦ గండ్లనుండి॥ ౪౦

అగుపడఁగహేమ మేఖల ♦ లగరుధూప । వాసనలుగ్రమ్మమర్మర ♦ ధ్వనులునిగుడఁ
గటులహేమంతవసనముల్ ♦ గట్టివిప్ప । నతనికినుమధ్యలెంతయు ♦ హర్షమిడెరి॥ ౪౧

గాలిలేనట్టిలోపలి ♦ గదులయందు । నిలిచివెలిఁగెడుదీపముల్ ♦ నేత్రములుగ
మరునికేళికిఁదగిన హే ♦ మంతరాత్రు । లతనికృత్యమ్ములకుసాక్షు ♦ లై చెలంగె॥ ౪౨

దక్షిణపుగాలిచేతఁ జూ ♦ తము చిగిర్చె । పూచుటనుజూచియతనితోఁ ♦ బొలఁతులంతఁ
బొలయలుకమాని స్నేహంబుఁ ♦ బూనిరింక । నోర్వసాధ్యంబుగాదు వి ♦ యోగమంచు॥ ౪౩

తూఁగుమంచానునిగలఁ ♦ దొడను జేర్చి । యుండునాతఁడు సేవకు ♦ లూచియూచి
వీడఁబగ్గాలుపడిపోవు ♦ భీతిమిషను । బడసెఁగౌఁగిలి నెలఁతల ♦ బాహువులను॥ ౪౪

స్తనములనుజారుచందన ♦ చర్చఁగూర్చి । ముత్తెములనొప్పుభూషణ ♦ ములను దాల్చి
మొలలమణిమేఖలలుఁ వ్రేలి ♦ చెలఁగుచుండ । స్వామిఁగొల్చిరిగ్రీష్మ వే ♦ షములఁ బ్రియలు॥

పాటలీపుష్పముల నెత్తు ♦ సలుపఁబడిన । మావిచిగురులచేనైన ♦ మద్యమాన
మధువుపోయినఁగ్రుశియించు ♦ మదనుఁడంత । నతనిలోనూత్న భావంబు ♦ నందె మరల॥ ౪౫

మన్మథప్రేరణంబున ♦ మనుజనాథుఁ । డనుభవించుచువిషయ సౌ ♦ ఖ్యములనిట్టు
లితరకార్యమ్ములనుమాని ♦ ఋతువులెల్లఁ । గడపెఁదల్లక్షణంబు లం ♦ గమునఁదాల్చి॥ ౪౬

వ్యసనపరుఁడయ్యె నతనిప్ర ♦ భావమునను । బరిభవింపంగలేరైరి ♦ పరులునృపులు
కాని రతిరాగజనిత రో ♦ గమునసతఁడు । దక్షుశాపానశశివలెఁ ♦ దఱుఁగఁజొచ్చె॥ ౪౭

దృష్టదోషమపి తన్న సోఽత్యజత్ । సంగవస్తు భిషజామనాశ్రవః
స్వాదుభిస్తు విషయైర్హృతస్తతో । దుఃఖమింద్రియగణో నివార్యతే॥ ౪౯

తస్య పాండువదనాల్పభూషణా । సావలంబగమనా మృదుస్వనా
యక్ష్మణః పరిహాణిరాయయౌ । కామయానసమవస్థయా తులాం ౫౦

వ్యోమపశ్చిమకళాస్థితేందు వా । పంకశేషమివ ఘర్మపల్వలం
రాజ్ఞి తత్కులమభూత్ క్షయాతురే । వామనార్చిరివ దీపభాజనం॥ ౫౧

బాఢమేషు దివసేషు పార్థివః । కర్మ సాధయతి పుత్రజన్మనే
ఇత్యదర్శితరుజోఽస్య మంత్రిణః । శశ్వదూచురఘశంకినీః ప్రజాః॥ ౫౨

సత్వనేకవనితాసఖోఽపి సన్ । పావనీమనవలోక్య సంతతిం
వైద్యయత్నపరిభావినం గదం । న ప్రదీప ఇవ వాయుమత్యగాత్॥ ౫౩

తం గృహోపవన ఏవ సంగతాః । పశ్చిమక్రతువిదా పురోధసా
రోగశాంతిమపదిశ్య మంత్రిణః । సంభృతే శిఖిని గూఢమాదధుః॥ ౫౪

తైః కృతప్రకృతిముఖ్యసంగ్రహై । రాశు తస్య సహధర్మచారిణీ
సాధు దృష్టశుభగర్భలక్షణా । ప్రత్యపద్యత నరాధిపశ్రియం॥ ౫౫

తస్యాస్తథావిధనరేంద్రవిపత్తిశోకా । దుష్ణైర్విలోచనజలైః ప్రథమాభితప్తః
నిర్వాపితః కనకకుంభముఖోజ్ఝితేన । వంశాభిషేకవిధినా శిశిరేణ గర్భః॥ ౫౬

తం భావాయ ప్రసవసమయాకాంక్షిణీనాం ప్రజానా
మంతర్గూఢం క్షితిరివ నభో బీజముష్టిం దధానా
మౌలైః సార్ధం స్థవిరసచివైర్హేమసింహాసనస్థా
రాజ్ఞీ రాజ్యం విధివదశిషద్భర్తురవ్యాహతాజ్ఞా॥ ౫౭

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కాళిదాసకృతావగ్నివర్ణ
శృంగారో నామైకోనవింశః సర్గః.

వినఁడువైద్యులమాటలు ♦ గనఁడుకీడు । మద్యవనితాదివిషయముల్ ♦ మానలేఁడు
ప్రీతికరమైనవ్యసనాళి ♦ చేతఁబడిన । నెంతకష్టమువారింప ♦ నింద్రియముల॥ ౪౯
మోము తెలుపెక్కెభూషణ ♦ ములునుగాఁగె । నుడిరసమునుఁ ద్రొక్కెఁజెరలచే ♦ నడపుసెగ్గె
కాముకావస్థ రాజయ ♦ క్ష్మవ్యవస్థ । రెండునుసమానముగఁదోఁచు ♦ చుండెఁజూడ॥ ౫౦
అంత్యకళనిల్చుశశితోడి ♦ యభ్రమట్లు । లడుసెమిగిలిన వేసవి ♦ పడియపగిది
పట్టికొడిమాత్రమేగల్గు ♦ ప్రమిదెకరణి । రఘుకులంబుండె క్షయయుక్త ♦ రాజుఁగూడి॥
అతనిఁగూరిచిభీతాత్ము ♦ లైనప్రజలు । మాటిమాటికినడుగఁగా ♦ మంత్రివరులు
సంతతికివేఁడువిధులను ♦ సలుపుచుండు । సత్యమనిమూసిపెట్టిరి ♦ స్వామిరుజను॥ ౫౨
కాంతలెందఱికొతాను ♦ గాంతుఁడయ్యు । నమలమూసంతుగాంచని ♦ యతఁడసాధ్య
మైనరోగంపుధాటికి ♦ నాగఁడయ్యె । వాతహతికాగలేని దీ ♦ పంబుకరణి॥ ౫౩
ఎంతయునుగూఢముగఁ బ్రజ ♦ లెఱుఁగకుండ । నతనినిగృహోపవనమందె ♦ యపరవిధులఁ
దెలిసినపురోహితునిఁగూడి ♦ దీప్తశిఖిని । సచివులుంచిరి రోగోప ♦ శాంతిమిషను॥ ౫౪
ప్రజలలోముఖ్యులైనట్టి ♦ వారిఁగూడి । మంత్రులుసహాయమొనరింప ♦ మానవేంద్రు
ధర్మపత్నిశుభంబయి ♦ తనరుగర్భ । చిహ్నములరాణిరాజ్య ల ♦ క్ష్మినిసకింౘె॥ ౫౫
నృపతిమృతిశోకజనితోష్ణ ♦ నేత్రజలము । వలననుడికిన యామెగ ♦ ర్భమ్మపిడపఁ
గనకకలశోద్గతాభి షే ♦ కప్రశస్త । శీతధారలఁజల్లారి ♦ చెన్నుమీఱె॥ ౫౬
సీ॥ పృథ్విగర్భమ్మునఁ ♦ బిడికెడుధాన్యంబు, పొల్చుశాస్త్రీయమునఁ ♦ దాల్చుకరణిఁ
ప్రసవంబునకువేడ్క ♦ పడివేచియుండెడు, ప్రజకువేల్గలుగగ ♦ ర్భమునుదాల్చి
సిరులమించెడు హేమ ♦ సింహాసనంబునఁ, గొలువులోఁ బతితోఁ ♦ గూరుచుండి
రాచకార్యంబులఁ ♦ బ్రవిమలభక్తితో, సచివులందఱుఁగూడి ♦ సాయపడఁగ
నర్వేఁదనయాజ్ఞకెదురులే ♦ కుండునట్లు, సర్వసమ్మతముగ యథా ♦ శాస్త్రముగను
బ్రబలమైనట్టితనపతి ♦ రాజ్యమెల్ల । నేలెఁదదాజ్ఞ లోకుల ♦ పాలిజనని॥ ౫౭

గద్య.

ఇది శ్రీపరమేశ్వర కరుణాకలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా
బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి
సోమనాథనామధేయప్రణీతంబయిన యాంధ్రరఘువం
శంబునందు నగ్నివర్ణశృంగారంబను నేకో
నవింశాశ్వాసము సంపూర్ణము.

శ్లోకముల శుద్ధపత్రిక.

పుట.	శ్లోకము.	తప్పు.	ఒప్పు.
౧	౯	గత్వా	గత్వా
౩	౩౫	వశిష్ఠ	వసిష్ఠ
౫	౪౯	పత్య్యు	ప్రత్యు
,,	౫౨	మగ్గై	మృగ్గై
౭	౮౫	ద్ధాతేః	ద్ధాతైః
౧౦	౧౧	సభాభం	సఖాభం
౧౦	౧౨	తాభి	తాభిః
,,	౨౦	తృపా	తృపా
,,	౨౧	చానర్చ	చానర్చ్య
౧౧	౨౪	నును	మను
,,	౩౫	తుల్యం	మిత్రం
౧౨	౩౭	అ ైన	అద్వైన
౧౩	౬౧	ససింహం	నసింహం
౧౬	౩	వ్యసాయే	వ్యపాయే
౧౭	౧౬	ఆదేయ	అదేయ
౧౮	౨౭	వ నా	వర్తినా
,,	౨౯	ద్వివశ్చ	ద్విపశ్చ
౧౯	౩౮	మవ	మప
౨౦	౫౦	ఆలం	అలం
,,	౫౯	పత్తిణాం	పత్త్రిణాం
౨౪	౨౭	యశాషితః	యోషితః
,,	౩౪	జయపదాన్	జనపదాన్
౨౫	౩౬	నేతానా	నేతాన్వా
,,	౪౮	మపిః	మపి
౨౭	౬౨	ర్గజస్య	రజస్య
౩౪	౫౧	నాశ	నాగ
౪౧	౩౯	ర్భపం	ర్భపం

పుట.	శ్లోకము.	తప్పు.	ఒప్పు.
౪౧	౪౧	స్వాభావ	స్వభావ
౪౨	౬౧	మూరేః	మూర్తేః
౪౪	౮౪	ర్పిత్చ	ర్పిత
,,	,,	విదర	విదర్భ
౪౭	౧౦	కశ్యా	కస్యా
౪౮	౨౫	చకోర	చకార
,,	,,	మ	మత్త
౪౯	౩౯	పాండీ	పాండ్రీ
,,	౪౦	ధ్వజనీ	ధ్వజినీ
౫౬	౫౨	త్వయ	త్వయి
౬౫	౬౩	నవ	రవ
౬౬	౮౭	ఽతిం	పతిం
౭౦	౨౬	యాథాస్త్వం	యాథార్థ్యం
,,	౩౫	రవ్యాప్తౌ	ర్థవ్యాప్తౌ
౭౪	౮౫	ర్ష్నిదాం	ర్ష్నిదా
౭౬	౨	కుతే	కులే
౭౭	౨౨	యస్త్ర	యస్నత్ర
౭౯	౩౮	దుహితు	దుహితృ
౮౧	౬౫	శిరచ్ఛిదా	శిరశ్ఛిదా
౮౯	౨౬	లక్ష్మీ	లక్ష్మీత్ర
౮౭	౩౮	ఖూర్ప	శూర్ప
౮౮	౫౨	రాస్తాణాం	రాప్తానాం
౯౦	౭౯	మేఘస్యే	మేఘస్యే
,,	౮౭	రామణ	రావణ
౩౯	౩	కవితే	కపితే
౯౪	౧౭	విమాప	విమాన
౯౫	౨౪	ధీర	భిరు
౯౬	౪౨	వ్యాజార్ఘ	వ్యాజార్థ
౧౦౧	౧౩	బంధైః	బంద్ధైః
౧౦౨	౨౭	పప్రిచ్చ	పప్రిచ్ఛ

పుట.	శ్లోకము.	తప్పు.	ఒప్పు.
౧౧౨	౩౫	రుషి	రుషి
౧౦౮	౪	త్స	త్థ్స
౧౧౦	౩౩	కవి	కవిః
౧౧౫	౯౮	వర్జ	వర్జ్య
౧౧౭	౧౨	మిషాఖిః	మిషాభిః
,,	౧౫	న్యంకుఖిః	న్యంకుభిః
,,	౨౦	వివా	దివా
౧౨౦	౩౮	విసర్గాఙ్	విసర్గాత్
,,	౪౪	సీతా	శీతా
౧౨౧	౫౫	ననకాఙ్కం	నకాఙ్కం
,,	౫౮	శ్రోద్రైః	శ్రోత్రై
,,	౫౯	తద్బుధ్న	తద్బుధ్న
౧౨౨	౬౩	వరీని	వర్తీని
,,	౬౭	కులితో	కులితో
౧౨౩	౭౬	వాగే	నాగే
,,	౮౧	తై)	తై)
౧౨౮	౪౧	నభసే	నభసీ
౧౩౩	౧౧	స్తదై	స్తథై
౧౩౪	౨౩	పూషిత	ప్యూషిత
,,	౨౫	ద్విషాం	ద్విషా
౧౩౮	౧౯	మఖిలేమ	మభిలేమ
,,	౨౦	ఉంఝిత	ఉఝ్ఝిత
,,	౨౨	పిత్యాబై	పిత్యాబై
౧౪౦	౪౦	మేఖలం	మేఖలాం

పద్యముల శుద్ధపత్రిక.

పుట	పద్యము.	తప్పు.	ఒప్పు.
౧	౮	అఖిల	అఖిల
౫	౫౨	పణ	పర్ణ
”	౫౮	రాజఋషి	రాచఋషి
౮	౭౦	దాఁటి	దాఁటు
౧౦	౧౦	నిజ్జనపాలు	నజ్జనపాలు
”	౧౫	ధనువు	దనువు
౧౧	౩౨	M	ధి
”	౩౫	నికుంభి	నికుంభ
౧౩	౫౧	యర్థమీ	యర్థమే
”	౫౩	పథగున	పదమున
౨౦	౫౬	శిరము	శరము
౨౨	౧	పూర్వ్య	పూజ్య
”	౬	సర్వతి	సరస్వతి
”	౭	గుణముల	గుణముల
౨౪	౨౪	కరుగ	కొఱకు
౨౫	౩౬	తాఁకి	తాఁక
”	”	నాటి	నాటె
”	౩౮	జేర్చి	జేర్చి
”	౪౮	నయ్యో	నయ్యో
౨౬	౫౨	దాఁటి	దాఁటె
”	౫౪	సంహార	సంచార
”	౫౭	చిహ్నాలు	చిహ్నముల్
౨౯	౬౫	గూరుమండ	గూరుచుండి
”	౬౮	నేర్చె	నేర్చె
౩౧	౧౦	నేర్చి	నేర్చి
”	౧౫	శిష్టుఁడా	శిష్టుఁడా
”	౧౮	అనుచు	అనుచు

పుట	పద్యము.	తప్పు.	ఒప్పు.
౩౩	౪౨	కానుకగ	కానగల
౩౫	౬౭	దమ్మృఖ	ద్వమ్మృఖ
౩౬	౭౩	బాపి	బాసి
,,	౭౪	పాడుటచే	వాడుటచే
౩౯	౨౦	నెలసి	తెలిసి
౪౦	౩౩	తేజాంకుర	తేజోంకుర
,,	౩౮	గంభోరు	మగువరో
౪౧	౪౦	యనువు	యనుపు
౪౨	౫౧	నాచింత	నాంచిత
౪౩	౭౨	ఓనాకిని	ఓనాకినా
౪౪	౭౮	నేలమండ	నేలుమండ
,,	,,	చూాము	చాము
,,	౭౯	చండమందు	చండమునను
౪౬	౧	పగిచెని	పగిచెని
,,	౭	పతిచె	పఅచె
౪౭	౧౩	సంరణంబు	సంసరణంబు
౫౧	౭౦	బహుషంబుగూర్వ	బహుసొప్పుగూర
౫౨	౬	సతము	పదుము
౫౩	౧౬	రసువు	రసుని
,,	,,	రాఘుప్రులను	రాఘుప్రునిం
౫౪	౩౩	భరణి	పరణి
,,	౩౫	నమమతి	యామమతి
౫౫	౪౪	వక్కటుకట	నక్కటుకట
౫౭	౬౭	మంత్రిసం	మంత్రివీ
౫౮	౮౫	కర్మల	కర్మాల
౬౦	౩	కర్మరుల	కర్మకుల
౬౧	౧౬	శ	శక్తి
౬౨	౨౯	నిషితనఖ	నిషితనఖ
౬౯	౧౯	౧౬	౧౯

పుట.	పద్యము.	తప్పు.	ఒప్పు.
౬౯	౧౯	యూయూయి	మాయూయి
౭౮	౨౬	దీని	దీసి
,,	౩౧	వహాళి	వహాని
౮౩	౮౯	లంటి	లంటె
౮౪	౪	బోటచేత	బోట్లచేత
౮౯	౭౧	జేసి	జేసె
౯౦	౭౫	స్రాణ	ప్రాణ
౯౨	౧౦౪	గణరమ్యా	గుణరమ్యా
౯౪	౧౦	యింతిరో	రెయింతయుఁ
,,	,,	తిమింగిలము	దిమింగిలము
,,	౧౮	కలకంఠి	వెనుకకు
౯౫	౨౩	స్థలమ్మిదే	ప్రదేశమిదె
,,	౩౪	నెక్కుడు	నేటికిఁ
,,	,,	ప్రమద	బ్రమద
౯౬	౩౮	శాతకర్ణుఁడు	శాతకర్ణికి
,,	౪౨	మనముఁ	మనముఁ
,,	౪౪	వరల	మరల
,,	౪౭	మోమటు	ఐక్రిమ్ము
౯౭	౪౯	నింత	నింతి
౧౦౫	౬౮	కురిలె	కురరివలె
,,	౭౪	నీగ్రి	నీవగ్రి
౧౦౬	౮౬	దాసివలె	దానివలె
౧౦౯	౨౦	గొట్టి	గొట్టె
౧౧౧	౩౬	వారియంద	వారియందు
౧౧౨	౫౭	దాను	జేయం
౧౧౩	౭౧	తనయుం లేనీకటంచు	వినుము నీసుతులంచు
౧౧౪	౭౮	పదము	పథము
౧౧౮	౧౫	బెట్టి	బెట్టె
౧౧౯	౨౩	కోర్కికి	కోర్కికి

స-159

రచయిత [illegible]

పుస్తకము ఆంధ్ర రచయితలు

ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.
6 AUG. 1960		
14 NOV. 1961		
2 ...		